మన సమగ్ర

# ప్రజావాణి

RNI NO:TGTEL/25/A5443

తెలుగు డైలీ

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY








| రాజన్న సిరిసిల్ల | మంగళవారం | 01.09.2026 | సంపుటి : 01 | సంచిక : 243 | పేజీలు : 12 | వెల : 2/- |
|---|---|---|---|---|---|---|
| RAJANNA SIRICILLA | TUESDAY | 01.09.2026 | Volume : 01 | Issue :243 | Pages : 12 | Cost : 2/- |


# ధరణి కన్నా దరిద్రంగా భూభారతి

● 22ఎతో ప్రజలను కాల్చుకు తింటున్నారు ● ఇబ్బంది పడుతున్న దాదాపు 50 లక్షల మంది ● సిద్దిపేట ఆర్డీవో కార్యాలయం వద్ద బిజెపి ధర్నా



**సిద్ధిపేట,ఆగస్టు 31 :** భూమి వివరాల కోసం బీఆర్ఎస్ హయాంలో తీసుకొచ్చిన ధరణి కంటే.. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన భూ భారతి ఇంకా దరిద్రంగా ఉందని తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు మండిపడ్డారు. 22 ఏ తో దాదాపు 50 లక్షల మంది ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 22 ఏ జీవో రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం

మిగతా2లో...


2లో

# తండ్రి, బిడ్డను విడదీసిన ప్రశాంత్‌రెడ్డి

- శకుని పాత్ర పోషించిన వేముల ప్రశాంతరెడ్డి
- జీవితంలోల ఎవరిని క్షమించినా ప్రశాంత్‌ను క్షమించను
- నిప్పులా తిరిగి వచ్చానని భావోద్వేగానికి గురి
- నిజామాబాద్ పాంచజన్య సభలో కవిత విమర్శలు

# భూభారతితో దశాబ్దాల భూసమస్యలకు చెక్

● సర్వే చేసి రైతులకు భూ ఆధార్‌తో పాస్‌బుక్కులు

● విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదు: మంత్రి పొంగులేటి



2లో



# కిర్గిస్థాన్‌లో ఇరాన్ అధ్యక్షుడితో మోడీ భేటీ

**న్యూఢిల్లీ,ఆగస్టు 31 :** ప్రధాని మోదీ సోమవారం ఇరాన్ అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియాన్‌తో భేటీ అయ్యారు. కిర్గిస్తాన్‌లో జరుగుతున్న షాంఘై కో-ఆపరేషన్ ఆర్గనైజేషన్ సమావేశంలో ఆ ఇద్దరు కలుసుకున్నారు. కిర్గిస్తాన్ రాజధాని బిష్కెక్‌లో ఆ మీటింగ్ జరిగింది. ఫిబ్రవరిలో ప్రారంభమైన ఇరాన్ వార్ తర్వాత తొలిసారి ఈ ఇద్దరు నేతలు కలుసుకున్నారు. ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికా, ఇజ్రాయెల్ దళాలు అటాక్ చేసిన విషయం తెలిసిందే. ఇదే సమావేశాల్లో ఆర్మేనియా ప్రధాని నికోల్

మిగతా2లో...

# అప్పును నెత్తిన పెట్టిన కెసిఆర్

- పదేళ్లలో అప్పులే తప్ప అభివృద్ధి ఏదీ..?
- 8.11 లక్షల కోట్లకు 90వేల కోట్లు వడ్డీల చెల్లింపు
- మూసారాం బాగ్ బ్రిడ్జిని కూడా నిర్మించలేదు
- తాము అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పరుగులు
- అంబర్‌పేటలో పదెకరాల్లో ఇందిరమ్మ ఇళ్లు
- అంబర్‌పేట సమావేశంలో సిఎం రేవంత్ రెడ్డి









**హైదరాబాద్,ఆగస్టు 31 :** తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ పాలనపై సీఎం రేవంత్ రెడ్డి మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. గతంలో 16 మంది ముఖ్యమంత్రులు కలిసి 60 ఏళ్లకు పైగా పాలించినా రాష్ట్ర అప్పులు రూ.70 వేల కోట్లుగా ఉండేవని, కేసీఆర్ మాత్రం తొమ్మిదేళ్ల పాలనలో అప్పులను భారీగా పెంచారని ఆరోపించారు. రూ.70 వేల కోట్ల అప్పును రూ.8.11 లక్షల కోట్లకు తీసుకెళ్లారని విమర్శించారు. ప్రస్తుతం ఆ అప్పులకు సంబంధించిన అసలు, వడ్డీ చెల్లింపుల కోసం ప్రతి నెలా భారీ మొత్తాన్ని కేటాయించాల్సి వస్తోందని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పుల కారణంగా ఏడాదికి సుమారు రూ.90 వేల కోట్లు చెల్లించాల్సిన పరిస్థితి ఏర్పడిందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రం ఇలాంటి ఆర్థిక పరిస్థితుల్లో ఉన్న సమయంలోనే డిసెంబర్ 7న ప్రభుత్వం తమ చేతుల్లోకి వచ్చిందని తెలిపారు. గత ప్రభుత్వం తమపై భారీగా ఆర్థిక భారాన్ని మోపి వెళ్లిందని విమర్శించారు. రాష్ట్రాన్ని మూడు విభాగాలుగా విభజించి అభివృద్ధి చేస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రణాళికబద్ధంగా రాష్ట్రంలో

మిగతా2లో...

# కృష్ణా జలాలు తోచుకుపోతుంటే చోద్యం

- ప్రభుత్వం తీరుపై మండిపడ్డ హరీష్ రావు


2లో

# కేసీఆర్ తన పదవికి రాజీనామా చేయాలి

వేయి రోజుల్లో కెసిఆర్‌కు

కోటి 24 లక్షల 40 వేల జీతభత్యాలు

ఆందోళనలకు పిలుపునిచ్చిన రేవంత్ రెడ్డి


2లో

# ప్రతిష్టాత్మకంగా ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్

- గ్లోబల్ సమ్మిట్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు
- ప్రజాభవన్‌లో ప్రత్యేక వార్‌రూమ్ ప్రారంభించండి
- సీనియర్ అధికారులతో వివిధ కమిటీల ఏర్పాటు
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలు



**హైదరాబాద్,ఆగస్టు 31 :** ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026ను ప్రతిష్టాత్మకంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశించారు. సమ్మిట్ ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ముందస్తు ప్రణాళికతో ప్రతి అంశాన్ని పర్యవేక్షించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సోమవారం ప్రజాభవన్‌లో వచ్చే డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ప్రజా ప్రభుత్వం నిర్వహించే ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ -2026 ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో డిప్యూటీ సీఎం సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశానికి సబ్‌కమిటీ సభ్యులు, ఐటీ?పరిశ్రమల శాఖ

మిగతా2లో...



# బాణాసంచా కర్మాగారంలో భారీ పేలుడు

- పేలుడు ధాటికి 11 మంది దుర్మరణం
- యూపి సిఎం యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాంతి

**లక్నో,ఆగస్టు 31 :** ఉత్తర్‌ప్రదేశ్‌లోని కౌశాం బి జిల్లాలో సోమవారం మధ్యాహ్నం ఘోర

మిగతా2లో...

# అప్పును నెత్తిన పెట్టిన కెసిఆర్

(మొదటి పేజీ తరువాయి)

మౌలిక వసతులు అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. మూసీ నదిపై మూసారాంబాగ్‌లో నిర్మించిన కొత్త వంతెనను ముఖ్యమంత్రి ప్రారంభించిన అనంతరం జరిగిన సభలో సిఎం మాట్లాడారు. అంబర్‌పేటలో ఏ కార్యాలయాలూ లేవు. పనుల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. కొంచెం వర్షం వస్తే మూసారాంబాగ్ బ్రిడ్జి మునిగేది. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఎందుకు బ్రిడ్జి కట్టలేకపోయిందన్నారు. కానీ తాము రెండేళ్లలోనే వంతెనను పూర్తి చేశాం. ఊరి బయట పది కిలోమీటర్ల అవతల డబుల్ బెడ్ రూంలు కడితే ఇక్కడ ఉన్న వాళ్లకు అవి ఎలా ఉపయోగపడతాయి? అంబర్‌పేటలో 10 ఎకరాల్లో ఇందిరమ్మ ఇళ్లు కట్టించాలని నిర్ణయం తీసుకున్నాం. ఈ ప్రాంతంలో ప్రభుత్వ కార్యాలయాలు కట్టాలని కంకణం కట్టుకున్నాం. బతుకమ్మ కుంటను కబ్జా చేయడానికి ప్రయత్నం చేసింది ఎవరో తెలియదా? ఈరోజు బతుకమ్మ కుంట పేదలకు అంకితం అయింది. విమానం నుంచి పూలు చల్లిన ఎడ్ల సుధాకర్.. మళ్లీ బతుకమ్మ కుంటను ఆక్రమించాలని చూస్తున్నారు. ఆయన వెనుక ఉన్నదెవరో ఆలోచించాలన్నారు. హైడ్రాపై, నాపై ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయి. కబ్జాలు ఎవరు చేస్తున్నారో ప్రజలు ఆలోచించాలి. 2023 డిసెంబర్ 7న మీ ఆశీర్వాదం వల్ల ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాయి. ప్రజా ప్రభుత్వం వచ్చి 1000 రోజులు పూర్తయింది. రేవంత్ రెడ్డిపై బురద చల్లడానికి కొన్ని అల్లరి మూకలు బయల్దేరాయి. చెరువుల్లో ఆక్రమణలు తొలగిస్తున్నామే తప్ప వాటిలో విల్లాలు, ఫామ్‌హౌస్‌లు మేం కట్టలేదని ఎద్దేవా చేశారు. మేం అధికారంలోకి వచ్చే నాటికి ఆర్థిక పరిస్థితి దివాలా తీసింది. ఏడో తేదీ వచ్చినా జీతాలు ఇవ్వలేని పరిస్థితి. రూ.70 వేల కోట్ల అప్పును.. 9 ఏళ్లలో రూ.8.11 లక్షల కోట్లకు చేర్చారు.

16 మంది సీఎంలు చేసిన అప్పు రూ.70 వేల కోట్లు. కేసీఆర్ ఒక్కరే రూ.8 లక్షల కోట్ల అప్పు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు మధ్య మధ్యలో నన్ను బెదిరిస్తున్నారు. మేం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ఒక్కసారైనా ఒకటో తేదీనా జీతాలు ఇవ్వకుండా ఉన్నామా? ఆనాడు పరిపాలన ఎలా ఉందో.. నేడు ఏవిధంగా ఉందో ప్రభుత్వ ఉద్యోగులు ఆలోచించాలని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులపై కూడా రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రిటైర్మెంట్ బకాయిల రూపంలో రూ.6 వేల కోట్లను వంద రోజుల్లో చెల్లించామని తెలిపారు.కేసీఆర్ హయాంలో నిలిచిపోయిన పీఆర్సీని తమ ప్రభుత్వం అమలు చేసిందన్నారు.ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు కార్పొరేట్ వైద్యం అందించే ఆరోగ్య భద్రత కార్డులను పునరుద్ధ రించామని చెప్పారు. ఆర్టీసీ కార్మికుల సంక్షేమం విషయంలోనూ తమ ప్రభుత్వం చర్యలు తీసుకుందని రేవంత్ తెలిపారు. 32 నెలల్లో ఆర్టీసీకి రూ.11 వేల కోట్లు చెల్లించామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్నప్పటికీ ఆర్టీసీకి ఆర్థిక నష్టం రాకుండా ప్రభుత్వం డబ్బులు చెల్లిస్తోందని వివరించారు. గతంలో ఆర్టీసీ కార్మికులు చనిపోయినా పట్టించుకోలేదని కేసీఆర్‌పై విమర్శలు చేశారు. 2024 జనవరి 1 నుంచి ఇప్పటివరకు ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీన జీతాలు చెల్లిస్తున్నామని సీఎం అన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు గతంలో ఆరు నెలల పాటు జీతాలు ఆలస్యమయ్యేవని, ఇప్పుడు ఐదో తేదీకే జీతాలు అందుతున్నాయని పేర్కొన్నారు. రిటైర్మెంట్ వయసు పెంపు, రూ.8 వేల కోట్ల బకాయిల భారాన్ని కూడా గత ప్రభుత్వం తమపై వదిలి వెళ్లిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఉద్యోగులు గత పరిస్థితులు, ప్రస్తుత పరిస్థితులను పోల్చి చూడాలని సూచించారు.

# ధరణి కన్నా దరిద్రంగా భూభారతి

(మొదటి పేజీ తరువాయి)

సిద్ధిపేట ఆర్డీఓ కార్యాలయం ఎదుట బీజేపీ మహాధర్నా నిర్వహించింది. ఈ ధర్నాలో మెదక్ ఎంపీ రఘునందన్ రావుతో కలిసి రామచంద్రరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ బీజేపీ చీఫ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అర్థం లేని విధానాల వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తప్పు జరిగిందని ముఖ్యమంత్రి, రెవెన్యూ మంత్రి ఒప్పుకున్నారని గుర్తు చేశారు. తప్పును మాత్రం సరిదిద్దుకోవడం లేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వంలోని పెద్దలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు బీఆర్ ఎస్ అయినా.. నేడు కాంగ్రెస్ అయినా టైటిల్ మారింది తప్ప, దోపిడి విధానాలు మారలేదని వ్యంగ్యంగా అన్నారు. 03 సర్వే నెంబర్‌లో కేవలం రెండు ప్లాట్లు సమస్యల్లో ఉంటే వేలాది ఎ÷-లాట్లను నిషేధిత జాబితాలో చేర్చారని వివరించారు. అదే సర్వే నెంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇల్లు కూడా ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇల్లు మాత్రం 22 ఏ నుంచి బయటకు ఎలా వచ్చిందంటూ ఆయన సందేహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం 30 శాతం కమిషన్‌తో నడుస్తున్నదని ఎద్దేవా చేశారు. పేదల భూములు గుంజుకుని ప్రభుత్వం అమ్ముకుంటున్నదని విమర్శించారు. మ భూములు కాపాడండంటూ పేద రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారని చెప్పారు. 22 ఏ నిషేధిత జాబితాపై శ్వేత పత్రం విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 22 ఏపై స్వతంత్ర సంస్థతో విచారణ జరపాలని ప్రభుత్వానికి సవాల్ విసిరారు. రైతుల కోసం బీజేపీ పోరాడుతుందని స్పష్టం చేశారు. వారి కోసం జైలుకైనా వెళ్తామని పేర్కొన్నారు.

అసెంబ్లీ ప్రారంభమయ్యే లోపు ప్రభుత్వం 22ఏ రద్దుపై నిర్ణయం తీసుకోవాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి బీజేపీ చీఫ్ రామచందర్ రావు సూచించారు.

కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతులకు, పేదలకు న్యాయం అన్నారని ఆ పార్టీ నేతలపై బీజేపీ ఎంపీ రఘునందన్ రావు మండిపడ్డారు. కానీ ఇప్పుడు పేదలు, రైతుల పరిస్థితి పెనంపై నుంచి పొయ్యిలో పడినట్లు అయిందని ఆవేదన వ్యక్తం చేశారు. తప్పయింది సరి చేస్తామన్నారని చెప్పారని.. కానీ పేదలు ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ÷ఔములు విక్రయిస్తేనే రాష్ట్రాభివృద్ధి అంటున్నారని రేవంత్ ప్రభుత్వ తీరుపై నిప్పులు చెరిగారు. భూమి విక్రయాలను గొప్పగా చెబుతున్నారని ఎద్దేవా చేశారు. 22 ఏ రైతుల భూమి మీద పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుకు కష్టం వస్తే తహశీల్దార్ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారని తెలిపారు. భూభారతి తెస్తే రైతు కష్టం తీరుతుందని చెప్పారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి ఇల్లు, రెవెన్యూ మంత్రి భూములు కూడా 22 ఏలో పడ్డాయని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దరఖాస్తులు ఇప్పుడు ప్రజలకు చూపాలని డిమాండ్ చేశారు. గుంపు మేస్త్రి దరఖాస్తు బహిర్గతం చేయాలని సవాల్ విసిరారు. మీ భూములు ఏ దరఖాస్తులు లేకుండా 22 ఏలో నుంచి ఎలా తీసేస్తారని ఈ సందర్భంగా వారిని సూటిగా ప్రశ్నించారు. మరి రైతుల భూములు ఎందుకు తియడం లేదని వారిని సందేహం వ్యక్తం చేశారు. సిద్ధిపేట జిల్లాలో భూములు ఎవరికి తెలియకుండా మాయం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాజెక్టుల పేరిట భూములు లాక్కున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్మికులకు మూడు నెలలుగా జీతాలు కూడా ఇవ్వడం లేదంటూ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు.

ఇక్కడి భూములు విక్రయించి.. ఆ సూట్ కేసులు ఢిల్లీకి మోస్తున్నాడని సీఎం రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. ఒకో ఏడాది అయితే కాంగ్రెస్‌లో కార్యకర్తలు ఎవ్వరు ఉండరని ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల భూములు నిషేధిత జాబితాలో పెట్టిన కాంగ్రెస్‌ను నిషేధించాలని డిమాండ్ చేశారు.

సెప్టెంబర్ 7వ తేదీ లోగా 22 ఏ జీవో తొలగించకపోతే అసెంబ్లీని ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని ఎంపీ రఘునందన్ రావు హెచ్చరించారు.

## ప్రతిష్టాత్మకంగా ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తదితరులు హాజరయ్యారు. సమ్మిట్‌కు సంబంధించిన ప్రతి అంశాన్ని ఎప్పటికప్పుడు సమీక్షించి, అవసరమైన నిర్ణయాలు వేగంగా తీసుకునేలా ప్రజాభవన్‌లో ప్రత్యేకంగా వార్‌రూమ్ ఏర్పాటు చేయాలని భట్టి విక్రమార్క సూచించారు. రోజువారీగా ఏర్పాట్ల పురోగతిని పర్యవేక్షిస్తూ, వివిధ శాఖల మధ్య సమన్వయాన్ని ఈ వార్‌రూమ్ ద్వారా మరింత బలోపేతం చేయాలని అన్నారు. సమ్మిట్ నిర్వహణ కోసం ప్రత్యేక ఏర్పాట్ల కమిటీలను ఏర్పాటు చేసి, ప్రతి కమిటీకి సీనియర్ అధికారులను బాధ్యులుగా నియమించాలని ఆదేశించారు. అడ్వైజరీ కమిటీ, ఎగ్జిక్యూటివ్ కమిటీ, ఇన్విటేషన్ కమిటీ, హాస్పిటాలిటీ కమిటీ, ప్రోగ్రామ్ డిజైనింగ్ కమిటీ, మీడియా?కాంటాక్ట్ అండ్ కమ్యూనికేషన్ కమిటీ, ఎంఓయూ కమిటీ తదితర కమిటీలను ఏర్పాటు చేసి, సీనియర్ ఐఏఎస్ అధికారులకు బాధ్యతలు అప్పగించాలని సూచించారు. ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026కు ప్రత్యేకమైన లోగోను రూపొందించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. అడ్వైజరీ, ఎగ్జిక్యూటివ్ కమిటీలను త్వరితగతిన ఏర్పాటు చేసి , వారితో సమావేశాలు నిర్వహించి సమ్మిట్ కార్యాచరణపై చర్చించాలని తెలిపారు. సమ్మిట్‌లో పాల్గొనే ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులకు తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను సమర్థవంతంగా వివరించేలా కార్యక్రమ రూపకల్పన ఉండాలని సూచించారు. సమ్మిట్‌కు విస్తృత అంతర్జాతీయ, జాతీయ ప్రచారం కల్పించడంలో భాగంగా అక్టోబర్ మొదటి లేదా రెండో వారంలో దేశ రాజధాని ఢిల్లీలో రైజర్ కార్యక్రమం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని భట్టి విక్రమార్క సూచించారు. విదేశీ దౌత్యవేత్తలు, కేంద్ర మంత్రులు, దేశంలోని వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న తెలంగాణ అధికారులు, ఇతర ప్రముఖులను ఆహ్వానించేలా ప్రణాళిక సిద్ధం చేయాలని అన్నారు. ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్?2026పై ప్రింట్, ఎలక్ట్రానిక్, సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం నిర్వహించాలని డిప్యూటీ సీఎం ఆదేశించారు. హైదరాబాద్‌లోని ప్రధాన కూడళ్లు, కీలక ప్రాంతాల్లో హోర్డింగులు ఏర్పాటు చేసి సమ్మిట్‌పై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు. సమ్మిట్ ఏర్పాట్లకు సంబంధించి అన్ని శాఖల అధికారులను సమన్వయం చేస్తూ రోజువారీ పురోగతి నివేదికను రూపొం దించి తనకు అందజేయాలని ఎలానింగ్ సెక్రటరీ గౌరవ్ ఉప్పల్‌ను డిప్యూటీ సీఎం ఆదేశించారు. ప్రతి కమి టీకి అప్పగించిన బాధ్యతలు, వాటి అమలు తీరు, పెండింగ్ అంశాలు, తీసు కోవాల్సిన తదుపరి చర్యలను నివేదికలో పొందుపరచాలని సూచించారు. తెలంగాణను పెట్టుబడులకు అత్యుత్తమ గమ్యస్థానంగా ప్రపంచానికి పరి చయం చేసేలా ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026ను నిర్వహించాలని, ఇందుకోసం ప్రభుత్వంలోని అన్ని శాఖలు ఒకే లక్ష్యంతో సమన్వయంతో పనిచేయాలని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఎనర్జీ స్పెషల్ చీఫ్ సెక్రటరీ నవీన్ మిట్టల్, ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా పాల్గొన్నారు.

## కృష్ణా జలాలు తోచుకుపోతుంటే చోద్యం

**హైదరాబాద్,ఆగస్టు 31 :** కృష్ణా జలాలలను ఎపి తరలించుకు పోతున్నా ఇంకెప్పుడు మేల్కొంటారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు మండి పడ్డారు. నీటి కేటాయింపులు లేకున్నా.. వరద జలాలు రాకున్నా.. వెలిగొండ ప్రాజెక్టు ద్వారా ఏపీ ప్రభుత్వం బేసిన్ దాటి కృష్ణా జలాలను యథేచ్ఛగా తరలిస్తుంటే సీఎం రేవంత్‌రెడ్డి చోద్యం చూస్తుండటం తెలంగాణకు తీరని ద్రోహమని హరీశ్ రావు మండిప డ్డారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేశారు. ఒకవైపు ఎల్‌నినో ప్రభావంతో తెలంగాణలో సాగునీటి కష్టాలు తీవ్రమవుతుంటే.. మరోవైపు ఏపీ ప్రభుత్వం తెలంగాణ నీటి హక్కులపై దండెత్తి కృష్ణా జలాలను అడ్డగోలుగా తరలిస్తోంది. కృష్ణా బేసిన్‌లో భాగమైన భీమా, కల్వకుర్తి, నె÷-టటెంపాడు, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులకు నీళ్లు లేక ఆయకట్టలు ఎండిపోతుంటే.. మరోవైపు బేసిన్‌తో సంబంధం లేని ప్రాంతాలకు ఏపీ నిబంధనలు ఉల్లంఘిస్తూ, యథేచ్ఛగా నీటిని తరలిస్తోంది. మాల్యాల, ముచ్చుమర్రి, పోతిరెడ్డిపాడు, నాగార్జున సాగర్ కుడి కాల్వ.. ఇప్పుడు వెలిగొండ! తెలంగాణ వాటా నీటిని ఏపీ తరలిస్తున్నా రేవంత్ ప్రభుత్వం ఎందుకు నోరు మెదపడం లేదు? రంగారెడ్డి, పాలమూరు, నల్లగొండ సహా తెలంగాణ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తీరని ద్రోహం ఇది. తెలంగాణకు దక్కాల్సిన కృష్ణా నీళ్లను మన పొలాలకు మళ్లించాల్సిన సీఎం రేవంత్.. ఏపీకి పరోక్షంగా ఎందుకు సహకరిస్తున్నారు? ప్రాజెక్టుల నిర్వహణ, నీటి వినియోగాన్ని పర్యవేక్షించాల్సిన కేఆర్ఎంబీ సైతం పట్టనట్లు వ్యవహరించడం దుర్మార్గం. తెలంగాణ ప్రయోజనాలను కాపాడాల్సిన సంస్థే ప్రేక్షకపాత్ర పోషిస్తే.. రాష్ట్ర నీటి హక్కులను ఎవరు కాపాడాలి? కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వెంటనే స్పందించాలి. కేఆర్ఎంబీపై ఒత్తిడి తెచ్చి, తెలంగాణలోని కృష్ణా బేసిన్ ప్రాజెక్టులను నింపి, ఆయకట్టుకు నీటి సరఫరా జరిగేలా చూడాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం‘ అని హరీశ్ రావు అన్నారు.

## తండ్రి, బిడ్డను విడదీసిన ప్రశాంత్‌రెడ్డి

**నిజామాబాద్, ఆగస్టు 31:**‘బంగారు తెలంగాణ కాదు.. బహుజన తెలంగాణే తమ లక్ష్యం’ అని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. పదవుల కోసం కాకుండా ప్రజల జీవితాల్లో గుణాత్మక మార్పు తీసుకురావాలన్న సంకల్పంతో పార్టీని ఏర్పాటుచేశానని తెలిపారు. వచ్చే ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేస్తామని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో నిజామాబాద్ జిల్లాలో ఐదుకు ఐదు సీట్లు గెలుస్తామని ప్రకటించారు. పార్టీ ఏర్పాటు అనంతరం తొలిసారి నిజామాబాద్ వచ్చిన కవితకు ఇందల్వాయి టోల్‌గేట్ వద్ద నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన ‘పాంచజన్య సంకల్ప సభ’లో ఆమె మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలుచేయడంలో విఫలమైందని ఆరోపించారు. రైతులు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రస్తావిస్తూ ప్రభుత్వాన్ని నిలదీశారు. కాంగ్రెస్‌ను ప్రశ్నించాల్సిన బీఆర్ఎస్ కూడా మౌనం వహిస్తోందని విమర్శించారు**వేముల ప్రశాంత్‌రెడ్డిని క్షమించను...** బీఆర్ఎస్ మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డిపై కవిత తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తనను, తన తండ్రి కేసీఆర్‌ను రాజకీయం గా దెబ్బతీయడంలో ఆయనదే ప్రధాన పాత్ర అని ఆరోపించారు.

# కిర్గిస్థాన్‌లో ఇరాన్ అధ్యక్షుడితో మోడీ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

పషిన్యాన్‌తోనూ ప్రధాని మోదీ భేటీ అయ్యారు. పెజెష్కియాన్, మోదీ మధ్య ఎటువంటి సంభాషణ జరిగిందో ఇంకా స్పష్టంగా తెలియదు. కానీ హోర్ముజ్ జలసంధి అంశంలో చర్చ జరిగి ఉంటుందని నిపుణులు భావిస్తున్నారు. పెజెష్కియాన్, మోదీ మధ్య జరిగిన భేటీ గురించి భారత్‌లో ఇరాన్ ఎంబసీ తన సోషల్ మీడియాలో పోస్టు చేసింది. అయితే అమెరికాకు వ్యతిరేకంగా శక్తులను ఏకీకరించేందుకు పెజెష్కియాన్ ఎస్‌సీవో మీటింగ్‌లో పాల్గొంటున్నారు.

# బాణాసంచా కర్మాగారంలో భారీ పేలుడు

(మొదటి పేజీ తరువాయి)

అగ్ని ప్రమాదం జరిగింది. ఓ బాణసంచా కర్మాగారంలో భారీ పేలుడు సంభవించి 11 మంది మృతిచెందగా.. మరో ఐదుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ దారుణ ఘటన పిప్రి పోలీస్ స్టేషన్ పరిధి మనోరి గ్రామంలో చోటుచేసుకుంది. మృతులను ప్రియాంజలి (5), ప్రవీణ్ సింగ్ (13), జహన్వి (12), ఆదిత్య (12), ఆదిత్య (8), రవి (8), అంజు (32), జ్ఞాన్ సింగ్ (40), విక్రమ్ సరోజ్ (35), అన్ష్ (6), నానా (4)గా పోలీసులు గుర్తించారు. మృతులంతా ఫ్యాక్టరీ చుట్టుపక్కల నివసిస్తున్న వారేనని అధికారులు తెలిపారు. సోమవారం మధ్యాహ్నం వేళ బాణసంచా కర్మాగారంలో ఒక్కసారిగా భారీ పేలుడు సంభవించింది. ఈ పేలుడు స్థానికంగా బీభత్సం సృష్టించింది. భారీ శబ్దంతో పేలుడు జరగడంతో ఫ్యాక్టరీ చుట్టుపక్కల ఇళ్లని పూర్తిగా ధ్వంసమయ్యాయి. తీవ్రంగా గాయపడిన 16 మందిని ప్రయాగ్‌రాజ్‌లోని ఎస్ఆర్ఎన్ ఆస్పత్రికి తరలించగా.. 11 మంది చికిత్సపొందుతూ మరణించారని జిల్లా మేజిస్ట్రేట్ అమిత్ పాల్ తెలిపారు. మరో ఐదుగురికి చికిత్స అందుతోందని ఆయన వెల్లడించారు. ఈ ఘటనలో మొత్తం 18 మందికి పైగా గాయపడినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. సమాచారం అందిన వెంటనే పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. శిథిలాలను తొలగిస్తూ వాటి కింద చిక్కుకున్న వారి కోసం గాలింపు చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంపై ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ’కౌశాంబి జిల్లాలో ప్రమాదం తీవ్రంగా బాధించింది. మృతుల కుటుంబాలకు నా ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. గాయపడిన వారికి సరైన వైద్య చికిత్స అందేలా చూడాలని, బాధిత కుటుంబాలకు అన్ని విధాలా సహాయం అందించాలని స్థానిక అధికారులకు ఆదేశాలు జారీ చేశాం. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.2లక్షలు, గాయపడిన వారికి ఒక్కొక్కరికీ రూ.50 వేల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని ఆదేశాలు జారీ చేశాం’ అని ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.

# కేసీఆర్ తన పదవికి రాజీనామా చేయాలి

**హైదరాబాద్,ఆగస్టు 31 :** కేసీఆర్ 1000 రోజుల్లో కోటి 24 లక్షల 40 వేల రూపాయలు జీతం తీసుకున్నా రు. ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి 365 రోజులు ఉద్యోగానికి హాజరు కాకపోతే డిస్మిస్ చేస్తారు. మరి కేసీఆర్‌ను ఏం చేయాలి. ప్రతిపక్ష నాయకుడి హోదా ఉన్నందుకు ఆయనకు ఇన్నిరోజులు సెక్యూరిటీ, ఇల్లు, బులెట్ ప్రూఫ్ వాహనాలు తదితర వసతుల కోసం ప్రభుత్వం రూ.21 కోట్లు ఖర్చు చేసింది. కేసీఆర్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలి. ఆయన రాజీనామా కోరుతూ ప్రజలు ఊరూరా ఆందోళనలు చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. అంబర్‌పేట సభలో సిఎం మాట్లాడుతూ కేసీఆర్‌కు.. నాకు పోలిక ఏంటి..? కేసీఆర్ సీఎం అయితే ఆయన కుటుంబ సభ్యులు, బంధువులకు పదవులు కట్టబెట్టారు. నేను సీఎం అయ్యాక ఎస్సీ, ఎస్టీ, బీసీలకు పదవులు ఇచ్చాం. దేశంలోనే ప్రధాన ప్రతిపక్ష నేత వైఫల్యం చెందిన ఏకైక రాష్ట్రం తెలంగాణ. పదేళ్లలో మీరు ఏం చేశారో.. రెండున్నరేళ్లలో.. మేం ఏం చేశామో అసెంబ్లీలో చర్చకు సిద్ధం. ఈ వెయ్యి రోజుల్లో జనం కోసం కేసీఆర్ ఒక్కసారైనా బయటకు వచ్చారా? ఈ వెయ్యి రోజుల్లో ప్రధాన ప్రతిపక్ష నేత రూ.22.24 కోట్ల ప్రభుత్వ వేతనం తీసుకున్నారు. రేపటి నుంచి 6 రోజులపాటు ప్రధాన ప్రతిపక్ష నేత రాజీనామా చేయాలంటూ ఆందోళనలు చేయాలి.’ అని ప్రతిపక్ష నేతపై సీఎం రేవంత్ ఘాటైన విమర్శలు చేశారు.

ఉస్మానియా ఆసుపత్రిని 2 వేల పడకలతో కడుతున్నాం. వచ్చే ఏడాదిలో ప్రారంభిస్తాం. సనత్‌నగర్ టిమ్స్‌కు మర్రిచెన్నారెడ్డి పేరు, అల్వాల్‌లో ఉన్న టిమ్స్‌కు టి.అంజయ్య పేరు, ఎల్బీనగర్ టిమ్స్‌కు కొండా లక్ష్మణ్ బాపూజీ పేరు, వరంగల్‌లో ఉన్న టిమ్స్‌కు ప్రొ.జయశంకర్ పేరు పెడతాం. బ్రిటిష్ హయాంలో 1931లో కులగణన చేస్తే.. 100 ఏళ్లలో మళ్లీ కులగణన చేసేందుకు ఈ దేశంలో ఏ నాయకుడు ధైర్యం చేయలేదు. జనగణన, కులగణన చేస్తారా లేదా గద్దె దిగుతారా అని తెలంగాణ సమాజం ప్రధాని మోదీకి సవాల్ విసిరిందన్నారు.

# భూభారతితో దశాబ్దాల భూసమస్యలకు చెక్

**మహబూబాబాద్,ఆగస్టు 31** : రాష్ట్రంలో రైతులు, భూ యజమానులు ఎదుర్కొంటున్న దశాబ్దాల భూ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తూ వారికి భరోసా కల్పిస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. భూ భారతి రీ-సర్వే ద్వారా భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపు తున్నామని తెలిపారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం నారాయణ పురంలో దాదాపు 60 ఏళ్లుగా పరిష్కారం కాని అసైన్డ్ భూముల సమస్యను భూ భారతి రీ-సర్వే ద్వారా పరిష్కరించి, 780 మంది రైతులకు 1,378 ఎకరాలకు సంబంధించిన భూ ఆ ధార్‌తో కూడిన పట్టా దార్ పాస్ బుక్కులను మంత్రి గారు పంపిణీ చేశారు. సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ.. తెలంగాణలో 125 ఏళ్ల క్రితం భూ సర్వే జరిగిందని, ఆ తర్వాత ఇంతవరకు సమగ్ర సర్వే జరగలేదని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో నూ, ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన తర్వాత పదేళ్లు పాలించిన గత ప్రభుత్వం కూడా భూముల సమగ్ర సర్వేపై కనీసం ఆలోచన చేయలేదని విమర్శించారు. ÷ఎఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారి నాయకత్వంలో ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టిందన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి స్థానంలో భూ యజమానులకు అండగా నిలిచేలా భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని తెలిపారు. రాష్టాన్ని భూ వివాదాలు లేని తెలంగాణగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ సంకల్పమన్నారు. ÷-రతి అంగుళం భూమిని సర్వే చేసి, క్యూఆర్ కోడ్, మ్యాప్‌తో కూడిన పట్టాదార్ పాస్ బుక్కులను రైతులు, భూ యజమానులకు అందిస్తున్నామని చెప్పారు. నాలుగు రోజుల క్రితం తుంగతుర్తిలో 13 గ్రామాలకు చెందిన రైతులకు 3,400 ఎకరాలకు పట్టాలు అందించామని, ఇప్పుడు నారాయణపురంలో 780 మంది రైతులకు పట్టాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇవన్నీ భూభారతి ద్వారానే సాధ్యమవుతున్నాయని అన్నారు. నారాయణపురంలో ఇంకా తాతల కాలం నుంచి సాగు చేసుకుంటున్న సుమారు 150 ఎకరాల అసైన్డ్ భూమికి సంబంధించిన సమస్యను కూడా త్వరలో పరిష్కరించి రైతులకు న్యాయం చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ÷ూష్ట్రంలోని మారుమూల ప్రాంతాలకు సైతం సంక్షేమ పథకాలను అందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ప్రతి అర్హుడికి న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇందిరమ్మ ఇళ్లు ఉన్న గ్రామాలు, వార్డుల్లోనే ఓట్లు అడుగుతామని అన్నారు. ఇందిరమ్మ పరిపాలనలో రాష్ట్రంలో 25 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంపిణీ చేశామని గుర్తుచేస్తూ.. బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు అందుబాటులో లేని గత రెవెన్యూ మంత్రులు ఇప్పుడు భూ సమస్యలపై మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి దశాబ్దాలుగా ప్రజలు భూ సమస్యలతో ఇబ్బందులు పడుతుంటే పట్టించుకోని బీఆర్ఎస్‌కు ఇప్పుడు ప్రజాప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు లేదని మంత్రి స్పష్టం చేశారు. మంచి పనితీరు కనబరిచే అధికారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని, అక్రమాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకోవడంలో ఎట్టి పరిస్థితుల్లోనూ వెనుకాడబోమన్నారు. 22ఏ నిషేధిత జాబితా, భూ సమస్యలు తదితర అంశాల్లో నిబంధనలకు విరుద్ధంగా సొంత నిర్ణయాలు తీసుకోవద్దని అధికారులను ఆదేశించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉత్తర్వులు జారీ చేసి ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావడానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అవకాశం ఇవ్వొద్దన్నారు. అధికారులు కార్యాలయాలకే పరిమితం కాకుండా ప్రతి నెల కనీసం ఒకటి, రెండు సార్లు క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని తక్షణ పరిష్కారం చూపాలని సూచించారు. ప్రజాప్రతినిధుల సమీక్షా సమావేశాలకు డిప్యూటేషన్ పేరుతో సంతకాలు చేసి కొందరు తహసీల్దార్లు/ఎంఆర్వోలు హాజరు

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కురుబ లకు ప్రాధాన్యత ఇవ్వాలి

● రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను కురుబ సంఘం నాయకులు



**అనంతపురం ఆగస్టు 31 ప్రజా వాణి** రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ స్వగృహం లో కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎస్.కె మల్లికార్జున, కురుబ సంఘం జిల్లా అధ్యక్షులు దొనస్వామి లు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కు బొకేను అందజేసి శాలువాతో సత్కరించారు. కురుబ సంఘం రాష్ట్ర అధ్యక్షుల ఎస్కే మల్లికార్జున ,జిల్లా కురుబ సంఘం అధ్యక్షులు దొనస్వామి లు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో జడ్పిటిసి , ఎంపీటీసీ సర్పంచులు, ఎంపీపీలు కురుబ కులస్తులకు ఇవ్వాలని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను కోరారు. అనంతపురం జిల్లాలో కురుబ కులస్తులు అత్యధిక జనాభా ఉన్నారని ఉరవకొండ నియోజకవర్గంలో కూడా కురుబ లు ఎక్కువ శాతం ఉన్నారని స్థానిక సంస్థల ఎన్నికల్లో కురుబ లకు ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్ర ఆర్థిక మంత్రిని పయ్యావుల కేశవ్ ను కోరారు. మంత్రి కేశవ్ సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో కురబ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నీళ్లపాల రాజగోపాల్, కురుబ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బులగొండ మనోహర్, ఉపాధ్యక్షులు బెలుగురు ఈశ్వరయ్య, జిల్లా కురబ యువజన సంఘం అధ్యక్షులు బండి బాలు, రాప్తాడు నియోజకవర్గం కురుబ సంఘం అధ్యక్షులు బిల్లే రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి అవిలిగొండ ఈశ్వరయ్య, బ్యాల్లా ప్రసాద్, యువజన సంఘం ప్రధాన కార్యదర్శి చిరుతల ఆనంద్, పి రమేష్, జల్లిపల్లి నాగరాజు, వన్నూరుస్వామి కురుమ కులస్తులు పాల్గొన్నారు.

# కల్మల్ చెరువు పశువైద్యశాలకు పర్మినెంట్ డాక్టర్‌ను నియమించాలి

● పాడి రైతుల ఇబ్బందులు తీర్చేందుకు అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలి: గుగులోతు అంజినాయక్



**గరిడేపల్లి, ఆగస్టు 31 (ప్రజావాణి):**గరిడేపల్లి మండలం కల్మల్ చెరువు గ్రామంలోని పశు వైద్యశాలకు పర్మినెంట్ డాక్టర్‌తో పాటు అవసరమైన సిబ్బందిని వెంటనే నియమించాలని తెలంగాణ గిరిజన శక్తి నియోజకవర్గ అధ్యక్షులు గుగులోతు అంజినాయక్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గత నెల రోజులుగా కల్మల్ చెరువు పశువైద్యశాల ఇన్‌చార్జి డాక్టర్ పరిధిలోనే కొనసాగుతుండటంతో పాడి రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ముఖ్యంగా కల్మల్ చెరువు పరిధిలోని శీత్ల తండా, సోమ్లా తండా, లుంబా తండాలకు చెందిన గిరిజన పాడి రైతులు పశువులకు అనారోగ్య సమస్యలు తలెత్తిన సమయంలో సమయానికి వైద్య సేవలు పొందలేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.పాడి పశువులపై ఆధారపడి జీవిస్తున్న రైతులకు పశువైద్య సేవలు అత్యంత అవసరమని, వైద్యుడు మరియు సిబ్బంది అందుబాటులో లేకపోవడం వల్ల పశువుల ఆరోగ్య పరిరక్షణకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు.ప్రజలు, ముఖ్యంగా గిరిజన పాడి రైతుల సమస్యను దృష్టిలో పెట్టుకుని కల్మల్ చెరువు పశువైద్యశాలకు పర్మినెంట్ డాక్టర్‌తో పాటు పూర్తిస్థాయి సిబ్బందిని నియమించి, నిరంతరం వైద్య సేవలు అందేలా సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని గుగులోతు అంజినాయక్ విజ్ఞప్తి చేశారు.

# ఎంఈఓ పట్రా సునీత ఉదయ్ కుమార్‌కు ఘన వీడ్కోలు



**భీమదేవరపల్లి:** రిపోర్టర్ గొర్రె ప్రణయ్. భీమదేవరపల్లి మండల ఎంఈఓగా సేవలందించిన శ్రీమతి పట్రా సునీత ఉదయ్ కుమార్ పదవీ విరమణ సందర్భంగా ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన పలువురు ఆమెను సన్మానించి, పదవీ విరమణ అనంతరం శేష జీవితం ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు, సుఖసంతోషాలతో కొనసాగాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.విద్యారంగంలో ఆమె అందించిన సేవలను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. పదవీ విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బొక్క కుమార్, మేకల సిద్ధార్థ, మద్దులూరి చరణ్, కడారి రాజారాం తదితరులు పాల్గొన్నారు

# బెజ్జంకిలో 30 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలి

● పీహెచ్‌సీల్లో ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి



**బెజ్జంకి, ఆగస్టు 31 (ప్రజావాణి)** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలంలో 30 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని, బెజ్జంకి, తోటపల్లి పీహెచ్‌సీల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.సీపీఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ మాట్లాడుతూ బెజ్జంకి, తోటపల్లి పీహెచ్‌సీల్లో సిబ్బంది కొరతతో ప్రజలు వైద్య సేవల కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. బెజ్జంకి పీహెచ్‌సీలో సూపర్‌వైజర్, ముగ్గురు స్టాఫ్ నర్సులు, నలుగురు ఏఎన్ఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఆయుష్‌కు చెందిన ఇద్దరు అధికారులను సిద్దిపేటకు డిప్యూటేషన్‌పై పంపించారని పేర్కొన్నారు.తోటపల్లి పీహెచ్‌సీలో ఫార్మాసిస్టు, స్టాఫ్ నర్స్, ల్యాబ్ టెక్నీషియన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. గతంలో జిల్లా వైద్యాధికారికి వినతిపత్రం అందించినా స్పందన లేదని అన్నారు. వెంటనే ఖాళీ పోస్టులను భర్తీ చేసి, బెజ్జంకిలో 30 పడకల ఆసుపత్రిని నిర్మించి పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు బొమ్మిడి సాయికృష్ణ, సంఘ ఎల్లయ్య, బోనగిరి లింగం, బోనగిరి పరశు రాములు, కుంట సత్తయ్య, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.ఆర్.ఐ.టి లో ఘనంగా 'ఆరంభ్--2026'

- నూతన విద్యార్థులు, తల్లిదండ్రులకు ఘన స్వాగతం
- క్రమశిక్షణ, నైపుణ్యాలతో ఉన్నత శిఖరాలకు చేరాలి: ఎస్ఆర్ఐటి కళాశాల కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి
- విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి: వైస్ ప్రెసిడెంట్ & హెడ్ ఆఫ్ రిసోర్సెస్ మేనేజ్‌మెంట్ గ్రూప్ -- ఆమ్‌డాక్స్ డా. ఈ.ఎస్. చక్రవర్తి





**అనంత పురం బ్యూరో ఆగస్టు 31 ప్రజా వాణి** బుక్కరాయసముద్రం మండల పరిధిలో ఉన్న శ్రీనివాస రామానుజన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (అటానమస్)లో 2026--27 విద్యా సంవత్సరానికి కొత్తగా చేరిన విద్యార్థులు, వారి తల్లిదండ్రుల కోసం కళాశాల ఆధ్వర్యంలో 'ఆరంభ్--2026' కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఆర్ఐటి కళాశాల కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి , వైస్ ప్రెసిడెంట్ & హెడ్ ఆఫ్ రిసోర్సెస్ మేనేజ్‌మెంట్ గ్రూప్ -- ఆమ్‌డాక్స్ డా. ఈ.ఎస్. చక్రవర్తి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.డా. ఈ.ఎస్. చక్రవర్తి మాట్లాడుతూ.. ఇంజనీరింగ్ విద్య కోసం మంచి కళాశాలను ఎంచుకుని చేరడంతోనే విద్యార్థుల బాధ్యత పూర్తికాదన్నారు. కళాశాలలో చేరిన మొదటి రోజు నుంచే నాలుగేళ్ల పాటు ప్రతి అంశాన్ని నేర్చుకుంటూ, అంకితభావంతో ముందుకు సాగాలని సూచించారు. కళాశాలలో లభించే విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని ఆకాంక్షించారు.విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా చదువుపై దృష్టి సారించాలని, క్రమశిక్షణతో మెలగాలని సూచించారు. తమ బలాలు, బలహీనతలు, అవకాశాలను గుర్తించి, బలహీనతలను అధిగమిస్తూ లక్ష్య సాధన దిశగా ముందుకు సాగాలని అన్నారు. మంచి విలువలు, నైపుణ్యాలను పెంపొందించుకుని మంచి ఉద్యోగాల్లో స్థిరపడాలని సూచించారు.ఎస్ ఆర్ ఐ టి కరస్పాండెంట్ ఆలూరు సాంబశివారెడ్డి మాట్లాడుతూ.. తమపై నమ్మకంతో పిల్లలను ఎస్ ఆర్ ఐ టి లో చేర్పించిన తల్లిదండ్రుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటామని తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు భవిష్యత్తుకు అవసరమైన నైపుణ్యాలు, అవకాశాలను కల్పించేందుకు కళాశాల కృషి చేస్తుందని తెలిపారు.కళాశాల ప్రిన్సిపల్ డా. జి. బాలకృష్ణ కళాశాలలోని మౌలిక వసతులు, విద్యా సదుపాయాలు, ప్రయోగశాలలు, ఇతర సౌకర్యాల గురించి తల్లిదండ్రులకు వివరించారు. వివిధ విభాగాలకు చెందిన విద్యార్థులు తమ విభాగాల ప్రత్యేకతలు, విద్యా అవకాశాలు, ప్రయోగశాలలు, నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు.కార్యక్రమంలో డీన్ డా. సాయి చైతన్య కిషోర్, వైస్ ప్రిన్సిపల్ డా. యు. శ్రీనివాసులు, కళాశాల వైస్ ప్రెసిడెంట్ డా. ఎం. రంజిత్ రెడ్డి, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# టీ పాయింట్, హార్డ్‌వేర్ షాప్ ను ప్రారంభించిన మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మాదేవేందర్ రెడ్డి





**మన ప్రజావాణి మెదక్ ప్రతినిధి ఆగస్టు 31.**హవెలిఘనపూర్ మండలంలోని రాజుపేట గేట్ వద్ద బీఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్ నూతనంగా ఏర్పాటు చేసిన టీ పాయింట్, శివాని హార్డ్‌వేర్ షాప్‌ను సోమవారం మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మాదేవేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ శేరి.సుభాష్‌రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు నిర్వాహకుడు శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు తెలిపారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, స్థానికులు కలుసుకునేందుకు టీ పాయింట్లు ఉపయోగకరంగా ఉంటాయని పద్మాదేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా టీ పాయింట్‌తో పాటు హార్డ్‌వేర్ షాప్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయ మన్నారు. అనంతరం టీ పాయింట్, హార్డ్‌వేర్ షాప్‌ను పరిశీలించి అక్కడి సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. శ్రీనివాస్‌ను అభినందిస్తూ వ్యాపారం విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.అనంతరం నిర్వాహకుడు శ్రీనివాస్ మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్‌రెడ్డిలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొద్దిసేపు వారు స్థానిక నాయకులు, గ్రామస్థులతో ముచ్చటించారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సిహెచ్. శ్రీనివాస్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ రాధాకృష్ణ యాదవ్, సర్పంచ్ నార్ల సాయిలు,మాజీ సర్పంచ్ యామి రెడ్డి, నాయకులు సాయ గౌడ్, సతీష్ రావు, శ్రీనివాస్ రెడ్డి,సాప. సాయిలు,రామచంద్ర రెడ్డి, నరేందర్ రెడ్డి,పోచయ్య, మల్లయ్య, బిక్షపతి రెడ్డి సిద్ధిరామ్ రెడ్డి,సిద్ది రెడ్డి రాజేశ్వరరావు, సంతోష్ గౌడ్,పాండురంగారావు, బాబా గౌడ్, అశోక్, కిషన్, గోపాల్, పోచయ్య, రవి, నల్ల.పోచయ్య, మల్లేశం,భూమయ్య, ఏసు, విట్టల్,మొగులయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# సురేఖ ఫోటోకు మళ్లీ 'ప్రోటోకాల్' బ్రేక్!

- మహబూబాబాద్ అధికారిక పనుల్లో జిల్లా మంత్రి చిత్రపటం మాయం.
- కేసముద్రం వేదికపై సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులున్నా దక్కని చోటు.
- గూడూరు తర్వాత.. మళ్లీ కేసముద్రంలో పునరావృతం.
- 'రాఖీ'తో సర్దుమణిగిందనుకుంటే.. తాజా ఘటనతో రాజకీయ వర్గాల్లో కొత్త చర్చ!



**కేసముద్రం ఆగస్టు 31.ప్రజావాణి.**ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ రాజకీయం మరోసారి వేడెక్కింది. జిల్లాకు చెందిన కొండా సురేఖ ఫోటో వ్యవహారం గులాబీ కోటతో పాటు హస్తం శ్రేణుల్లోనూ తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అధికారిక ప్రభుత్వ కార్యక్రమాల్లో స్థానిక మంత్రి ఫోటో ఉండాలనే కనీస ప్రోటోకాల్‌ను వరుసగా ఉల్లంఘిస్తుండటం తీవ్ర విమర్శలకు తావిస్తోంది. తాజాగా మహబూబాబాద్ జిల్లా కేసముద్రంలో నిర్వహించిన అధికారిక అభివృద్ధి పనుల వేదికపై మంత్రి సురేఖ ఫోటో లేకపోవడం హాట్ టాపిక్‌గా మారింది.

**కోట్లాది రూపాయల పనులు.. కానీ ఆమె లేరు!**

కేసముద్రం పట్టణంలో మున్సిపాలిటీ భవన నిర్మాణం, మూడు మండలాల నూతన తహశీల్దార్ కార్యాలయాల నిర్మాణానికి శంకుస్థాపన, విద్యుత్ సబ్‌స్టేషన్ ప్రారంభం, అలాగే నారాయణపురం గ్రామ రైతులకు పట్టా పాస్ పుస్తకాల పంపిణీ వంటి ప్రతిష్ఠాత్మక అధికారిక కార్యక్రమాలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రధాన వేదికపై అధికారిక ఫ్లెక్సీలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లాకు చెందిన మరో మంత్రి ధనసరి సీతక్క ఫోటోలను ముద్రించారు.వీరితో పాటు రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళి నాయక్, ఎమ్మెల్సీ తక్కల్లపల్లి రవీందర్ రావుల చిత్రపటాలను సైతం ప్రాధాన్యత క్రమంలో అమర్చారు.అయితే, ఉమ్మడి జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తున్న సీనియర్ మంత్రి కొండా సురేఖ ఫోటోను మాత్రం ఎక్కడా చేర్చకపోవడం గమనార్హం.

**తెరపైకి కూతురి కామెంట్లు.. రాఖీతో సద్దుమణిగినట్లేనా?**

ఇటీవల మంత్రి సురేఖ కుమార్తె సుస్మితా పటేల్.. సీఎం రేవంత్ రెడ్డి తీరుపై చేసిన కొన్ని అంతర్గత వ్యాఖ్యలు సోషల్ మీడియాలో లీక్ అయి కాంగ్రెస్ వర్గాల్లో పెద్ద దుమారమే లేపిన సంగతి తెలిసిందే. అధిష్ఠానం సైతం దీనిపై సీరియస్ అయినట్లు ప్రచారం జరిగింది. ఆ తర్వాత రాఖీ పౌర్ణమి వేడుకల్లో భాగంగా మంత్రి సురేఖ స్వయంగా సీఎం రేవంత్ రెడ్డికి రాఖీ కట్టి, ఆశీస్సులు తీసుకోవడంతో అంతా సమసిపోయిందని, వివాదానికి ఫుల్‌స్టాప్ పడిందని అందరూ భావించారు.కానీ, రాఖీ కట్టిన కొద్దిరోజులకే జిల్లాలో జరిగిన అత్యంత కీలకమైన అధికారిక వేదిక నుంచి మంత్రి ఫోటోను మాయం చేయడం వెనుక అంతర్గత విభేదాలు ఇంకా చల్లారలేదనే సంకేతాలు కనిపిస్తున్నాయని విపక్షాలతో పాటు సొంత పార్టీ నేతలే గుసగుసలాడుకుంటున్నారు. ఈ ప్రోటోకాల్ వివాదంపై అటు అధికార యంత్రాంగం, ఇటు కాంగ్రెస్ పెద్దలు ఏ విధంగా స్పందిస్తారో చూడాలి.

# నాణ్యమైన విద్యతోనే సామాజిక అసమానతలకు ముగింపు

- యువతలో సామాజిక చైతన్యం, నాయకత్వ లక్షణాలు అవసరం
- స్వేరోస్ వ్యవస్థాపకులు
- డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్
- చదువుతో పాటు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలి
- పెద్దపల్లి జిల్లా నాయకురాలు దాసరి ఉష



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 31** సమాజంలో నెలకొన్న అసమానతలు తొలగిపోయి నిజమైన సామాజిక స్వాతంత్ర్యం సిద్ధించాలంటే నాణ్యమైన విద్య ఒక్కటే సమర్థవంతమైన అస్త్రమని స్వేరోస్ వ్యవస్థాపకులు డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ అన్నారు.కరీంనగర్ జిల్లా గంగాధర మండల కేంద్రంలో నిర్వహించిన స్వేరోస్ జ్ఞాన సమ్మేళన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరుకాగా, పెద్దపల్లి జిల్లా నాయకురాలు దాసరి ఉష ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమానికి ముందు మధురానగర్ చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడి నుంచి ర్యాలీగా కార్యక్రమ ప్రాంగణానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, తరతరాలుగా కొనసాగుతున్న ఆర్థిక, సామాజిక అసమానతలు విలువలతో కూడిన నాణ్యమైనవిద్య ద్వారానే తొలగిపోతాయని ఉద్ఘాటించారు. బహుజన, పేద వర్గాల పిల్లలు ఉన్నత విద్యను అభ్యసించి ప్రభుత్వ, ప్రైవేట్, వ్యవస్థాపక రంగాల్లో కీలక నిర్ణయాత్మక స్థానాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. యువత కేవలం అక్షరాస్యతతో సరిపెట్టుకోకుండా సమాజంలో జరుగుతున్న పరిణామాలను అర్థం చేసుకోవాలని, తమ హక్కులపై ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని సూచించారు. యువత వ్యూహాత్మకంగా అడుగులు వేస్తూ నిర్దిష్ట లక్ష్యాలను సాధించే దిశగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.ప్రత్యేక అతిథిగా పాల్గొన్న దాసరి ఉష మాట్లాడుతూ, నేటి యువత కేవలం చదువులు, ఉద్యోగాలకే పరిమితం కాకుండా విస్తృతమైన సామాజిక చైతన్యాన్ని పెంపొందిం చుకోవాల్సిన అవసరం ఉందన్నారు. చదువుతో పాటు నాయకత్వ లక్షణాలను అభివృద్ధి చేసుకోవడం ద్వారానే సమాజంలో గుణాత్మక మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు.కుల, మత, ప్రాంతీయ భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ స్వేరో భావజాలంతో ముందుకు సాగాలని,స్వయం సమృద్ధి సాధించి ఎవరి కాళ్లపై వారు నిలబడేలా ఎదగాలని ఆమె ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా నలుమూలల నుంచి విద్యార్థి సంఘాల ప్రతినిధులు, యువతీ యువకులు, నాయకులు, స్వేరోస్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి సర్పంచుల గళం.!

- పంచాయతీల బలోపేతమే లక్ష్యంగా 11 డిమాండ్లతో రవి నాయక్ ప్రభుత్వానికి వినతి.
- మంత్రి పొంగులేటికి సమస్యలు వివరించేందుకు బయలుదేరిన సర్పంచులు.. కేసముద్రం మండలంలో పోలీసుల నిలిపివేత.!








**కేసముద్రం,ఆగస్టు 31, ప్రజావాణి.** గ్రామాల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన మౌలిక వసతుల కల్పనలో గ్రామపంచాయతీలను మరింత బలోపేతం చేయాలని తెలంగాణ సర్పంచుల సంఘం జేఏసీ మహబూబాబాద్ జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని కోరింది. గ్రామస్థాయిలో ప్రజల అవసరాలను దగ్గరుండి పరిష్కరించే సర్పంచులు ఎదుర్కొంటున్న ఆర్థిక, పరిపాలన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు 11 అంశాలతో వినతిపత్రం సమర్పించేందుకు సంఘం ప్రతినిధులు సిద్ధమయ్యారు.రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార--ప్రజా సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డిని కలిసి తమ సమస్యలను వివరించేందుకు కేసముద్రం మండలానికి చెందిన సర్పంచులు బయలుదేరగా, పోలీసులు వారిని నిలిపివేసినట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు. శాంతియుతంగా తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు అవకాశం కల్పించాలని వారు కోరారు.

‘నిధులు సకాలంలో వస్తే గ్రామాల అభివృద్ధి మరింత వేగం’.!

గ్రామపంచాయతీలకు ప్రతినెలా క్రమం తప్పకుండా నిధులు విడుదలయ్యేలా శాశ్వత విధానం ఏర్పాటు చేయాలని సర్పంచుల సంఘం కోరింది. పెండింగ్‌లో ఉన్న పంచాయతీ నిధులు, బిల్లులను త్వరితగతిన విడుదల చేస్తే గ్రామాల్లో అభివృద్ధి పనులు మరింత వేగంగా కొనసాగుతాయని పేర్కొంది.ప్రజలకు అవసరమైన తాగునీరు, పారిశుధ్యం, వీధిదీపాలు, డ్రైనేజీలు, అంతర్గత రహదారులు, సీసీ రోడ్లు వంటి మౌలిక వసతుల నిర్వహణకు ప్రత్యేక నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేసింది.

సర్పంచులపై ఆర్థిక భారం లేకుండా చూడాలి.!

ప్రజల అవసరాలను తీర్చే క్రమంలో సర్పంచులు వ్యక్తిగతంగా ఖర్చు చేయాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని సంఘం పేర్కొంది.అభివృద్ధి పనులు ప్రారంభించే ముందే అవసరమైన నిధులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని కోరింది. సర్పంచుల గౌరవ వేతనాన్ని రూ.30 వేలకు పెంచడంతో పాటు పదవీకాలంలో ప్రమాద బీమా, సంక్షేమ పథకాలు కల్పించాలని విజ్ఞప్తి చేసింది.

పంచాయతీలకు సిబ్బంది నియామకం.!

గ్రామపంచాయతీలకు అవసరమైన పంచాయతీ కార్యదర్శులు, ఇతర సిబ్బందిని నియమించాలని సర్పంచుల సంఘం కోరింది. సిబ్బంది అందుబాటులో ఉంటే ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సమర్థవంతంగా అందించేందుకు వీలుంటుందని పేర్కొంది.

సర్పంచులతో ప్రత్యేకంగా చర్చించాలి.!

సర్పంచుల సమస్యలను నేరుగా ప్రభుత్వానికి వివరించేందుకు రాష్ట్రస్థాయిలో సర్పంచుల ప్రతినిధులతో ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని సంఘం కోరింది. నిర్ణీత కాలవ్యవధిలో సమావేశాలు నిర్వహించి సమస్యలను దశలవారీగా పరిష్కరించే విధానం తీసుకురావాలని విజ్ఞప్తి చేసింది.ప్రతి గ్రామాన్ని రెవెన్యూ గ్రామంగా ఏర్పాటు చేయడంతో పాటు గ్రామపంచాయతీలకు మినరల్ వాటర్ ప్లాంట్లు, రేషన్ షాపుల ఏర్పాటు వంటి అంశాలను కూడా ప్రభుత్వం పరిశీలించాలని కోరడం జరిగింది.

ప్రభుత్వంతో కలిసి గ్రామాల ప్రగతికి పనిచేస్తాం.

గ్రామపంచాయతీలు బలోపేతమైతేనే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయని, గ్రామాల అభివృద్ధితోనే తెలంగాణ ప్రగతి మరింత వేగవంతమవుతుందని సర్పంచుల సంఘం పేర్కొంది. ప్రభుత్వం, అధికారులు, ప్రజాప్రతినిధులు పరస్పర సమన్వయంతో పనిచేస్తే గ్రామాల్లో అభివృద్ధి మరింత ఫలవంతంగా జరుగుతుందని తెలిపింది.తమ డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి, సాధ్యమైన అంశాలపై త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని తెలంగాణ సర్పంచుల సంఘం జేఏసీ మహబూబాబాద్ జిల్లా కమిటీ రవి నాయక్ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

# వేద సంకల్ప సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుంకుమ పూజా



**అశ్వారావుపేట, ప్రజావాణి న్యూస్, ఆగష్టు 31:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలం తిరుమలకుంట పంచాయతీ తోగూడెం గ్రామం లో శ్రావణమాసం పురస్కరించుకొని శ్రావణ సోమవారం రోజున వేద సంకల్ప సేవాట్రస్ట్ మరియు దానధర్మం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జిల్లా ఇంచార్జ్ గిద్దా కొండయ్య ఆధ్వర్యంలో కుంకుమ పూజా కార్యక్రమాన్ని వేద పండితుల అధ్యక్షతన నిర్వహించుకోవడం జరిగింది.పూజా కార్యక్రమం లో కూర్చున్న మహిళలందరికీ పసుపు కుంకుమలతో చీరలు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి గ్రామస్తులు గ్రామ పెద్దలు అందరూ పాల్గొని విజయవంతం చేసినారు.

# నోముల ధనుంజయ ఉద్యోగ విరమణ ఆత్మీయ అభినందన సభలో పాల్గొన్న ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్




**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 31** మిర్యాలగూడ ట్యాంక్ తండా MPPS పాఠశాలలో ఉపాధ్యాయుడిగా సేవలందించి ఉద్యోగ విరమణ పొందిన నోముల ధనుంజయ ని, వారి సతీమణి శ్రీమతి మాదవి ని ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి ఆత్మీయ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వారి విశిష్ట సేవలను అభినందిస్తూ, ఉద్యోగ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

# శిరీషను బలి తీసుకున్న కామాంధుడికి కఠిన శిక్ష వేయాలి: బీజేపీ



**వెంకటాపురం, నూగూరు (ప్రజావాణి), ఆగష్టు 31:** బాధిత ఆదివాసీ యువతి ఊకె శిరీషను బలి తీసుకున్న నేరస్తుడికి తక్షణమే కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ వెంకటాపురం మండల కమిటీ డిమాండ్ చేసింది. సోమవారం మండల అధ్యక్షుడు రామ్మెళ్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో పార్టీ అత్యవసర సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఉపాధ్యక్షుడు మట్టి రమేష్ మాట్లాడుతూ... భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం చౌటిగూడెం గ్రామానికి చెందిన నిరుపేద ఆదివాసీ బిడ్డ ఊకె శిరీష, జీవనోపాధి కోసం హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తూ ఓ కామాంధుడి పాశవిక చర్యకు బలైపోవడం అత్యంత దారుణమన్నారు. ఈ సంఘటన విన్న యావత్తు ఆదివాసీ సమాజం తీవ్ర దిగ్భ్రాంతికి, శోకసముద్రంలోకి నెట్టబడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దారుణానికి ఒడిగట్టిన నిందితుడు శానాద్ ఉల్లాఖాన్‌ను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఒకవేళ ఈ కాంగ్రెస్ ప్రభుత్వం నేరస్తుడిని కాపాడేందుకు లేదా కేసును నీరుగార్చేందుకు ప్రయత్నిస్తే... తెలంగాణ వ్యాప్తంగా ఉన్న బీజేపీ శ్రేణులు, ఆదివాసీ సంఘాలు ఏకమై పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు జల్లిగాంపల లక్ష్మీపతి, జిల్లా కార్యదర్శి బొల్లె సునీల్, ప్రధాన కార్యదర్శులు విజయ్ కుమార్, శ్రీకిషన్, ఎస్టీ మోర్చా ప్రధాన కార్యదర్శి కుంజ నరేంద్ర, నాయకులు అల్లెం కృష్ణారావు, గార ఆదినారాయణ, కొగిల శ్రీను, తోట సతీష్, చిట్టెం ఈశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతిపై మనిషి దాడి.. భావితరాలకు నీటి గండం



మనం మారుదామా?
లేక అంతమవుదామా?
ఆరోగ్య జీవన యాత్ర

తెలుగు రాష్ట్రాల్లో నేడు ఎండలు మండుతున్నాయి.. మరోవైపు అకాల వర్షాలు, వరదలు ముంచెత్తుతున్నాయి. ఒకచోట నీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. మరోచోట వర్షపు నీటిని నిల్వ చేసుకునే పరిస్థితి లేక వరదలుగా సముద్రంలో కలిసిపోతోంది.

ఇవన్నీ కేవలం ప్రకృతి వైపరీత్యాలే అని అనుకుంటే మనం అసలు కారణాన్ని గుర్తించలేం.ప్రకృతి మనపై పగ తీర్చుకోవడం లేదు..
మనమే ప్రకృతి నియమాలను అతిక్రమిస్తున్నాం.
అభివృద్ధి పేరుతో చెట్లను నరికాం.
చెరువులను పూడ్చాం.బావులను మూసేశాం.కొండలను తొలిచాం.అడవులను కుదించాం.
భూమిపై కాంక్రీట్‌ను పరచాం.భూగర్భ జలాలను విచ్చలవిడిగా తోడేశాం.ఇప్పుడు ప్రకృతి మనకు ఒకే ప్రశ్న వేస్తోంది?
“మీ అభివృద్ధి కోసం నన్ను నాశనం చేస్తే.. మీ భవిష్యత్తును ఎవరు కాపాడాలి?” నీటి సమస్య అసలు ఎక్కడ మొదలవుతోంది?
వర్షం పడటం మాత్రమే నీటి భద్రత కాదు. వర్షపు నీరు భూమిలోకి ఇంకాలి.చెరువులు ఉండాలి..కుంటలు ఉండాలి..బావులు ఉండాలి..వాగులు ప్రవహించాలి..
అడవులు ఉండాలి..నేల నీటిని స్వీకరించే స్థితిలో ఉండాలి.
అప్పుడు మాత్రమే భూగర్భ జలాలు పెరుగుతాయి.
కానీ మనం నీరు భూమిలోకి వెళ్లే ప్రతి సహజ మార్గాన్ని క్రమంగా మూసేస్తున్నాం. ఫలితంగా వర్షం వచ్చినప్పుడు వరద.. వర్షం లేనప్పుడు కరువు అనే పరిస్థితి ఏర్పడుతోంది.చెరువు అంటే ఖాళీ స్థలం కాదు.. గ్రామానికి జీవనాడి
ఒక చెరువు కేవలం నీటిని నిల్వ చేసే ప్రదేశం కాదు.
అది భూగర్భ జలాలను పెంచుతుంది.
చుట్టుపక్కల నేలకు తేమనిస్తుంది.వ్యవసాయానికి తోడ్పడుతుంది. పక్షులకు, జంతువులకు జీవనాధారం అవుతుంది.వర్షపు నీటి వేగాన్ని తగ్గిస్తుంది.అలాంటి చెరువులను పూడ్చి ప్లాట్లుగా మార్చడం అంటే ఒక భూమి ముక్కను మాత్రమే మార్చడం కాదు.. ఒక గ్రామం యొక్క సహజ నీటి వ్యవస్థనే ధ్వంసం చేయడం.చెట్టు అంటే ఆక్సిజన్ మాత్రమే కాదు చెట్టును కేవలం ఆక్సిజన్ ఇచ్చే వస్తువుగా చూడటం కూడా సరైన అవగాహన కాదు. చెట్టు నీడనిస్తుంది.నేలను కాపాడుతుంది.వర్షపు నీరు భూమిలోకి చేరేందుకు సహకరిస్తుంది.పక్షులకు, కీటకాలకు, ఎన్నో జీవులకు ఆశ్రయం ఇస్తుంది.స్థానిక వాతావరణాన్ని ప్రభావితం చేస్తుంది.ఒక పెద్ద చెట్టును నరికేయడం అంటే ఒకరోజులో ఒక మొక్కను తొలగించడం కాదు.ఎన్నో సంవత్సరాల్లో ఏర్పడిన ఒక చిన్న పర్యావరణ వ్యవస్థను కోల్పోవడం. కొండలు, అడవులు పోతే.. నీటి భద్రత కూడా దెబ్బతింటుంది కొండలు, అడవులు ప్రకృతికి అడ్డుగోడల్లాంటివి. వర్షపు నీటి ప్రవాహాన్ని నియంత్రించడంలో, నేల క్షీణతను తగ్గించడంలో, నీటి నిల్వ వ్యవస్థలకు తోడ్పడటంలో వాటి పాత్ర ఎంతో ఉంది.మైనింగ్, క్వారీల పేరుతో వాటిని విచ్చలవిడిగా ధ్వంసం చేస్తే దాని ప్రభావం ఒక్కరోజులో కనిపించకపోవచ్చు. కానీ ప్రకృతి నష్టాన్ని మర్చిపోదు. దాని ప్రభావం తరతరాలకు ఉంటుంది. కాంక్రీట్ పెరుగుతోంది.. భూమి ఊపిరి తీసుకునే స్థలం తగ్గుతోంది గ్రామాలు కూడా క్రమంగా కాంక్రీట్ ప్రాంతాలుగా మారుతున్నాయి. వర్షపు నీరు నేలలోకి ఇంకే ఖాళీలు తగ్గిపోతున్నాయి. ఇది కేవలం వేడి పెరగడానికి సంబంధించిన సమస్య కాదు. నీటి చక్రం దెబ్బతినే సమస్య.మనకు కావాల్సింది అభివృద్ధిని ఆపడం కాదు.ప్రకృతిని నాశనం చేయని అభివృద్ధి కావాలి.రోడ్లు కావాలి.. కానీ చెట్లతో పాటు.ఇళ్లు కావాలి.. కానీ నీటి ఇంకుడు మార్గాలతో పాటు.పరిశ్రమలు కావాలి.. కానీ కాలుష్య నియంత్రణతో పాటు.వ్యవసాయం కావాలి.. కానీ భూగర్భ జలాల సంరక్షణతో పాటు. మార్పు ప్రభుత్వం నుంచే రావాలని ఎదురు చూడకండి.. మన ఇంటి నుంచే ప్రారంభిద్దాం ఒక కుటుంబం ఒక మొక్క నాటాలి.ఒక గ్రామం ఒక చెరువును కాపాడాలి. ప్రతి పాఠశాల నీటి సంరక్షణ నేర్పాలి.ప్రతి యువకుడు ప్రకృతి పరిరక్షణలో భాగస్వామి కావాలి.వర్షపు నీటిని వృథా చేయకుండా ఒడిసి పట్టుకుందాం.భూగర్భ జలాలను విచ్చలవిడిగా తోడకుండా జాగ్రత్తపడదాం.చెరువులను కాపాడదాం.
చెట్లను పెంచుదాం.ప్లాస్టిక్‌ను తగ్గిద్దాం.ఎందుకంటే మనం ప్రకృతికి యజమానులు కాదు.. ప్రకృతిలో ఒక భాగం మాత్రమే.ఈరోజు మనం కాపాడే ఒక చెట్టు..రేపు ఒక కుటుంబానికి నీడ కావచ్చు.ఈరోజు మనం కాపాడే ఒక చెరువు..రేపు ఒక గ్రామానికి నీటి ఆధారం కావచ్చు.ఈరోజు మనం తీసుకునే ఒక చిన్న నిర్ణయం..రేపటి తరానికి ఒక పెద్ద జీవనాధారం కావచ్చు.“ప్రకృతిని మనం కాపాడితే.. ప్రకృతి మనల్ని కాపాడుతుంది.”

మన బాధ్యత -- మన భవిష్యత్తు
మన ప్రజావాణి పత్రిక: వెంకటేశ్వర్లు రిపోర్టర్

# ఊకె శిరీష పాడే మోసిన అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే



**అశ్వారావుపేట, ప్రజావాణి న్యూస్ ఆగష్టు 31:** అశ్వారావుపేట నియోజకవర్గం,ములకలపల్లి మండలం చెవిటిగూడెం గ్రామానికి చెందిన ఊకె శిరీష హైదరాబాద్ లో ప్రైమ్ కేర్ హాస్పిటల్ నర్సు గా విధులు నిర్వహిస్తు అనుమాన స్పదంగా మృతి చెందారు.శిరీష మృతి చెందిన వార్త తెలుసుకున్న అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ వెంటనే వారి ఇంటి వద్దకు వెళ్లి శిరీష భౌతిక కాయాన్ని సందర్శించి శ్రద్ధాంజలి ఘటిస్తూ, ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, కుటుంబ సభ్యులను ఓదార్చారు.అనంతరం స్వయంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శిరీష పాడెను మోసారు.ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ ఛైర్మన్ లు,డైరెక్టర్ లు,మండల నాయకులు, మండల అధ్యక్షులు,మహిళా అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, దిశ కమిటీ అధ్యక్షులు, కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు, కమిటీ సభ్యులు,అన్ని పంచాయతీ ల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, వార్డు సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు, మైనార్టీ, బీసీ, SC, ST సెల్ అధ్యక్షులు,కమిటీ సభ్యులు, చీూఖ× నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాసేవే పరమావధిగా సమగ్ర అభివృద్ధే లక్ష్యం

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, మంత్రి తుమ్మల నాగేశ్వర రావు







**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** సమగ్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం మంత్రి, స్థానిక ప్రకాశ్ నగర్ లో కాటన్ మార్కెట్ నుండి ప్రకాశ్ నగర్ మీదుగా ఎస్ వి ఎం స్కూల్, దంసలాపురం రోడ్డు వరకు రూ. 12 కోట్లతో నిర్మించే బీటీ రోడ్డు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ, తనకు ప్రజాశ్రేయస్సే ముఖ్యమని, తాను ఎప్పుడూ పదవులను ఆశించలేదని, కేవలం ప్రజల ఆకాంక్షలు, ఒత్తిడి మేరకే రాజకీయాల్లో కొనసాగుతున్నానని తెలిపారు. స్వార్థ రాజకీయాలకు అతీతంగా ప్రజలకు సేవ చేయడమే తన జీవిత లక్ష్యమని పేర్కొన్నారు. ఖమ్మం ప్రజలు తనపై ఉంచిన నమ్మకానికి, ఇచ్చిన ఆదరణకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని, అభివృద్ధి రూపంలో ఆ రుణం తీర్చుకుంటానని అన్నారు.ఖమ్మం పట్టణాన్ని అన్ని రంగాల్లో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలపడమే తమ ఏకైక కోరిక అని, నియోజకవర్గంలో రవాణా, తాగునీరు, శాంతిభద్రతల పరిరక్షణకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి స్పష్టం చేశారు. హైదరాబాద్ తర్వాత ఆ స్థాయిలో వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణం ఖమ్మమేనని తెలిపారు. పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలు ఆర్థికంగా, వ్యక్తిగతంగా అభివృద్ధి చెందేలా మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. ప్రజలందరూ అంగీకరిస్తే 100 సంవత్సరాల భవిష్యత్తు అవసరాలకు సరిపడేలా రోడ్ల వెడల్పు, అభివృద్ధి బాధ్యతను తాను తీసుకుంటానని మంత్రి అన్నారు.ఖమ్మం పట్టణంలో మంచినీటి సమస్య లేకుండా చేసేందుకు ముఖ్యమంత్రి రూ. 250 కోట్లు మంజూరు చేశారన్నారు. పట్టణంలో ఓవర్ హెడ్ ట్యాంకులు నిర్మించి, 24 గంటల పాటు మంచినీరు అందించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సుడా ఛైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ హనుమంతరావు, ఖమ్మం ఆర్డీవో ఎన్. శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యలు త్వరితగతిన పరిష్కరించాలి : ఎంపీడీవో

- అధికారుల సమన్వయంతో ప్రజా సమస్యలకు పరిష్కారం చూపాలి



**హసన్‌పర్తి, ఆగస్టు 31:** ప్రజల నుంచి వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని హసన్‌పర్తి ఎంపీడీవో సూచించారు.హసన్‌పర్తి మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుంచి అధికారులు ఫిర్యాదులు, వినతిపత్రాలను స్వీకరించారు. వివిధ సమస్యలపై ప్రజలు అధికారులకు దరఖాస్తులు అందజేశారు.రెవెన్యూ, విద్యుత్, ఇరిగేషన్, ఆర్‌అండ్‌బీ తదితర శాఖలకు సంబంధించిన సమస్యలపై ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. మొత్తం 11 దరఖాస్తులను స్వీకరించి, వాటిని సంబంధిత శాఖల అధికారులకు పంపించారు.ప్రజావాణిలో అందిన ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల మేరకు సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎంపీడీవో అధికారులను ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు

# కుల వివక్ష చూపితే కఠిన చర్యలు.



కమాన్ పూర్,మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 31. కుల వివక్ష చూపుతే కఠిన చర్యలు తప్పవని కమాన్ పూర్ ఏ ఎస్ ఐ రహీం,ఆర్ ఐ స్రవంతి అన్నారు. సోమవారం కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామంలోని న్యూ ఎస్సీ కాలనీలో పౌర హక్కుల దినోత్సవశీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల్లో అస్పృశ్యత నివారణ పాటించాలని అన్నారు. ఎవరైనా కుల వివక్ష చూపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జంగిలిపోచాలు, పంచాయతీ కార్యదర్శి బచ్చల ప్రసాద్,జిపిఓ కృష్ణ , అంబేద్కర్ మండల అధ్యక్షుడు అంబటి కనకయ్య,వార్డు సభ్యులు దామెర దేవయ్య,పిడుగు ఎల్ఐసి సదయ్యవడ్లకొండ శంకరయ్య ,పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గ్రామ ప్రజల సహకారంతో లక్ష్మీ నరసింహస్వామి ఆలయ నిర్మాణం



గరిడేపల్లి, ఆగస్టు 31 (ప్రజావాణి):గరిడేపల్లి గ్రామంలో గ్రామ ప్రజల సహకారంతో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయ నిర్మాణ పనులు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. గ్రామ ప్రజలు ఐకమత్యంతో ముందుకు వచ్చి ఆలయ నిర్మాణానికి తమ వంతు సహాయ సహకారాలను అందిస్తున్నారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత పెంపొందించడంతో పాటు, భక్తులకు స్వామివారి దర్శనం, పూజలు నిర్వహించుకునేందుకు అనువుగా ఆలయాన్ని నిర్మిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆలయ నిర్మాణానికి గ్రామ ప్రజలతో పాటు దాతలు కూడా తమకు తోచిన విధంగా విరాళాలు అందిస్తూ సహకరిస్తున్నారు.ఆలయ నిర్మాణం పూర్తయితే గ్రామ ప్రజలకు ఆధ్యాత్మికంగా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, భవిష్యత్తులో ప్రత్యేక పూజలు, ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు అవకాశం కలుగుతుందని గ్రామస్తులు తెలిపారు.లక్ష్మీ నరసింహస్వామి ఆలయ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని గ్రామ పెద్దలు, ఆలయ నిర్వాహకులు కోరారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎరువుల యాప్‌ను తక్షణమే రద్దు చేయాలి:

- ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చెన్న కుమార స్వామి డిమాండ్




జగిత్యాల స్టాఫ్ రిపోర్టర్, ఎండపల్లి ఆగస్టు 31(ప్రజావాణి):కేంద్ర ప్రభుత్వం నూతనంగా అమల్లోకి తెచ్చిన ఎరువుల యాప్‌ను తక్షణమే రద్దు చేయాలని ఎమ్మార్పీఎస్ ఎండపల్లి మండల అధ్యక్షులు చెన్న కుమార స్వామి డిమాండ్ చేశారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం రోజున నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని, ఎంపీడీవో దొండ కృపాకర్‌కు ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా చెన్న కుమార స్వామి మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రైతుల్లో అత్యధికులు నిరక్షరాస్యులని, వారికి స్మార్ట్‌ఫోన్లు ఉపయోగించడం, యాప్‌లలో వివరాలు నమోదు చేయడంపై ఎలాంటి అవగాహన లేదని స్పష్టం చేశారు. ఒకవేళ యాప్ ద్వారా ప్రయత్నించినా, సర్వర్ సమస్యలు, సాంకేతిక లోపాలు, నెట్‌వర్క్ సరిగ్గా లేకపోవడం వంటి కారణాల వల్ల రైతులకు సరైన సమయానికి యూరియా లభించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలకు ఎరువులు వేయాల్సిన కీలక సమయంలో సాంకేతిక కారణాలతో ఆలస్యం కావడం వల్ల పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం పడుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. యాప్ విధానం వల్ల ఎరువుల దుకాణాల వద్ద రైతులు గంటల తరబడి వేచి చూడాల్సి వస్తోందని, ఇది రైతులకు తీవ్ర మానసిక, శారీరక వేదనను కలిగిస్తోందని పేర్కొన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ ఎరువుల యాప్‌ను రద్దు చేయాలని, గతంలో ఉన్న పాత పద్ధతిలోనే ఎరువుల పంపిణీని పునరుద్ధరించాలని కోరారు. ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోకపోతే రైతుల తరఫున పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ భవన్ లో ఘనంగా సంచార జాతుల విమోచన దినోత్సవం



ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజావాణి):-ములుగు జిల్లా సంక్షేమ భవన్ లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సంచార జాతుల విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా బీసీ అభివృద్ధి అధికారి బి.రామ్మోహన్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంచార, విముక్త జాతుల సామాజిక, ఆర్థిక, విద్యా అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. సంచార జాతుల ప్రజలు తమ పిల్లలను తప్పనిసరిగా విద్యావంతులను చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ సమాన అవకాశాలు, గౌరవం, హక్కులు లభించేలా కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సంచార జాతుల జిల్లా అధ్యక్షుడు బాణాల రాజుకుమార్, పూసల సంఘం జిల్లా అధ్యక్షుడు ముదురుకోళ్ల సదానందం, వీరభద్రీయ సంఘం ములుగు మండల అధ్యక్షుడు బాణాల శంకర్, ప్రధాన కార్యదర్శి బాణాల నరేష్, వడ్డెర సంఘం శ్రీను, గంగిరెద్దుల సంఘం బిక్షపతి, పంబాల సంఘం దేవేందర్, బీసీ వెల్ఫేర్ సిబ్బంది మొగిలి, సరిత, మానస, ప్రతాప్, రత్నాకర్, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# రామ్‌దాస్‌గూడ, గంగిరెడ్డులగూడ పాఠశాలల కృషి అభినందనీయం - MEO పి. విట్టల్



చిలిపిచెడ్.ఆగస్టు 31 ప్రజావాణి చిలిపిచెడ్ మండలంలోని MPPS రామ్‌దాస్‌గూడ, MPPS గంగిరెడ్డుల గూడ ప్రాథమిక పాఠశాలలను మండల విద్యాధికారి శ్రీ పి. విట్టల్ సందర్శించారు.ఈ సందర్శనలో భాగంగా విద్యార్థుల హాజరు శాతం, FLN (Foundational Literacy and Numeracy) అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థులు ఖీంచీ లో మంచి ప్రగతిని సాధిస్తున్నందుకు, హాజరు శాతం పెంపుదలకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.సక్రమంగా బడికి హాజరుకాని విద్యార్థుల ఇళ్లకు స్వయంగా వెళ్లి, తల్లిదండ్రులతో మాట్లాడి ప్రతిరోజూ పిల్లలను బడికి పంపడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు - ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఫైజాబాద్ ఎం పీ పీ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఎం ఈ ఓ.పీ విట్టల్ విద్యార్థుల హాజరు మెరుగుదలలో, FLN సాధనలో ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న ఉపాధ్యాయులు శ్రీ రాంరాజ్, శ్రీమతి కవిత MPPSప్రత్యేకంగా అభినందించారు. వారి కృషి మండలంలోని ఇతర పాఠశాలలకు ఆదర్శప్రాయమని పేర్కొన్నారు.

# పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకే ఐకాన్ అవార్డులు




పెద్దపల్లి,మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 31:యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి,వారి ప్రతిభను సమాజానికి పరిచయం చేయాలనే ఉద్దేశంతో ఐకాన్ అవార్డులను అందిస్తున్నట్లు వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ సురభి శ్రీధర్ తెలిపారు.హైదరాబాద్ కింగ్‌కోటి తిలక్‌రోడ్ బొంగులకుంటలోని తెలంగాణ సరస్వతి పరిషత్ ఆడిటోరియంలో ఆదివారం రాత్రి అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించారు.స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్‌జీవో,స్ఫూర్తి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్,ఏషియన్ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ సంస్థల ఫౌండర్,చైర్మన్ లయన్ డాక్టర్ ఆకుల రమేష్ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. సామాజిక సేవకులు, ప్రజాప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులకు వివిధ విభాగాల్లో అవార్డులను అందజేశారు.ఈ కార్యక్రమానికి డాక్టర్ సురభి శ్రీధర్‌తో పాటు డాక్టర్ గూడూరి చెన్నారెడ్డి,డాక్టర్ కుంట సురేష్,డాక్టర్ కోడెల మంజుల,డాక్టర్ పి.జి. సుదర్శన్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా లియో లైఫ్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ అధినేత పంజాల శివకుమార్‌కు బిజినెస్ ఐకాన్ అవార్డును అందజేశారు.చిన్న వయసులోనే వ్యాపార రంగంలో అడుగుపెట్టి, స్వయంకృషితో ముందుకు సాగుతూ లియో లైఫ్ మార్కెటింగ్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థను స్థాపించి పలువురికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న శివకుమార్ కృషిని ఈ సందర్భంగా అభినందించారు.పట్టుదల, కృషి,సానుకూల దృక్పథంతో ముందుకు సాగితే యువత వ్యాపార రంగంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని వక్తలు పేర్కొన్నారు.

నా విజయానికి తొలి అడుగు ఈ అవార్డు....

బిజినెస్ ఐకాన్ అవార్డు అందుకున్న పంజాల శివకుమార్ మాట్లాడుతూ.. తన విజయ ప్రస్థానంలో ఈ అవార్డు తొలి అడుగుగా భావిస్తున్నానన్నారు. అవార్డుకు సహకరించిన వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ చైర్మన్ డాక్టర్ సురభి శ్రీధర్‌కు, అవార్డును అందించిన డాక్టర్ ఆకుల రమేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. శివకుమార్‌కు అవార్డు రావడం పట్ల లియో లైఫ్ సంస్థ సభ్యులు,పలువురు అభినందనలు తెలిపారు.

# గోదావరిఖని డిపోలో ఆర్టీసీ ఉద్యోగులకు ఘన వీడ్కోలు

- పద్మశాలి ఉద్యోగులను టీపీయూయస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం.






గోదావరిఖని,మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 31 పెద్దపల్లి జిల్లా గోదావరిఖని టీజీ ఆర్టీసీ డిపోలో సుదీర్ఘకాలం సేవలందించి ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు ఆదివారం ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సభ నిర్వహించారు. డిపోలో బస్సు డ్రైవర్ గా పనిచేసిన మోర లక్ష్మీనారాయణ,డిస్పాచ్ సెక్షన్ లో హెల్పర్ గా పనిచేసిన కుంట రవీందర్ తో పాటు మొత్తం ఐదుగురు ఉద్యోగులు ఈరోజు పదవీ విరమణ పొందారు.ఈ సందర్భంగా డిపో యాజమాన్యం,తోటి ఉద్యోగులు సంయుక్తంగా సన్మాన సభ ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ పద్మశాలి ఉద్యోగ సంఘం టీపీయూయస్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కొలిపాక సారయ్య,ఉపాధ్యక్షుడు బండి శ్రీనివాస్,తాటికొండ శంకర్, తాటికొండ వెంకటేశ్వర్లు,సహాయ కార్యదర్శి అనుమాండ్ల రాజశేఖర్,తదితరులు పాల్గొని పద్మశాలి ఉద్యోగులైన మోర లక్ష్మీనారాయణ,కుంట రవీందర్ దంపతులను చేనేత కండువా, శాలువాలతో సత్కరించారు.జ్ఞాపికగా కులదైవం శ్రీ మార్కండేయ స్వామి చిత్రపటం, టీపియూ ఎస్ ముద్ర కలిగిన మెమెంటో, కప్పులను అందజేసి విరమణ షష్టిపూర్తి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... డ్రైవర్ లక్ష్మీనారాయణ జిల్లాలోనే అత్యధిక కే.యమ్.పి.ఎల్ సాధించి సంస్థకు ఆయిల్ ఆదా చేసి లాభాలు తెచ్చిన ఘనుడని, హెల్పర్ రవీందర్ తన పనితనంతో 'కత్తి రవీందర్' గా పేరు తెచ్చుకున్నారని కొనియాడారు.ఆర్టీసీ సంస్థకు వారి సేవలు చిరస్మరణీయమని,శేష జీవితం ఆయురారోగ్యాలతో సంతోషంగా సాగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ కవిత, అకౌంటెంట్ కన్నం సదానందం,ఫోర్ మెన్ వెంకటేశ్వర్లు,డిపో సిబ్బంది,టీపియూఎస్ ప్రాథమిక సభ్యులు వంగర శ్రీనివాస్,మిత్రులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జీవన్ కుమార్ సార్.!మీ సేవలు అపూర్వం..

- పదవీ విరమణ వేడుకలో పలువురి అభినందన.





ప్రజావాణి,నెల్లికుదురు: మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండల కేంద్రంలోని గౌట్ హైస్కూల్ స్కూల్ అసిస్టెంట్ చెన్నోజు జీవన్ కుమార్ సార్ పదవీ విరమణ సభ మండల కేంద్రం అమూల్య గార్డెన్ లో హెచ్ఎం వాణిశ్రీ అధ్యక్షతన నిర్వహించారు.దీనికి ఎంఈఓ ఆంగోతు రాందాస్, పిఆర్టియు,టిపిటిఎఫ్,యుటిఎఫ్, ఎస్టియు జిల్లా అధ్యక్షులు మిర్యాల సతీష్ రెడ్డి, బాలాష్టి రమేష్,మురళీకృష్ణ,సుధాకరాచారి, కుటుంబ సభ్యులు, పలు పాఠశాలల హెచ్ఎంలు ఉపాధ్యాయులు విద్యార్థులు జీవన్ కుమార్ కుటుంబ సభ్యులు బంధుమిత్రులు హాజరయ్యారు. పాఠశాల విద్యార్థులు జీవన్ కుమార్ దంపతులకు పూల వర్షం కురిపిస్తూ వేదిక వద్దకు తీసుకువచ్చారు.పదవీ విరమణ పొందుతున్న ఉపాధ్యాయులు జీవన్ కుమార్ నాగమణి దంపతుల ను పూలమాలలు, మెమెంటోలు,బహుమతులు, ప్రశంసా పత్రాలు,శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎంఈఓ రాందాస్, ఉపాధ్యాయ సంఘాల నేతలు మిర్యాల సతీష్ రెడ్డి, బాలాష్టి రమేష్ ప్రభృతులు మాట్లాడుతూ జీవన్ కుమార్ సార్ సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు ఎప్పుడు చిరునవ్వులు చిందిస్తూ ఆటపాటలతో సమర్థవంత మేన బోధన చేశారన్నారు. విద్యాశాఖకు విద్యార్థులకు ఇంతకాలం మీరు అందించిన సేవలు అపూర్వమైనవని అభినందించారు. కార్యక్రమంలో జిజేసి, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్స్ ప్రిన్సిపాల్ కె.వీరస్వామి,జి.ఉపేందర్రావు వివిధ ఉపాధ్యాయ సంఘాల జిల్లా మండల నేతలు సొంటి రెడ్డి యుగేందర్ రెడ్డి,సంగ శ్రీనివాస్,రవీందర్,రమేష్,రాజు, పలు పాఠశాలలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గుడిసెవాసులకు పట్టాలు.. నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

- స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి
- కలెక్టరేట్ ఎదుట సీపీఎం జిల్లా కమిటీ ధర్నా






హనుమకొండ ప్రజావాణి ఆగస్టు 31 హనుమకొండ: పేదలు ఎన్నో ఏళ్లుగా వేసుకొని నివసిస్తున్న గుడిసెలకు పట్టాలు మంజూరు చేసి, ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని సీపీఎం హనుమకొండ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. నగరంలో పేరుకుపోయిన స్థానిక సమస్యలను పరిష్కరించడంతో పాటు, గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.

ఈ ధర్నా కార్యక్రమానికి సీపీఎం హనుమకొండ జిల్లా కమిటీ సభ్యుడు మంద సంపత్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీపీఎం హనుమకొండ జిల్లా కార్యదర్శి జి. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో అనేక సంవత్సరాలుగా గుడిసెలు వేసుకొని నివసిస్తున్న పేదలకు పట్టాలు మంజూరు చేసి, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని డిమాండ్ చేశారు.

గత నెల రోజులుగా సీపీఎం హనుమకొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని పలు ప్రాంతాల్లో స్థానిక సమస్యలపై సర్వేలు నిర్వహించామని తెలిపారు. ఈ సర్వేల్లో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలు తమ దృష్టికి వచ్చాయని పేర్కొన్నారు. వాటి పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నామని చెప్పారు.

కాలనీల్లో చెత్త, డ్రైనేజీ, రోడ్ల సమస్యలు

నగరంలోని అనేక కాలనీల్లో చెత్త పేరుకుపోవడం, డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేకపోవడం, రోడ్లు దెబ్బతినడం వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఇంటి యజమాని సంఖ్యల స్థానంలో ప్రతి ఇంటికి ప్రత్యేక వ్యక్తిగత ఇంటి సంఖ్యలు కేటాయించాలని డిమాండ్ చేశారు.

అర్హులందరికీ ఆసరా పింఛన్లు ఇవ్వాలి

అర్హులైన వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు కొత్త ఆసరా పింఛన్లు వెంటనే మంజూరు చేయాలని సీపీఎం డిమాండ్ చేసింది. కొత్త దరఖాస్తులకు ఈరోజే చివరి తేదీగా ప్రభుత్వం ప్రకటించిందని, అయితే అర్హులైన లబ్ధిదారులు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉండేలా ప్రభుత్వ విధానాన్ని మార్చాలని కోరారు.

గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ వికలాంగుల పింఛనును రూ.4,016 నుంచి రూ.6,000కు, వృద్ధుల పింఛనును రూ.2,016 నుంచి రూ.4,000కు పెంచుతామని హామీ ఇచ్చిందని పేర్కొన్నారు. అదేవిధంగా వితంతువులు, ఒంటరి మహిళలకు కూడా రూ.2,016 నుంచి రూ.4,000కు పింఛను పెంచుతామని చెప్పారని గుర్తు చేశారు.

ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ ఇప్పటివరకు పింఛన్ల పెంపుపై చర్యలు తీసుకోలేదని విమర్శించారు. ప్రతి ఎన్నికల సందర్భంగా కొత్త కొత్త హామీలు ఇచ్చి ప్రజలను మభ్యపెట్టి ఎన్నికల్లో గెలవాలని ప్రయత్నించడం సరికాదని అన్నారు.

ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలను పెద్ద ఎత్తున సమీకరించి రాబోయే రోజుల్లో ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

పలువురు నాయకుల పాల్గొనడం

ఈ ధర్నా కార్యక్రమంలో సీపీఎం హనుమకొండ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు బొట్ల చక్రపాణి, జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్, డి. తిరుపతి, నాయకులు మంద మల్లేశం, వల్లెపు రాజు, మంద శ్రీకాంత్, ఎం. రమాదేవి, సముద్రాల అనిల్, ఇ. రవీందర్, పొట్లపల్లి రాజు, పకిడే రాణి, జగనాల ఉప్పులయ్య, యజ్ఞం స్రవంతి, మనోహర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ కలెక్టర్ వివాహ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ శంకర్ నాయక్



ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 31నాగర్ కర్నూలు జిల్లా డిప్యూటీ కలెక్టర్ తేజావత్ అశోక్ నాయక్ గారి వివాహ వేడుకల్లో ఎమ్మెల్సీ శంకర్ నాయక్ పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి హృదయపూర్వక వివాహ శుభాకాంక్షలు తెలిపారు.ఈ నూతన దంపతుల వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందభరితంగా సాగాలని ఆకాంక్షించారు.

# సునంద రైస్ మిల్లు రీ-ఓపెనింగ్‌కు అనుమతిస్తే ప్రజా ఉద్యమం

- కలెక్టరేట్ ప్రజావాణిలో గ్రామ ప్రజలు, ఎంఆర్పీఎస్, ప్రజాసంఘాల ఫిర్యాదు

**గరిడేపల్లి, ఆగస్టు 31 (ప్రజావాణి):** గరిడేపల్లి గ్రామంలోని సునంద రైస్ మిల్లును తిరిగి ప్రారంభించేందుకు అనుమతి ఇస్తే ప్రజా ఉద్యమం చేపడతామని ఎంఆర్పీఎస్ గరిడేపల్లి మండల అధ్యక్షులు కొత్తపల్లి రవి హెచ్చరించారు. సోమవారం గరిడేపల్లి గ్రామ ప్రజలు, ఎంఆర్పీఎస్, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సూర్యాపేట కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో అధికారులకు దరఖాస్తు అందజేసినట్లు ఆయన తెలిపారు.

సునంద రైస్ మిల్లు వల్ల ప్రభుత్వానికి, ప్రజలకు నష్టం వాటిల్లిందని వారు ఆరోపించారు. ప్రభుత్వానికి సుమారు రూ.22 కోట్ల నష్టం కలిగించిందని, సివిల్ సప్లై శాఖకు సంబంధించిన సీఎంఆర్ బియ్యం, నిధుల దుర్వినియోగం జరిగిందని



ఆరోపించారు. ఎలాంటి అనుమతులు లేకుండా, చట్టాలు, నిబంధనలకు విరుద్ధంగా మిల్లు నిర్వహించారని పేర్కొన్నారు.

సదరు మిల్లును తక్షణమే బ్లాక్‌లిస్ట్‌లో పెట్టి, రీ-ఓపెనింగ్‌కు అనుమతి ఇవ్వకుండా, అక్కడి నుంచి పూర్తిగా తొలగించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వానికి, ప్రజలకు నష్టం కలిగించే విధంగా వ్యవహరించిన మిల్లుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సివిల్ సప్లై శాఖకు సంబంధించిన అంశాలు, సీఎంఆర్ బియ్యం, నిధుల దుర్వినియోగానికి సంబంధించిన ఆరోపణలు సివిల్ సప్లై శాఖ మంత్రి ఉన్న హుజూర్‌నగర్ నియోజకవర్గంలోనే చోటుచేసుకోవడం బాధాకరమని వారు పేర్కొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తక్షణమే స్పందించి సునంద రైస్ మిల్లుపై సమగ్ర విచారణ జరిపించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. మిల్లుకు రీ-ఓపెనింగ్ అనుమతి ఇస్తే ప్రజా ఉద్యమం చేపట్టడం తప్పదని కొత్తపల్లి రవి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్పీఎస్ గరిడే

## ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇస్తూ సమస్యలను పరిష్కరించాలి

- డి.ఆర్. ఓ. వి. రవి కుమార్.



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజావాణి):-** ప్రజావాణి కార్యక్రమంలో అర్జీదారులు సమర్పించిన దరఖాస్తుల కు అధిక ప్రాధాన్యత ఇస్తూ, సమస్యలను త్వరితగతిన పరిష్కరిం చాలని డి.ఆర్. ఓ. వి. రవి కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ (ఐ డి ఓ సి) సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో డి.ఆర్.ఓ.వి.రవి కుమార్ ఫిర్యాదుదారుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 33 దరఖాస్తులు అందగా, వాటిలో భూ సమస్యలకు సంబంధించి 14, ఇందిరమ్మ ఇండ్లకు 04, పెన్షన్లకు 02, ఇతర శాఖలకు సంబంధించినవి 13 దరఖాస్తులు ఉన్నాయి. ఈ సందర్భంగా డి.ఆర్. ఓ. వి. రవి కుమార్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత శాఖల అధికారులకు పంపించడం జరిగిందని తెలిపారు. ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తుకు అధికారులు ప్రాధాన్యతనిస్తూ, నిర్ణీత గడువులోపు సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# గోడపూర్‌లో ఘనంగా అన్నా భౌ సాఠే 106వ జయంతి వేడుకలు

- సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం చిరస్మరణీయం
- అన్నా భౌ సాఠే ఆశయాలను కొనసాగించాలి.. ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం

**నిర్మల్ జిల్లా ప్రజావాణి బ్యూరో, కుబీర్, ఆగస్టు 30:** కుబీర్ మండలం గోడపూర్ గ్రామంలో సాహిత్య సామ్రాట్, సామాజిక ఉద్యమకారుడు అన్నా భౌ సాఠే 106వ జయంతి వేడుకలను ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, అన్నా భౌ సాఠే అభిమానులు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వేడుకల్లో భాగంగా ముందుగా గ్రామంలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా స్మరించుకున్నారు. ఆ తర్వాత ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం అన్నా భౌ సాఠే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా ముధోల్ పీఏసీఎస్ చైర్మన్ సాయిరాం మాట్లాడుతూ.. అన్నా భౌ సాఠే తన రచనలు, కవితలు, సాహిత్యం ద్వారా బడుగు, బలహీన వర్గాల్లో సామాజిక చైతన్యం తీసుకొచ్చారని కొనియాడారు. సామాజిక అసమానతలపై పోరాటానికి ఆయన రచనలు స్ఫూర్తినిచ్చాయని, అణగారిన వర్గాల హక్కుల సాధన కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. అన్నా భౌ సాఠే ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని పేదలు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

**అన్నా భౌ సాఠే ఆశయాలను కొనసాగించాలి: సర్పంచ్ దత్త హరి పటేల్**

గోడపూర్ గ్రామ సర్పంచ్ దత్త హరి పటేల్ మాట్లాడుతూ.. అన్నా భౌ సాఠే సమాజంలోని అణగారిన వర్గాల కోసం చేసిన సేవలు,







ఆయన రచనలు నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. సమాజంలో సమానత్వం, ఆత్మగౌరవం, హక్కుల కోసం ఆయన చేసిన పోరాటాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. అన్నా భౌ సాఠే చిత్రపటానికి పూలమాల వేసి ఆయనను స్మరించుకోవడం ద్వారా ఆయన సేవలను, ఆశయాలను భవిష్యత్ తరాలకు పరిచయం చేసే అవకాశం కలిగిందన్నారు. ఆయన చూపిన మార్గంలో నడుస్తూ పేదలు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు.

**అన్నా భౌ సాఠే స్ఫూర్తితో సామాజిక న్యాయం కోసం కృషి చేయాలి: చంద్రబన్ గణపతి**

ఎమ్మార్పీఎస్ గోడపూర్ గ్రామ కమిటీ అధ్యక్షుడు చంద్రబన్ గణపతి మాట్లాడుతూ.. అన్నా భౌ సాఠే కేవలం గొప్ప సాహితీవేత్త మాత్రమే కాకుండా, అణగారిన వర్గాల జీవితాలను తన రచనల ద్వారా ప్రపంచానికి పరిచయం చేసిన సామాజిక చైతన్యవేత్త అని అన్నారు. పేదలు, కార్మికులు, అణగారిన వర్గాల సమస్యలను తన సాహిత్యంలో ప్రతిబింబిస్తూ వారిలో ఆత్మవిశ్వాసం, హక్కులపై అవగాహన కల్పించిన మహనీయుడని కొనియాడారు. అన్నా భౌ సాఠే ఆశయాలను నేటి యువతకు చేరువ చేయాల్సిన అవసరం ఉందని, సమాజంలో వివక్షకు తావులేకుండా సమానత్వం, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అన్నా భౌ సాఠే ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ నిరంతరం కృషి చేస్తుందని చంద్రబన్ గణపతి తెలిపారు.

**ప్రజాప్రతినిధులకు ఘన సన్మానం**

ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ముఖ్య అతిథులను ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు చంద్రబన్ గణపతి ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దత్త హరి పటేల్, ఉప సర్పంచ్ రాందాస్ మూల, ఉప సర్పంచ్ వగమరే రాందాస్, ఉప సర్పంచ్ గణపత్, గోడపూర్ మాజీ సర్పంచ్ ఆనందరావు పటేల్, డిగంబర్ పటేల్, గ్రామ పంచాయతీ కార్యదర్శి కవిత, కుబీర్ ఏఎంసీ వైస్ చైర్మన్ షేక్ అహ్మద్, ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడు చంద్రబన్ గణపతి, గైక్వాడ్ గంగాధర్, నామత్కర్ దిగంబర్, మండల సీనియర్ ఎమ్మార్పీఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, అన్నా భౌ సాఠే అభిమానులు, నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉమామహేశ్వర స్వామి ఆలయంలో ప్రభుత్వ విప్ ప్రత్యేక పూజలు

- సంతాన వేణుగోపాల స్వామి దర్శించుకున్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.





**ఆగస్టు 31 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం మహా దేవపూర్ గ్రామంలోని శ్రీ ఉమామహేశ్వర స్వామి , శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ , ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య సోమవారం రోజున ఉదయం సతీ సమేతంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుల వేద మంత్రోచ్చారణల మధ్య స్వామివారికి ప్రత్యేక పూజలు , అభిషేకాలను నిర్వహించారు. భక్తి శ్రద్ధల తో స్వామివారిని దర్శించుకుని ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణంలో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్ని దివ్యానుభూతిని పొందారు. అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకి స్వామివారి తీర్థ ప్రసాదా లను అందజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా విప్ ఎమ్మెల్యే ఐలయ్య మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో , ఆయు రారోగ్యాలతో , అష్టైశ్వర్యా లతో జీవించాలని , నియోజకవర్గ ప్రజలపై స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. మహాదేవ పూర్ గ్రామంలోని ఈ పురాతన ఆలయాల అభివృద్ధి , భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ అర్చకులు , స్థానిక ప్రజాప్రతినిధులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు , గ్రామస్థులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన ఎస్ఐ లకు ఘనంగా వీడ్కోలు - ములుగు



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజావాణి):-** పోలీస్ కంట్రోల్ రూమ్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ సారమల్లు, ములుగు పీఎస్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ ఇమ్మాన్యుయేల్ పదవీ విరమణ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ సదానందం శాలువా కప్పి, జ్ఞాపికను బహూకరించి శుభాకాంక్షలు తెలిపారు. "పోలీస్ రిటైర్మెంట్ కేవలం వృత్తికే కానీ వ్యక్తిత్వానికి కాదు, ఏ సమస్య వచ్చినా తమను సంప్రదించవచ్చు" అని అన్నారు. అనంతరం ములుగు సీఐ సురేష్, ఆర్ఐ స్వామి, డీఎస్పీలు రవీందర్, కిషోర్ కుమార్ మాట్లాడుతూ 42 ఏళ్ల సుదీర్ఘ సర్వీస్ లో ఇద్దరు అధికారులు నక్సలిజం తీవ్రంగా ఉన్న రోజుల్లో ఎంతో కష్టపడి పనిచేశారని కొనియాడారు. పండగల్లో కూడా కుటుంబానికి దూరంగా విధులు నిర్వర్తించారని, శేష జీవితం కుటుంబంతో ఆయురారోగ్యాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు క్రాంతి కుమార్, ఆర్ఐ వెంకటనారాయణ, పదవీ విరమణ అధికారుల కుటుంబ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలు సమర్పించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి, వెంటనే పరిష్కరించాలి

- ప్రజావాణికి (70) ఫిర్యాదులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఆగస్టు31(ప్రజా వాణి)** సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం (70) ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చంద్రారెడ్డికి విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు సమర్పించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు ప్రాధాన్యతతో పరిశీలించి, వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా నిరంతరం



సమీక్షిస్తూ నిర్ణీత గడువులోగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో రెవెన్యూ శాఖకు 47,



ఇతర శాఖలకు 23, మొత్తం 70 దరఖాస్తులు అందాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి శారద, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాగిరి భూముల్లో అక్రమ నిర్మాణాల తొలగింపుకు నడుం బిగించిన షాబాద్ రెవిన్యూ యంత్రాంగం....



**రంగారెడ్డి జిల్లా బ్యూరో. సెప్టెంబర్ 1. ప్రజావాణి.** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల పరిధిలోని సర్వే నెంబర్ 1 నుండి 30 వరకు జాగిరి భూముల్లో అక్రమ అనుమతులు లేకుండా అక్రమ కట్టడాలను తొలగించాలని షాబాద్ రెవెన్యూ యంత్రాంగం నడుంబిగించింది. ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు జాగిరి భూములకు సంబంధించిన షాబాద్ రెవెన్యూ ఇన్స్పెక్టర్ కాజా ఆ భూములకు సంబంధించిన వాటికి ఎటువంటి అనుమతులు లేవని జాగిరి భూముల్లో కట్టడాలను నిర్మిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సోమవారం స్పష్టం చేశారు. దీనికి సంబంధించిన గత వారం రోజుల క్రితం షాబాద్ మండల పెద్దవీడు గ్రామ రైతులు చేవెళ్ల ఆర్డీవో కార్యాలయంలో భాగంగా నేరుగా వెళ్లి ఆర్డీవోకు ఫిర్యాదు చేశారు సామాన్య ప్రజలకు బలవంతులకు చట్టాలు వేరుగా ఉంటాయా అంటూ కూడా ప్రశ్నించారు. అనుమతుల్లేని నిర్మాణాలను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో పూర్తిగా వివరణ చేపట్టారు. జాగిరి భూములేనని పూర్తిగా తేల్చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు షాబాద్ తాసిల్దార్ మహమ్మద్ అన్వర్ రంగారెడ్డి జిల్లా ప్రజావాణి బ్యూరోతో మాట్లాడుతూ అక్రమ నిర్మాణాలకు ఎటువంటి అనుమతులు లేవని కూడా ఆయన స్పష్టం చేశారు.

# డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల గృహప్రవేశాలు

- కెసిఆర్ కేటీఆర్ పైళ్ల శేఖర్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం.
- గృహ ప్రవేశదారులకు శుభాకా ంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు.

**ఆగస్టు 31 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొని ప్రతి ఒక్క కుటుంబానికి సొంత ఇల్లు నిర్మించి ఇవ్వాలనే దృఢ సంకల్పంతో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచన కృషి తో భువనగిరి మాజీ శాసన సభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో 444 గృహాలను నిర్మించి నిజమైన లబ్ధిదారులను లాటరీ పద్ధతిలో కేటాయించి పట్టాలను అందజేయడం జరిగింది. కానీ ఎలక్షన్ కోడ్ కారణంగా 10 శాతం పనులను చేయలేక పోవడం అనంతరం జరిగిన ఎన్నికలలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారాన్ని కోల్పోయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బిఆర్ఎస్ పార్టీ



లబ్ధిదారుల పక్షాన అనేక మార్లు పోరాటాలు చేసిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి విడత అని చెప్పి కొంతమందిని సోమవారం రోజు గృహ ప్రవేశాలు చేయించడం జరిగింది. గృహప్రవేశాలు చేసిన లబ్ధిదారులు , బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి సోమవారం రోజు కెసిఆర్ , కేటీఆర్ , పైళ్ల శేఖర్ రెడ్డిల ఫ్లెక్సీలకి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భువనగిరి మండల పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.



# మద్దూరు మండలస్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడ ఎంపికలు

● మద్దూరు మండల ఏం ఈ ఓ వరదరాంజు



మద్దూరు మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో 2026 సెప్టెంబర్ 2 మరియు 3 తేదీలలో మండలస్థాయి యు/14 మరియు యు/17 క్రీడల ఎంపికలు నిర్వహించనున్నట్లు మండల విద్యాశాఖాధికారి వరదరాజులు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 2వ తేదీన బాలికలకు, సెప్టెంబర్ 3వ తేదీన బాలురకు క్రింది క్రీడా విభాగాలలో మండలస్థాయి ఎంపికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఖో-ఖో కబడ్డీ వాలీబాల్ మండలస్థాయి ఎంపికల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచిన క్రీడాకారులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. కావున సంబంధిత పాఠశాలల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని, తమ ప్రతిభను చాటుకోవాలని కోరారు. పూర్తి వివరాల కోసం సంప్రదించవలసిన వారు: మహమ్మద్ ఇంతియాజ్ హుస్సేన్ మండల ఎస్ జి ఎఫ్ కార్యదర్శి, మద్దూరు 9989132656 గమనిక: క్రీడల ఎంపికలకు హాజరయ్యే ప్రతి విద్యార్థి ఎస్ జి ఎఫ్ ఎంట్రీ ఫారంను తప్పనిసరిగా తమ వెంట తీసుకురావాలి అలాగే 14 సంవత్సరాల విభాగం వారు01.01.2013 లోపు 17 సంవత్సరముల విభాగంలో01.01.2010 లోపు జన్మించిన వారై ఉండాలన్నారు.

# విద్యుత్ షాక్ తో రూ.60 వేల విలువైన గేదె మృతి



**చిలిపిచేడ్, ఆగస్టు 31: ప్రజావాణి** :చిలిపిచేడ్ మండల కేంద్రానికి చెందిన గొట్టం మనయ్యకు చెందిన గేదె సోమవారం ఉదయం విద్యుత్ షాక్ తో మృతి చెందింది. చిలిపిచేడ్ గ్రామంలోని మోతుకుల శివారులోని పొలాల్లో మేత మేస్తున్న గేదె, సాయిరామ్ అనే రైతు పొలంలో ఏర్పాటు చేసిన ట్రాన్స్ ఫార్మర్ తీగకు తాకడంతో అక్కడికక్కడే మృత్యువాత పడింది. రూ. 60 వేల విలువైన గేదె ఒక్కసారిగా మృతి చెందడంతో మనయ్య కుటుంబంలో విషాదం నెలకొంది. తన జీవనాధారంగా ఉన్న గేదెను కోల్పోవడంతో కుటుంబ పోషణ భారంగా మారిందని బోరున విలపించారు. ప్రభుత్వం స్పందించి తనను ఆదుకోవాలని, ఆర్థిక సాయం అందించాలని వేడుకున్నారు. సమాచారం అందుకున్న ఆర్.ఐ శ్రీహరి, పశువైద్య సిబ్బంది శంకర్ సంఘటనా స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు. నిబంధనల ప్రకారం బాధితుడికి ఆర్థిక సాయం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# "ప్రజా వాణికి" ముచ్చటగా మూడు దరఖాస్తులు





**మద్దూరు ఆగస్టు 31, ప్రజా వాణి** మద్దూరు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా వాణిలో ముచ్చట మూడు దరఖాస్తులు వచ్చినట్లు ఎంపిడిఓ రామ్ మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సంబంధించిన రెండు దరఖాస్తులు, ఇరిగేషన్ కు సంబంధించి ఒక దరఖాస్తు వచ్చినట్లు తెలిపారు. సమావేశంలో ఎంపీఓ వెంకటేశ్వర్లు, ఏ పి ఓ మంజుల, వైద్యాధికారి రజిత, అంగన్వాడి సూపర్వైజర్ దేబోరరాణి, ఏ ఎస్ఐ తిరుమల రాజు, ఎ ఈ ఓ అనూష,పాల్గొనగా తహసీల్దార్ రహీమ్, ఏ ఓ రామకృష్ణ, గైరాజర్ అయ్యారు.

# ఉత్తమ్ దంపతులపై అభిమానం.. విద్యుత్ కాంతుల్లో ముఖచిత్రాలు!




**రాయినిగూడెం, ఆగస్టు 31 (ప్రజావాణి):** ముత్యాలమ్మ బోనాల పండుగ సందర్భంగా రాయినిగూడెం గ్రామ సర్పంచ్, సూర్యాపేట జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు గుండు రామాంజి గౌడ్ తన నాయకులపై ఉన్న అభిమానాన్ని వినూత్న రీతిలో చాటుకున్నారు. పండుగ సందర్భంగా తన ఇంటి ముందు సివిల్ సప్లైస్, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే, వెస్ట్ మిషన్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ పద్మావతి రెడ్డి దంపతుల ముఖచిత్రాలతో పాటు హస్తం పార్టీ గుర్తులను విద్యుత్ కాంతులతో ఏర్పాటు చేశారు. పండుగ వాతావరణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఈ విద్యుత్ అలంకరణలు స్థానికులను, గ్రామానికి వచ్చిన భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఉత్తమ్ దంపతులపై గుండు రామాంజి గౌడ్ చూపించిన అభిమానం, నాయకత్వానికి ఇస్తున్న ప్రాధాన్యతకు ఈ అలంకరణ ప్రతీకగా నిలిచిందని పలువురు ఆసక్తిగా చర్చించుకున్నారు. ముత్యాలమ్మ బోనాల వేడుకల సందడి మధ్య ఈ విద్యుత్ కాంతుల అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# షాబాద్ మండల ప్రజావాణిలో ఐదు దరఖాస్తుల స్వీకరణ....

**రంగారెడ్డి జిల్లా బ్యూరో. సెప్టెంబర్ 1 ప్రజావాణి.** రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం అభివృద్ధి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మండల ప్రజల నుండి ఐదు దరఖాస్తులు స్వీకరించినట్లు మండల అభివృద్ధి అధికారి అపర్ణ. ఒక ప్రకటన లో తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన ప్రజల నుండి తమ సమస్యలపై అధికారులకు దరఖాస్తులు అందజేశారు. రెవెన్యూ శాఖకు సంబంధించినవి నాలుగు. పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన 1. మొత్తం ఐదు దరఖాస్తులు అందాయని అధికారులు తెలిపారు. ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించి చర్యలు తీసుకోవాలని మండల అభివృద్ధి అధికారి అపర్ణ అధికారులను ఆదేశించారు . ఈ కార్యక్రమంలో షాబాద్ డిప్యూటీ తహసిల్దార్ మండల వ్యవసాయ అధికారి ఇరిగేషన్ విద్య వైద్య అధికారులు. ఏఈ హౌసింగ్. ఏఈ ఓలు. బీసీ ఎస్సీ సంక్షేమ శాఖ అధికారులు. ఏవో లు హౌసింగ్. ఐసిడిఎస్ సూపర్వైజర్లు. మండల అభివృద్ధి కార్యాలయ సిబ్బంది కంప్యూటర్ ఆపరేటర్లు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# శాశ్వత బస్ స్టాండును ప్రారంభించిన ప్రభుత్వ విప్...

- వంగపల్లి ప్రజల చిరకాల కోరికను నెరవేర్చిన ఆలేరు ఎమ్మెల్యే.
- స్వయంగా బస్సును నడిపిన బీర్ల అయిలయ్య.





**ఆగస్టు 31 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామ ప్రజల చిరకాల కోరికను నెరవేరుస్తూ గ్రామంలో శాశ్వత బస్ స్టాండును సోమవారం రోజు ప్రభుత్వ విప్ , ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ప్రారంభించారు. ప్రజలకు ప్రయాణ సౌకర్యం మరింత మెరుగు పడేలా బస్ స్టాప్ పాయింట్‌ను ఏర్పాటు చేసి , బస్సు సర్వీసును ప్రారంభించారు. వంగపల్లి గ్రామానికి పర్మినెంట్ బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరగా , వారి విజ్ఞప్తిని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య సంబంధిత అధికారుల దృష్టికి తీసు కెళ్లారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సహకారంతో వంగ పల్లి గ్రామంలో పర్మినెంట్ బస్ స్టాప్ పాయింట్ ఏర్పాటు చేసి స్వయంగా బస్సు నడిపారు. ఈ సందర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ ప్రజల అవసరాలు , సమస్యలను పరిష్కరించడమే ప్రజా ప్రతినిధిగా తన ప్రధాన బాధ్యత అని అన్నారు. వంగపల్లి గ్రామ ప్రజలు చాలా కాలంగా కోరుతున్న బస్ స్టాప్‌ను ఏర్పాటు చేయడం ఎంతో సంతోషం గా ఉందన్నారు. ఇకపై గ్రామ ప్రజలు బస్సుల కోసం ప్రధాన రహ దారులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా , గ్రామంలోనే బస్సు ఎక్కే అవకాశం కల్పించినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తోందని పేర్కొన్నారు. విద్యార్థులు , ఉద్యోగులు , మహిళలు , వృద్ధులు , రైతులు , వ్యాపారులు తదితరులకు ఈ బస్ స్టాప్ ఎంతో ఉపయోగ కరంగా ఉంటుందని అన్నారు. వంగపల్లి ప్రజల కోరిక మేరకు బస్ సర్వీసును ఏర్పాటు చేసి, వారి కోరికను నెర వేర్చినందుకు గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. బస్ స్టాప్ ఏర్పాటు కావడంతో వంగపల్లి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకి , రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో ఎమ్మెల్యే చొరవను గ్రామస్తులు అభి నందించారు. ప్రజల అవసరాలకు అనుగుణం గా ఆలేరు నియోజకవర్గం లో రవాణా సౌకర్యాల విస్తరణకు నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు.

# "ప్రగతి బాటలో కేసముద్రం... అభివృద్ధి దిశగా పరుగులు!"

- ఒకే వేదికపై మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు!
- రూ.1.90 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ సబ్‌స్టేషన్ ప్రారంభం.
- మున్సిపల్, ఇనుగుర్తి, దంతాలపల్లి, సిరోలు తహసీల్దార్ కార్యాలయ భవనాలకు శంకుస్థాపన.
- నారాయణపురం రైతుల దశాబ్దాల నిరీక్షణకు తెర.. చేతికి అందిన భూమి పట్టాలు.









**కేసముద్రం, ఆగష్టు 31,ప్రజావాణి.** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రం శనివారం నాడు సరికొత్త ప్రగతి కాంతులతో మెరిసిపోయింది. ఒకే రోజున కోట్లాది రూపాయల విలువైన ప్రజా ఉపయోగకరమైన భవనాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలతో ఈ ప్రాంతంలో పండుగ వాతావరణం సంతరించుకుంది. రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములవుతున్న మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు భారీ సంఖ్యలో తరలిరావడంతో ఈ ప్రగతి వేదిక స్థానిక ప్రజల్లో సరికొత్త భరోసాను నింపింది. ఈ మహా ప్రగతి పండుగకు సంబంధించిన సమగ్ర కథనం:

నాణ్యమైన విద్యుత్ సరఫరాకు శ్రీకారం!

కేసముద్రం చుట్టుపక్కల ప్రాంతాల రైతాంగానికి, ప్రజలకు లో-వోల్టేజీ సమస్యల నుండి శాశ్వత విముక్తి కల్పిస్తూ రూ. 1 కోటి 90 లక్షల భారీ వ్యయంతో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉప కేంద్రాన్ని (సబ్‌స్టేషన్) మంత్రులు అధికారికంగా ప్రారంభించి, జాతికి అంకితం చేశారు. కేవలం భవనాన్ని ప్రారంభించడమే కాకుండా, పర్యావరణ పరిరక్షణకు తాము కట్టుబడి ఉన్నామని చాటుతూ.. సబ్‌స్టేషన్ ప్రాంగణంలో మంత్రులు, అధికారులు కలిసి మొక్కలు నాటి నీరు పోశారు.

ఇంటి ముంగిటకే పాలన.. నూతన భవన నిర్మాణాల జోరు.!

ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేస్తూ, పారదర్శకమైన పాలన అందించడమే ధ్యేయంగా పలు ప్రభుత్వ భవనాల నిర్మాణానికి మంత్రులు శంకుస్థాపనలు చేశారు. రూపాంతరం చెందుతున్న కేసముద్రం ప్రగతికి ప్రతీకగా నిలిచే మున్సిపల్ కార్యాలయ నూతన భవనానికి భూమి పూజ చేశారు. ప్రజల దశాబ్దాల కోరికను మన్నిస్తూ నూతనంగా ఏర్పాటైన ఇనుగుర్తి, దంతాలపల్లి, సిరోలు మండలాల తహసీల్దార్ కార్యాలయాల నూతన భవన నిర్మాణాలకు సంబంధించిన శిలాఫలకాలను మంత్రులు ఆవిష్కరించారు. ఈ కార్పొరేట్ తరహా భవనాలు అందుబాటులోకి వస్తే గ్రామీణ ప్రజలకు పాలనా పరమైన కష్టాలు తీరనున్నాయి.

నారాయణపురం రైతన్నల కళ్లల్లో ఆనంద బాష్పాలు!

ఈ మొత్తం ఉత్సవంలో మానవీయమైన, అత్యంత కీలకమైన ఘట్టం నారాయణపురం గ్రామ రైతుల జీవితాల్లో వెలుగులు నింపడం. ఎన్నో దశాబ్దాలుగా, తరతరాలుగా సాగు చేసుకుంటున్నా హక్కు పత్రాలు లేక అవస్థలు పడుతున్న నారాయణపురం రైతులకు మంత్రుల హస్తాల మీదుగా భూమి పట్టాలను పంపిణీ చేశారు. మా దశాబ్దాల కల ఇన్నాళ్లకు నెరవేరింది.. మా భూమికి మేమే యజమానులమయ్యాం అంటూ రైతన్నలు ఆనంద బాష్పాలతో ప్రభుత్వానికి, నాయకులకు కృతజ్ఞతలు తెలపడం అక్కడి వారిని కదిలించింది.

ఒకే వేదికపై ప్రజాప్రతినిధుల.

కేసముద్రం చారిత్రాత్మక ప్రగతి సభకు రాష్ట్ర స్థాయి మంత్రులతో పాటు ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ప్రధాన ప్రజాప్రతినిధులంతా ఏకతాటిపైకి వచ్చారు. రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) ముఖ్య అతిథులుగా హాజరై పనులను ప్రారంభించారు. వారితో పాటు ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, స్థానిక ఎమ్మెల్యేలు డాక్టర్ భూక్య మురళి నాయక్, కె.ఆర్. నాగరాజు, గండ్ర సత్యనారాయణ, మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్,ఎస్. పి. శబరీష్, మున్సిపల్ చైర్మన్ బానోతు సునీతతో, వైస్ చైర్మన్ అల్లం రమ,మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వెన్నం శ్రీకాంత్ రెడ్డి, ఉన్నతాధికారులు మరియు వేలాదిగా తరలివచ్చిన ప్రజలు, విజయవంతం చేశారు.

# రూ.50 లక్షలతో కంపోస్టింగ్ షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన

- పారిశుద్ధ్య కార్మికులను ప్రోత్సహించాలి.. అభివృద్ధిపై కౌన్సిలర్లు దృష్టి సారించాలి
- రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు





**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 31 :** పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, ముఖ్యంగా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు అన్నారు.

పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని, రూ. 50 లక్షల నిధులతో పెద్దపల్లి మండలం రాఘవాపూర్ గ్రామ సమీపంలోని డంపింగ్ యార్డు వద్ద నూతనంగా నిర్మించనున్న డి.ఆర్.సి.సి. (డ్రై రిసోర్స్ కలెక్షన్ సెంటర్) మరియు కంపోస్టింగ్ షెడ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు దుస్తులు పంపిణీ చేశారు. వన మహోత్సవంలో భాగంగా మొక్కలను కూడా పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా జరిగిన మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న విజయరమణారావు, పట్టణ అభివృద్ధికి సంబంధించి అధికారులు, కౌన్సిలర్లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాఘవాపూర్ గ్రామంలోని డంపింగ్ యార్డు వద్ద రాష్ట్ర ఆర్థిక సంఘం (ఎస్ఎఫ్‌సీ) నిధుల ద్వారా రూ. 50 లక్షలతో డి.ఆర్.సి.సి. మరియు కంపోస్టింగ్ షెడ్ నిర్మాణానికి టెండర్ ప్రక్రియ పూర్తయిందని తెలిపారు. సోమవారం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని, రాబోయే ఆరు నెలల్లో నిర్మాణ పనులు పూర్తయ్యేలా మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్మన్ ప్రత్యేక చొరవ తీసుకోవాలని సూచించారు.

పేదల సొంతింటి కలను సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో ఇంటికి రూ. 5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తూ ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఈ పథకంలో భాగంగా పెద్దపల్లి పట్టణంలో ఇప్పటికే నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించామని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఇందిరమ్మ ఇళ్ల రెండో విడత మంజూరు ప్రక్రియ చేపడతామని, అర్హులైన లబ్ధిదారులకు ఇళ్లు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

పెద్దపల్లి పట్టణంలో ఇప్పటికే అనేక అభివృద్ధి పనులు పూర్తయ్యాయని తెలిపారు. ప్రజల సహకారంతో జెండా చౌరస్తా నుంచి మసీదు చౌరస్తా వరకు చేపడుతున్న రోడ్డు విస్తరణ పనులను దసరా నాటికి పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. అభివృద్ధి కార్యక్రమాల కోసం పట్టణ ప్రజలు పూర్తి స్థాయిలో సహకరించాలని కోరారు. పట్టణ అభివృద్ధి విషయంలో కౌన్సిలర్లు అందరూ రాజకీయాలకు అతీతంగా ఆలోచించి అభివృద్ధి వైపు దృష్టి సారించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్య సేవలు అందించడంలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర కీలకమని, వారిని ప్రోత్సహిస్తూ అవసరమైన సదుపాయాలు కల్పించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, కౌన్సిలర్లు, సంబంధిత అధికారులు, మున్సిపల్ సిబ్బంది, ఆర్పీలు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

మంగళవారం, సెప్టెంబర్ 01, 2026

ప్రజావాణి
తెలుగు డైలీ



# ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు లో విఫలం అయినందున 2 నుండి నిరసన

● ఎం ఎల్ ఏ పద్మారావు గౌడ్

**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా 31 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** హామీల అమలులో ప్రభుత్వ నిర్లక్షం నిరసనగా రెండో తేది నుంచి ఆందోళన కార్యక్రమాలు పద్మారావు గౌడ్ వెల్లడి సికింద్రాబాద్ ప్రభుత్వం వివిధ హామీలను ప్రకటించి అమలు చేయనందుకు నిరసనగా సెప్టెంబరు రెండో తేదీ నుంచి సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలో వివిధ ఆందోళనా కార్యక్రమాలు చేపట్టాలని నిర్ణయించామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ వెల్లడించారు. సితఫలమండీ లోని ఎం.ఎల్.ఏ. క్యాంపు కార్యాలయంలో నియజకవర్గ నేతలు, తాజా మాజీ కార్పోరేటర్ల అత్యవసర సమావేశం సోమవారం జరిగింది. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రశీ లో కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనను పుర్తి చేసుకుశీటున్నప్పటికీ వివిధ హామీలు నెరవేరలేదని విమర్శించారు. బీ.ఆర్.ఎస్. పార్టీ నాయకత్వం నిర్ణయం మేరకు సెప్టెంబరు రెండో తేది నుంచి 7



తేది వరకు వివిధ ఆందోళన కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ నాయకులు చేసిన 420 హామీలు, వివిధ గ్యారెంటీల అమలులో వైఫల్యం పై సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని పాత ఐదు మున్సిపల్ డివిజన్ల లో అడ్డగుట్ట, మెట్టుగుడా, తార్నాక, సితఫలమండీ, బౌద్ధనగర్ రెండో తేదిన నిరసన ప్రదర్శన, బాకీ కార్డులు పంపిణీ, 420 హామీల ఫ్లెక్షి ప్రదర్శన నిర్వహిస్తామని పద్మారావు గౌడ్ తెలిపారు. సెప్టెంబరు నాలుగో తేదిన వృద్దులు, వికలాంగులు, మ, మహిళలతో సదస్సును నిర్వహిస్తామని తెలిపారు. మహిళలకు రూ. 2500, కెసిఆర్ కిట్, కళ్యాణ లక్ష్మి/శాది ముబారక్ తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీ లు ఇవ్వనందుకు నిరసనగా అన్ని కేంద్రాల్లో వంటా వార్పు నిర్వహిస్తామని తెలిపారు. ఫీ జ్ రీ ఎంబర్స్మెంట్ , జాబ్ క్యాలెండరు, యూత్ డిక్లరేషన్ హామీలు నెరవేర్చనందుకు సెప్టెంబరు 5 వ తేదిన ర్యాలీలు, ఆటోల సమస్యల పరిష్కారానికి నిరసనగా 6వ తేదిన ఆటోల ర్యాలీలు, వివిధ హామీల అమలు పై వత్తిడి తెచ్చేలా 7 వ తేదిన ప్రజా వాణిలో వినతి పత్రాల సమర్పణ లో తమ పార్టీ నేతలు పాల్గొంటారని తెలిపారు. సికింద్రాబాద్ నియోజకవర్గంలో ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలనీ పద్మారావు గౌడ్ తమ పార్టీ నేతలు, శ్రేణులకు పిలుపునిచ్చారు. సమావేశంలో తాజా మాజీ కార్పొరేటర్లు సామల హేమ, కంది శైలజ, లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, రాసురి సునీత లతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ప్రజల సమస్యలు వినేదెవరు?

● సమస్యలు చెప్పేందుకు వచ్చిన ప్రజలు.. ఫోన్లలో బిజీగాఎ అధికారులు
● తానూర్ ప్రజావాణిపై ప్రజల ఆగ్రహం.. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ

**నిర్మల్ జిల్లా ప్రజావాణి బ్యూరో,తానూర్, ఆగస్టు 31:-** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకొని వాటికి పరిష్కారం చూపించేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం తానూర్ మండల కేంద్రంలో ఆశించిన స్థాయిలో సాగలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా ఆదేశాల మేరకు ప్రతి మండల కార్యాలయంలో ఎంపీడీవో ఆధ్వర్యంలో ప్రజావాణి నిర్వహించాల్సి ఉండగా.. తానూర్‌లో ప్రజలు తమ సమస్యలు చెప్పుకునేందుకు వచ్చిన సమయంలో అధికారులు వాటిపై దృష్టి పెట్టకుండా ఫోన్లలో నిమగ్నమై ఉన్న



దృశ్యాలు కనిపించాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రజల సమస్యలను ఓపికగా విని, వాటిని సంబంధిత శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడం ప్రజావాణి ప్రధాన ఉద్దేశం. అయితే ప్రజలు తమ సమస్యలతో కార్యాలయానికి వచ్చిన సమయంలోనే అధికారులు ఫోన్లలో బిజీగా ఉండటం పట్ల పలువురు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజల కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలోనే ప్రజల సమస్యలను పట్టించుకోకపోతే ప్రజావాణి నిర్వహణ వల్ల ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు. జిల్లా స్థాయిలో ప్రతి సోమవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, భైంసా డివిజన్ పరిధిలో సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్ సమక్షంలో ప్రజావాణి నిర్వహిస్తున్న నేపథ్యంలో.. మండల స్థాయిలోనూ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అధికారుల తీరుపై కలెక్టర్ దృష్టి సారించాలి

తానూర్ మండల ప్రజావాణిలో చోటుచేసుకున్న ఈ పరిస్థితిపై జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీర సంకేత్ కుమార్ ప్రత్యేకంగా దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజావాణి కార్యక్రమం ఉద్దేశాన్ని నీరుగార్చే విధంగా అధికారులు వ్యవహరిస్తే బాధ్యత వహించేలా చర్యలు తీసుకోవాలని, ఇకపై ప్రజల సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా క్షేత్రస్థాయిలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించేలా ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు ఇంగ్లీష్--తెలుగు ద్విభాషా బోధనాత్మక నిఘంటువులు, ఉపాధ్యాయ వనరుల పుస్తకాల పంపిణీ

**పెద్దవంగర ఆగస్టు 31 ప్రజావాణి.** గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో ఆంగ్ల భాషపై ఆసక్తిని పెంపొందించి, వారి పదసంపద మరియు భాషా నైపుణ్యాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో హార్నేబీ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నిధులతో రూపొందించబడిన ఇంగ్లీష్--తెలుగు ద్విభాషా బోధనాత్మక నిఘంటువులను ఎంపీపీ ఎస్ పెద్దవంగర క్రాస్ రోడ్ మరియు ఎంపీపీ ఎస్ కొరిపల్లి పాఠశాలలకు పంపిణీ చేశారు. అదేవిధంగా, ఆంగ్ల బోధనను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు ఆంగ్లం బోధించే ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా రూపొందించిన టీచర్ రిసోర్స్ బుక్స్ (ఉపాధ్యాయ వనరుల పుస్తకాలు)ను కూడా అందజేశారు. ఎంపీపీ ఎస్ పెద్దవంగర క్రాస్ రోడ్ పాఠశాలకు పెద్దవంగర మండల విద్యాధికారి శ్రీ బి. శ్రీనివాస్ చేతుల మీదుగా, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ బి. సత్యనారాయణ సమక్షంలో నిఘంటువులు మరియు ఉపాధ్యాయ వనరుల పుస్తకాలను అందజేశారు.అదేవిధంగా ఎంపీ పీ ఎస్ కొరిపల్లి పాఠశాలకు జెడ్పిహెచ్ఎస్ పెద్దవంగర ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీ రాజలింగం, సీనియర్ ఉపాధ్యాయులు శ్రీ కె. సదయ్య చేతుల మీదుగా, ఎంపీపీ ఎస్ కొరిపల్లి ప్రధానోపాధ్యాయులు శ్రీ హరికృష్ణ సమక్షంలో నిఘంటువులు మరియు ఆంగ్లం బోధించే ఉపాధ్యాయులకు టీచర్ రిసోర్స్ బుక్స్ పంపిణీ చేశారు. ఏ ఎస్ హొరన్ బై డిక్షనరీ రీసెర్చ్ అవార్డు కింద హొరన్ బై ఎడ్యుకేషనల్ ట్రస్ట్ నిధులతో చేపట్టిన డెవలపింగ్ ఏ



పైలెట్ ఇంగ్లీష్ --తెలుగు బైలింగ్వ పేడగోగిక్ డిక్షనరీ రిసోర్స్ అండ్ టీచర్ రిసోర్స్ బుక్ ఫర్ లో -రిసోర్స్ టిఎస్ఎల్ కాంటాక్స్ట్ అనే పరిశోధన ప్రాజెక్టులో భాగంగా ఈ నిఘంటువులు, ఉపాధ్యాయ వనరుల పుస్తకాలు రూపొందించబడ్డాయి. ఈ పరిశోధన ప్రాజెక్టుకు డా. ఆర్. వెన్నెల, అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ ఇంగ్లీష్, నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరంగల్ ప్రధాన పరిశోధకురాలిగా వ్యవహరించారు.ఈ పరిశోధనలో భాగంగా రూపొందించబడిన విద్యా వనరులను విద్యార్థులు మరియు ఉపాధ్యాయులకు చేరువ చేసేందుకు జెడ్పిహెచ్ఎస్ పెద్దవంగర ఆంగ్ల ఉపాధ్యాయులు ఎం.డి. తఖీ పాషా మరియు ఎస్. అంజయ్య చొరవ తీసుకుని ఆయా ప్రాథమిక పాఠశాలలకు అందజేశారు.ఈ సందర్భంగా ఎం.డి. తఖీ పాషా, ఎస్. అంజయ్య మాట్లాడుతూ, ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులకు నిఘంటువు వినియోగాన్ని అలవాటు చేయడం ద్వారా ఆంగ్ల పదసంపద, ఉచ్చారణ, పదాల అర్థాలు, సరైన పదప్రయోగం, పఠనం,రచన మరియు మాట్లాడే నైపుణ్యాలను మెరుగుపరచుకోవచ్చని తెలిపారు. అలాగే టీచర్ రిసోర్స్ బుక్ ఆంగ్లం బోధించే ఉపాధ్యాయులకు తరగతి గది బోధనను మరింత ప్రణాళికాబద్ధంగా, విద్యార్థి కేంద్రితంగా మరియు ప్రభావవంతంగా నిర్వహించేందుకు ఉపయోగపడతా యని పేర్కొన్నారు.ఈ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి బి. శ్రీనివాస్, జెడ్పిహెచ్ఎస్ పెద్దవంగర ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీ రాజలింగం, సీనియర్ ఉపాధ్యాయులు శ్రీ కె. సదయ్య, ఎంపీపీ ఎస్ పెద్దవంగర క్రాస్ రోడ్ ప్రధానోపాధ్యాయులు బి. సత్యనారాయణ, ఎంపీపీ ఎస్ కొరిపల్లి ప్రధానోపాధ్యాయులు హరికృష్ణ అభినందించారు. ఇటువంటి వినూత్న విద్యా వనరులు గ్రామీణ విద్యార్థుల్లో ఆంగ్ల భాషపై ఆసక్తి, ఆత్మవిశ్వాసం, పదసంపద మరియు భాషా సామర్థ్యాన్ని పెంపొందించడానికి దోహదపడతాయని పేర్కొన్నారు.

# 120 ఇండ్ల సామూహిక గృహప్రవేశాలు...

● ప్రజల సొంతింటి కల సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం.
● భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.

**ఆగస్టు 31 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని సింగన్నగూడెం వద్ద నిర్మించిన 444 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో పనులు పూర్తి చేసుకుని ఉన్న 120 ఇళ్లను భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి లబ్ధి దారులతో కలసి సామూ హిక గృహ ప్రవేశాల కార్యక్రమాన్ని సోమవారం రోజు ప్రారంభించి , లబ్ధి దారులతో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం నూతన గృహాల్లోకి ఎమ్మెల్యే గృహ ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో పేద ప్రజలను సంవత్సరాల తరబడి ఎదురుచూపులకు పరి మితం చేసిందని ఎమ్మెల్యే విమర్శించారు. ఇళ్ల నిర్మాణం చేపట్టినా వాటిని పూర్తి చేసి అర్హులైన లబ్ధి దారులకు అందించడంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఆచరణలో అమలు చేయకుండా కేవలం ప్రచారానికే పరిమితం చేసిందని



విమర్శించారు.

ప్రజా ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత పెండింగ్‌లో ఉన్న ఇళ్లను పూర్తి చేసి అర్హులైన లబ్ధి దారులకు అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే 3,500 ఇళ్లను మంజూరు చేశాం , 1600 ఇళ్లని పూర్తి చేసాం , కొత్తగా మరో 2,000 ఇళ్లను కేటా యిస్తున్నమన్నారు. ప్రజల సమస్యలు మాకు తెలుసు..అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటాం. సాగునీరు , తాగునీటి కాలువల పను లను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసు కొస్తాం. రూ.1,500 కోట్లతో భువనగిరి నియోజక వర్గంలో వివిధ అభివృద్ధి పనులు కొనసాగు తున్నాయి. పార్టీ ఏదైనా పర్వాలేదు.. ప్రజలందరూ మాకు సమానమే. రాజ కీయాలకు అతీతంగా అభివృద్ధి , సంక్షేమమే మా లక్ష్యం. గత ప్రభుత్వ హయాంలో కాగితాలకే పరిమితమైన అభివృద్ధికి భిన్నంగా , ప్రజా ప్రభుత్వం



అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల కళ్లముందే అభివృద్ధి పనులు జరుగు తున్నాయని ఎమ్మెల్యే కుంభం అనిల్ అన్నారు. ఆఖరి మెట్టు ఎక్కితేనే విజయం. ప్రారంభించిన ప్రతి అభివృద్ధి పనిని పూర్తి చేసి ప్రజలకు అందు బాటులోకి తీసుకురావడ మే మా లక్ష్యం. పేదల సంక్షేమం , నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడేది లేదని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి , అడిషనల్ కలెక్టర్ భాస్కర రావు , జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేస్ చిస్తి , హౌసింగ్ పీడీ చంద్రకళ , మున్సిపల్ కమిషనర్ చంద్రప్రకాష్ రెడ్డి , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు , మున్సిపల్ కౌన్సిలర్లు , కో-ఆప్షన్ సభ్యులు , అధికారులు , ఇతర ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# ఖానాపూర్ లో నానో ఎరువుల వినియోగంపై మెథడ్ డెమోన్ ట్రేషన్ పద్ధతి ప్రదర్శన



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 31, ప్రజావాణి:**మంథని మండలం, ఖానాపూర్ గ్రామంలో రైతులకు నానో ఎరువుల వినియోగం, ప్రయోజనాలపై అవగాహన కల్పించేందుకు ఖానాపూర్ గ్రామంలో మెథడ్ డెమోన్ ట్రేషన్ పద్ధతి ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి డా. నవ్య మాట్లాడుతూ నానో ఎరువులను సరైన మోతాదులో,పంట దశకు అనుగుణంగా వినియోగించడం ద్వారా మొక్కలకు అవసరమైన పోషకాలు సమర్థవంతంగా అందుతాయని తెలిపారు.నానో ఎరువుల వినియోగంతో ఎరువుల వినియోగ సామర్థ్యం పెరగడంతో పాటు,సాగు ఖర్చులను తగ్గించుకునే అవకాశం ఉందని వివరించారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచనల మేరకు నానో ఎరువులను వినియోగించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు పాల్గొని నానో ఎరువుల వినియోగ విధానం, పంటలకు కలిగే ప్రయోజనాలపై అవగాహన పొందారు.

# 31 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్ల లైసెన్సుల రద్దు అన్యాయం:

● దాసరి ఉష



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి , ఆగస్టు 31:** పెద్దపల్లి జిల్లాలో 31 మంది లైసెన్స్‌డ్ సర్వేయర్ల లైసెన్సులను రద్దు చేయడాన్ని బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో ఎక్కడా లేని విధంగా పెద్దపల్లి జిల్లాలోనే అత్యధిక సంఖ్యలో సర్వేయర్ల లైసెన్సులు రద్దు చేయడం అన్యాయమని ఆమె ఆరోపించారు.లైసెన్సుల రద్దు కారణంగా ఉపాధి కోల్పోయిన సర్వేయర్లకు దాసరి ఉష సంఘీభావం ప్రకటించారు. ప్రభుత్వ నిర్ణయంపై తెలంగాణ లైసెన్స్‌డ్ సర్వేయర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.రద్దు చేసిన లైసెన్సుల విషయం లో ప్రభుత్వం పునరాలోచించి బాధిత సర్వేయర్లకు న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేశారు. సర్వేయర్ల ఉపాధి అవకాశాలను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో లైసెన్స్‌డ్ సర్వేయర్ల సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు అరవింద్, రాష్ట్ర సలహాదారు గోవర్ధన్, జిల్లా నాయకులు తిరుపతి, సురేష్, గోపి, అభిలాష్‌తో పాటు రాష్ట్రంలోని వివిధ జిల్లాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# సీతారామపురంలో..ముత్యాలమ్మ ఆలయానికి భూమి పూజ..





**ప్రజావాణి,నెల్లికుదురు:** మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం సీతారామ పురం గ్రామంలో శ్రీ ముత్యాలమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి సోమవారం భూమి పూజ చేశారు. గ్రామ సర్పంచి ధారావతు భాస్కర్ సుజాత దంపతులు గ్రామ ప్రముఖులు గ్రామస్తులతో కలిసి ప్రముఖ వేద పండితులు తిరుణహరి కృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో మంత్రోచ్చరణల మధ్య శాస్త్రో క్తంగా లోకపావని ముత్యాలమ్మ తల్లి నూతన ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు.వాస్తు పండితునితో ఆలయంతో పాటు ప్రహరీకి ముగ్గు పోశారు. గ్రామంలో పూర్వం నుంచి కొలువై ఉన్న ముత్యాలమ్మ తల్లి ఉన్న ఆవరణంలోనే నూతన ఆలయాన్ని గ్రామస్తుల సహకారంతో నిర్మిస్తున్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఆలయాల తోనే ప్రజలకు ప్రశాంతత చేకూరుతుందని భక్తి భావం పెరిగి ఆధ్యాత్మిక చింతన చేకూరుతుందన్నారు.గతంలో శ్రీ ముత్యాలమ్మ తల్లి చిన్న రాళ్ల గుడిలో ఉండేదని బోనాలు చేసే సమయంలో గ్రామస్తులు ఇబ్బందులు పడే వారన్నారు.మంచి ఆలయం నిర్మించి అమ్మవారికి ఘనంగా సేవలు చేయాలని గ్రామస్తులు నిర్ణయించిఈ మేరకు ఆలయ నిర్మాణానికి ఉపక్రమించారని తెలిపారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు,వివిధ కుల సంఘాల నాయకులు,భక్తులు పాల్గొన్నారు.

# పేద ఆడపడుచు పెళ్లికూతురుకి పుస్తె మట్టలు అందజేసిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి



**ప్రజావాణి ఆగస్టు :31 కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డి: మద్దికుంట గ్రామానికి చెందిన కట్ట సప్న వివాహ వేడుకకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి హాజరై పుస్తె మట్టెలు అందజేశారు. మద్దికుంట శివాలయం ఆలయ ప్రాంగణంలో జరిగిన వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా గడ్డం చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని, ఆడపడుచులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పేద కుటుంబాల ఆడపడుచుల వివాహాలకు తమ వంతు సహకారం అందిస్తూ, వారికి అండగా నిలవడం బాధ్యతగా భావిస్తున్నామని తెలిపారు.కట్ట సప్న వివాహానికి పుస్తె మట్టెలు అందజేసి నూతన వధూవరుల దాంపత్య జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. పేద కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో, రామారెడ్డి సర్పంచ్ బండి ప్రవీణ్, ఉప సర్పంచ్ నవీన్, డిసిసి జనరల్ సెక్రెటరీ, జూలూరి సుధాకర్, కామారెడ్డి జిల్లా సేవాదళ్ అధ్యక్షులు మున్సిపల్స్, కౌన్సిలర్, గడ్డ మీది మహేష్, మాజీ కౌన్సిలర్లు పంపరి శ్రీనివాస్, కోటి, పండు శ్రీకాంత్, శశి మున్నూ,రాహుల్, ఆకాష్,ఉన్నారు.

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com

# బేటీ బచావో - బేటీ పడావో' కార్యక్రమం



**చిలిపిచెడ్.ఆగస్టు 31 ప్రజావాణి** మెదక్ జిల్లా చిలిపిచెడ్ మండలంలోని మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చిలిపిచేడ్ మండల ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం 'బేటీ బచావో - బేటీ పడావో' అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. రక్షాబంధన్ పండుగను పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాలల విద్యార్థినులు పాల్గొని మండల స్థాయి అధికారులకు రాఖీలు కట్టారు. ఎంపీడీఓ ప్రశాంత్ గాకి రాఖీ కట్టిన అనంతరం, ఆడబిడ్డల రక్షణ, సంక్షేమం కోసం తమ వంతు పూర్తి బాధ్యతగా వ్యవహరిస్తామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ - బేటీ బచావో - బేటీ పడావో కార్యక్రమ లక్ష్యాలను, ఆడపిల్లల విద్య ప్రాధాన్యతను వివరించారు. బాల్యవివాహాలను పూర్తిగా అరికట్టాలని, 18 సంవత్సరాలు నిండిన తర్వాతే బాలికలకు వివాహం చేయాలని, అప్పటివరకు ఉన్నత విద్యను అభ్యసించేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని సూచించారు. ఆడపిల్లలకు సమాన అవకాశాలు కల్పించి వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయాలని పిలుపునిచ్చారు. అనంతరం అధికారులు, సిబ్బంది, విద్యార్థులతో బేటీ బచావో - బేటీ పడావో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, ICDS సూపర్వైజర్, అంగన్వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# మృతి చెందిన వలస కూలికి 50 లక్షల నష్ట పరిహారం చెల్లించాలి

- వలస కార్మిక చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి
- సిఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్



**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 31, ప్రజావాణి:** మంథని మండలం అడవి సోమనపల్లి గ్రామం సమీపంలో సోమవారం ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ కూలి చెరువులో పడి ప్రమాదశత్తు చోటు భయ్యన్ అనే వలస కార్మికుడు మృతి చెందడం జరిగింది. జార్ఖండ్ రాష్ట్రం నుండి కాంట్రాక్టర్ కార్మికులను తీసుకొచ్చి ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నారు. కాంట్రాక్టర్ తమ పనుల కోసం కార్మికులను తీసుకొచ్చి పని చేయిస్తున్నాడు. కాంట్రాక్టర్ బాధ్యత వహిస్తూ మృతుడి కుటుంబానికి 50 లక్షలు పరిహారం అందించి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా వలస కార్మికుల చట్టన్ని మంథని నియోజకవర్గంలో పనిచేస్తున్న కార్మికులకు లేబర్ అధికారులు పటిష్టంగా అమలు చేసి మృతుని కుటుంబానికి లేబర్ డిపార్ట్మెంట్ తరపున భీమా కల్పించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ , కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు మంథని లింగయ్యలు కోరారు.

# ఉప్పర్ల కేసారంలో ఘనంగా పౌర హక్కుల దినోత్సవం

- బూడిద సమ్మయ్య. అంబేద్కర్ యువజన సంఘం పెద్దపెల్లి జిల్లా నాయకులు.





**మన ప్రజావాణి. మంథని ప్రతినిధి.** రామగిరి మండలం ఉప్పర్ల కేసారంలో ఘనంగా పౌర హక్కుల దినోత్సవం స్థానిక వకీల్ పల్లి ప్లాట్స్ లో రెవెన్యూ వారి ఆధ్వర్యంలో ఘనంగా జరిగిశీది ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ మానస మాట్లాడుతూ కుల వివక్షపరంగా ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారుఏ ఎస్ఐ స్వామి మాట్లాడుతూ చిన్నతనంలో పిల్లలకు మహనీయుల జీవితాలకు సంబంధించిన విషయాలు తెలుపాలని కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చిందం మహేష్ కుల వివక్ష గురించి వివరించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా నాయకులు బూడిద సమ్మయ్య గారు మాట్లాడుతూ చదువుతూనే అన్ని సాధ్యమని గౌరవం హోదాకలుగుతాయని అన్నారు జిల్లా హెచ్ డబ్ల్యూ ఓ తిరుపతి మాట్లాడుతూ చదువుకునే విద్యార్థులకు అన్ని విధాలుగా గవర్నమెంట్ అవకాశాలు కల్పిస్తుందని అందరు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో ఆర్ఐ మహేష్ జి పి ఓ లు వెంకటేష్ వెంకటేశ్వర్లు ఏఎన్ఎం శారద ప్రవీణ్ ప్రేమలత శ్రీనివాస్ మొదలవారు పాల్గొన్నారు

# డాకూర్‌లో ఘనంగా శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం

- ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్



**మన సమగ్ర ప్రజావాణి ఆగష్టు 31(డాకూర్ ) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** డాకూర్ గ్రామంలో శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు, భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ వెంట మాజీ డీసీసీబీ వైస్ చైర్మన్ పి. జైపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీలు పి. నారాయణ ముదిరాజ్, అర్జునయ్య, రామగౌడ్, జె. బాలయ్య, డాకూర్ సర్పంచ్ వసంత్ రెడ్డి పాల్గొన్నారు. మరియు బీఆర్ఎస్ నాయకులు లింగా గౌడ్, చాపల వెంకటేశం, సార శ్రీధర్, జగన్ మోహన్ రెడ్డి, ఎ. శంకరయ్య, బీర్ల శంకర్, నాగరత్నం గౌడ్, ఉసా నాగరాజు, సాయి కుమార్, జెన్న విజయ్ కుమార్, ఖాజా పాషా, ఎం.డి. గోరే, ఖలీల్ , ఇమ్రాన్ ఖాన్, మొగులయ్య తదితరులు పాల్గొన్నారు. విగ్రహ ప్రతిష్ఠాపన సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలకు భారీ సంఖ్యలో భక్తులు హాజరై శ్రీ పోచమ్మ తల్లిని దర్శించుకున్నారు. దింతో డాకూర్ గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.

# 120 ఇండ్ల సామూహిక గృహప్రవేశాలు...

- ప్రజల సొంతింటి కల సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం.
- భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి.





**ఆగస్టు 31 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని సింగన్నగూడెం వద్ద నిర్మించిన 444 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లలో పనులు పూర్తి చేసుకుని ఉన్న 120 ఇళ్లను భువనగిరి నియోజకవర్గ శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి లబ్ధి దారులతో కలసి సామూ హిక గృహ ప్రవేశాల కార్యక్రమాన్ని సోమవారం రోజు ప్రారంభించి , లబ్ధి దారులతో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం నూతన గృహాల్లోకి ఎమ్మెల్యే గృహ ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి సొంతింటి కలను సాకారం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో పేద ప్రజలను సంవత్సరాల తరబడి ఎదురుచూపులకు పరి మితం చేసిందని ఎమ్మెల్యే విమర్శించారు. ఇళ్ల నిర్మాణం చేపట్టినా వాటిని పూర్తి చేసి అర్హులైన లబ్ధి దారులకు అందించడంలో గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఆచరణలో అమలు చేయకుండా కేవలం ప్రచారానికే పరిమితం చేసిందని విమర్శించారు.

ప్రజా ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత పెండింగ్‌లో ఉన్న ఇళ్లను పూర్తి చేసి అర్హులైన
లబ్ధి దారులకు అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటికే 3,500 ఇళ్లను మంజూరు చేశాం , 1600 ఇళ్లని పూర్తి చేసాం , కొత్తగా మరో 2,000 ఇళ్లను కేటా యిస్తున్నమన్నారు. ప్రజల సమస్యలు మాకు తెలుసు..అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు తీసుకుంటాం. సాగునీరు , తాగునీటి కాలువల పను లను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసు కొస్తాం. రూ.1,500 కోట్లతో భువనగిరి నియోజక వర్గంలో వివిధ అభివృద్ధి పనులు కొనసాగు తున్నాయి. పార్టీ ఏదైనా పర్వాలేదు.. ప్రజలందరూ మాకు సమానమే. రాజ కీయాలకు అతీతంగా అభివృద్ధి , సంక్షేమమే మా లక్ష్యం. గత ప్రభుత్వ హయాంలో కాగితాలకే పరిమితమైన అభివృద్ధికి భిన్నంగా , ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజల కళ్లముందే అభివృద్ధి పనులు జరుగు తున్నాయని ఎమ్మెల్యే కుంభం అనిల్ అన్నారు. ఆఖరి మెట్టు ఎక్కితేనే విజయం. ప్రారంభించిన ప్రతి అభివృద్ధి పనిని పూర్తి చేసి ప్రజలకు అందు బాటులోకి తీసుకురావడ మే మా లక్ష్యం. పేదల సంక్షేమం , నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఎక్కడా రాజీ పడేది లేదని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తంగళ్లపల్లి శ్రీవాణి , అడిషనల్ కలెక్టర్ భాస్కర రావు , జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ అవేస్ చిస్తి , హౌసింగ్ పీడీ చంద్రకళ , మున్సిపల్ కమిషనర్ చంద్రప్రకాష్ రెడ్డి , పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు , మున్సిపల్ కౌన్సిలర్లు , కో-ఆప్షన్ సభ్యులు , అధికారులు , ఇతర ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలి: సిపిఎం

- రేషన్ షాపుల్లో 14 రకాల సరుకులు అందించాలి
- పటాన్‌చెరు తహసీల్దార్ కార్యాలయం వద్ద సీపీఎం ధర్నా..





**పటాన్‌చెరు,ఆగస్టు31 (ప్రజావాణి):** పటాన్‌చెరు నియోజకవర్గంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, ఇంటి స్థలాలు, రేషన్ కార్డులు, పింఛన్లు మంజూరు చేయాలని, రేషన్ దుకాణాల ద్వారా 14 రకాల నిత్యావసర సరుకులు అందించాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు కే. రాజయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో పటాన్‌చెరు తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కే. రాజయ్య మాట్లాడుతూ పటాన్‌చెరు, రామచంద్రాపురం, బీరంగూడ, అమీన్‌పూర్ తదితర ప్రాంతాల్లో వేలాది మంది సొంత ఇళ్లు లేక అద్దె ఇళ్లలో నివాసం ఉంటూ ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. నెలకు రూ.8 వేల నుంచి రూ.12 వేల, రూ.15 వేల వరకు అద్దెలు చెల్లిస్తూ కుటుంబాలను పోషించడం భారంగా మారిందన్నారు.
గత టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అందిస్తామని కొల్లూరు, అమీన్‌పూర్, బీరంగూడ, ముత్తంగి, నాగులపల్లి, కర్దనూర్, పోచారం, చిట్కుల్, కొడకంచి తదితర ప్రాంతాల్లో గృహ సముదాయాల నిర్మాణం చేపట్టారని గుర్తు చేశారు. అయితే పలు ప్రాంతాల్లో ఇప్పటికీ నిర్మాణాలు పూర్తికాకుండా మధ్యలోనే నిలిచిపోయాయని ఆరోపించారు. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు వెంటనే నిధులు కేటాయించి నిర్మాణాలను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.
పటాన్‌చెరు, రామచంద్రాపురం, బీరంగూడ ప్రాంతాలకు చెందిన వేలాది మంది డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకుని, లబ్ధిదారుల జాబితాల్లో పేర్లు ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఇళ్ల కేటాయింపులు జరగకపోవడం ఎందుకని ప్రశ్నించారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అధికారులు సంవత్సరాల తరబడి లబ్ధిదారులను కార్యాలయాల చుట్టూ తిప్పుకుంటున్నారని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి అర్హులైన వారందరికీ కేటాయించాలని డిమాండ్ చేశారు. అలాగే సొంత స్థలాల్లో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకున్న పలువురు లబ్ధిదారులకు రావాల్సిన ఇంటి నిర్మాణ బిల్లులు ఇప్పటికీ చెల్లించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ టవర్స్ పథకానికి సంబంధించి పటాన్‌చెరు నియోజకవర్గంలో విధివిధానాలను స్పష్టంగా ప్రకటించి, లక్కీ డ్రా ద్వారా లబ్ధిదారులను గుర్తించే ప్రక్రియను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సమస్యను ప్రభుత్వం వెంటనే పరిష్కరించకపోతే ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో సీపీఎం ఏరియా కమిటీ కార్యదర్శి బి. నాగేశ్వరరావు, ఏరియా కమిటీ సభ్యులు ఎండీ వాజిద్ అలీ, పి. పాండురంగారెడ్డి, పార్టీ నాయకులు చంద్రకిరణ్ సింగ్, లఖాన్, సదాశివరెడ్డి, సురేందర్, జయరాం, మార్క్సనగర్ అర్జున్, సంతోష్, ఇమ్మానియేల్ బాబు, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# కలం యోధులకు 'సొంత గూడు' ఎన్నడు?

- ఏళ్లుగా ప్రజాసేవలోనే.. కానీ జర్నలిస్టుల బతుకులు, మట్టి గోడలు, అద్దె ఇళ్లలోనే!
- కేసముద్రం మండల విలేకరుల ఆవేదన.. మంత్రి పొంగులేటి స్పందించి 'ఇందిరమ్మ ఇళ్లు' కేటాయించాలని వినతి.



**కేసముద్రం ఆగష్టు 31,ప్రజావాణి.**
సమాజంలో ఏ చిన్న సమస్య వచ్చినా..అర్ధరాత్రి అయినా, తీవ్రమైన ఎండ అయినా, ఉరుములు-మెరుపుల వాన అయినా జనం పక్షాన నిలిచేది జర్నలిస్టులు. ప్రజల గొంతుకను ప్రభుత్వానికి వినిపిస్తూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే 'సజీవ వారధి' వారు. ఒక రకంగా చెప్పాలంటే, సమాజానికి ఏదైనా విపత్తు వస్తే ప్రాణాలకు తెగించి సరిహద్దుల్లో సైనికుడిలా పోరాడేది జర్నలిస్టే. అంతటి ప్రాముఖ్యత కలిగిన కేసముద్రం మండల జర్నలిస్టుల బతుకులు మాత్రం నేడు 'దీపం కింద చీకటి'లా మారాయి. గత కొన్ని సంవత్సరాలుగా అక్షరాన్నే నమ్ముకుని, ప్రజల సమస్యలపై పోరాడుతున్న ఎంతోమంది సీనియర్ జర్నలిస్టులకు నేటికీ సొంత గూడు లేకపోవడం పాలకుల నిర్లక్ష్యానికి నిలువెత్తు అద్దం పడుతోంది.
అద్దె ఇళ్లల్లో మగ్గుతున్న 'అక్షర సైనికులు'!
కేసముద్రం మండలంలో దశాబ్దాలుగా జర్నలిజ రంగంలో కొనసాగుతున్న విలేకరుల ఆర్థిక పరిస్థితి అత్యంత దయనీయంగా మారింది. సమాజం కోసం తమ జీవితాలను ధారపోస్తున్న వీరికి స్థిరమైన ఆదాయం లేక, పెరుగుతున్న ఇళ్ల అద్దెలు కట్టలేక కుటుంబాలను పోషించడం భారంగా మారింది. చనిపోయే వరకు సమాజ సేవలోనే గడుపుతున్న వీరికి, వృద్ధాప్యంలో కనీసం తలదాచుకోవడానికి ఒక సొంత ఇల్లు కూడా లేకపోవడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తమవుతోంది.
మంత్రి పొంగులేటికి 'కేసముద్రం జర్నలిస్టుల' వినతి.!
తమ దశాబ్దాల కల అయిన సొంత ఇంటి కలని నెరవేర్చాలని కోరుతూ కేసముద్రం మండల జర్నలిస్టులందరూ కలిసి రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి ఒక సమగ్ర వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెడుతున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో కేసముద్రం మండల జర్నలిస్టులందరికీ ప్రాధాన్యత ఇచ్చి,ఇళ్లను మంజూరు చేయాలని మంత్రిని వేడుకున్నారు
ఈ కార్యక్రమంలో కే సముద్రం జర్నలిస్టులు పాల్గొన్నారు.

# శక్తి వద్దు.. పాలిటెక్నిక్ విద్యను కాపాడాలి

- 15వ రోజు భోజన విరామ నిరసనలో ఉద్యోగుల నినాదాలు
- GO 97ను రద్దు చేసే వరకు శాంతియుత ఉద్యమం కొనసాగిస్తాం



**ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 31:** పాలిటెక్నిక్ లను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తూ రాష్ట్ర స్థాయి పాలిటెక్నిక్ ఉద్యోగుల ఐక్య కార్యాచరణ సమితి పిలుపు మేరకు రాజగోపాలపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఉద్యోగులు 15వ రోజు భోజన విరామ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పాలిటెక్నిక్ లను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయడం వల్ల నాణ్యమైన పాలిటెక్నిక్ ఇంజినీరింగ్ విద్యకు విఘాతం కలిగే ప్రమాదం ఉందని ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా పేద, మధ్యతరగతి కుటుంబాల విద్యార్థులకు తక్కువ ఖర్చుతో సాంకేతిక విద్యను అందిస్తున్న పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థ దెబ్బతింటే ఉన్నత విద్యా అవకాశాలు సన్నగిల్లే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. పాలిటెక్నిక్ విద్య ద్వారా అనేక మంది విద్యార్థులు సాంకేతిక నైపుణ్యాలను సాధించి ఇంజినీరింగ్ సహా ఉన్నత విద్యను అభ్యసిస్తూ వివిధ రంగాల్లో ఉన్నత స్థాయికి చేరుతున్నారని ఉద్యోగులు వివరించారు. ఈ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందే తప్ప, ఇతర వ్యవస్థలో విలీనం చేసి దాని ప్రత్యేకతను దెబ్బ తీయకూడదని అభిప్రాయ పడ్డారు. నిరసన కార్యక్రమంలో తెలంగాణ పాలిటెక్నిక్ ఐక్య కార్యాచరణ సమితి సహాయ అధ్యక్షుడు బూరం అభినవ్ మాట్లాడుతూ ఇటీవల ప్రభుత్వం నియమించిన హై లెవెల్ కమిటీతో జరిగిన సమావేశ వివరాలను ఉద్యోగులకు తెలియజేశారు. పాలిటెక్నిక్‌ల ప్రస్తుత స్థితిగతులు, వాటి ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు అందుతున్న ఇంజినీరింగ్ విద్యా అవకాశాలు, పాలిటెక్నిక్ విద్యను అభ్యసించి వివిధ రంగాల్లో ఉన్నత స్థాయికి చేరుకున్న వారి వివరాలను కమిటీ సభ్యులకు సమగ్రంగా వివరించినట్లు తెలిపారు. పాలిటెక్నిక్‌లను స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయడం వల్ల కలిగే నష్టాలు, విద్యార్థుల్లో నెలకొన్న భయాందోళనలు, పాలిటెక్నిక్ విద్య యొక్క ప్రాధాన్యతను కమిటీ దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి ఐక్య కార్యాచరణ సమితి పిలుపు మేరకు ప్రభుత్వం GO 97ను రద్దు చేసే వరకు అన్ని పాలిటెక్నిక్ కళాశాలల్లో శాంతియుతంగా నిరసన కార్యక్రమాలను కొనసాగించాలని నిర్ణయించినట్లు బూరం అభినవ్ తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తమ డిమాండ్లను సానుకూలంగా పరిశీలించాలని ఆయన కోరారు. ప్రభుత్వం పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను పరిరక్షించడంతో పాటు, విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందేలా చర్యలు తీసుకోవాలని ఉద్యోగులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాతూరి శ్రీనివాస రెడ్డి, రామకృష్ణ, రాజమౌళి, విజయ్ కుమార్, కవిత, జ్యోతి, వైదేహి, సంతోష్, నవీన్, కమల్ అహ్మద్, మంజుల, వాణి, భాగ్యలక్ష్మి, బాలమణి తదితర కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# బ్రతికున్న గిరిజన మహిళను మృతురాలిగా చూపి భూమి కబ్జా చేశారనే ఆరోపణలు

- పాలకుర్తి తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ నిరసన దీక్ష



**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 31:** బ్రతికి ఉన్న గిరిజన మహిళను మృతురాలిగా చూపిస్తూ నకిలీ మరణ ధ్రువీకరణ పత్రం సృష్టించి, ఆమెకు చెందిన 24 గుంటల భూమిని అక్రమంగా కబ్జా చేశారనే ఆరోపణలపై పాలకుర్తి తహసీల్దార్‌పై తక్షణమే చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ డిమాండ్ చేసింది. ఈ మేరకు సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ ఎదుట పార్టీ ఆధ్వర్యంలో నిరసన దీక్ష నిర్వహించారు.
పాలకుర్తి మండలం భీమ్లనాయక్ తండాకు చెందిన గిరిజన మహిళ ఇస్లావత్ సుజాత (37) బ్రతికి ఉండగానే, ఆమె 2006లో మృతి చెందినట్లు నకిలీ మరణ ధ్రువీకరణ పత్రం సృష్టించి, సర్వే నంబర్ 111లో ఉన్న 24 గుంటల భూమిని అక్రమంగా కబ్జా చేశారని పార్టీ నాయకులు ఆరోపించారు. ఈ వ్యవహారంలో పాలకుర్తి తహసీల్దార్ శ్రీమతి సునీతను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. బ్రతికున్న మహిళకు మృతురాలిగా ధ్రువీకరణ పత్రం జారీ చేయడం, 37 ఏళ్ల మహిళకు 56 ఏళ్ల వ్యక్తిని మనవడిగా చూపడం, డిజిటల్ పాస్‌బుక్, ఆధార్ వంటి గుర్తింపు పత్రాలు ఉన్నప్పటికీ పట్టాను మార్చడం తీవ్ర అన్యాయమని నాయకులు ఆరోపించారు. ఈ వ్యవహారంలో రెవెన్యూ అధికారుల పాత్రపై ఏసీబీ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. బాధితురాలికి న్యాయం చేయడంతో పాటు అక్రమంగా జరిగిన రిజిస్ట్రేషన్‌ను రద్దు చేయాలని కోరుతూ జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ నిరసన దీక్షలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు మెరుగు చందర్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి నంపల్లి శివదాస్, జిల్లా ఉపాధ్యక్షుడు మెరుగు సతీష్ గౌడ్, జిల్లా జాయింట్ సెక్రటరీ కాంపెల్లి స్వామి, జిల్లా కార్యదర్శి కుమ్మరి పరమేశ్, ధర్మారం మండల ఉపాధ్యక్షుడు నేరువట్ల నరేష్, బాబు, రంగు నాగరాజు, మెరుగు జయతో పాటు బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో ఫేక్ ఐడీలతో వేధిస్తే...

- కటకటాలు లెక్కపెట్టాల్సిందే..!
- ఇష్టం వచ్చినట్లు కామెంట్లు పెడితే కుదరదు..
- తెలంగాణలో ఫేక్ ప్రొఫైల్స్ ఆటకట్టిస్తున్న సైబర్ క్రైమ్ పోలీసులు.
- సోషల్ మీడియాలో కొందరు ఇష్టం వచ్చినట్లు రెచ్చిపోతున్నారు.
- ఆదాబ్ హైదరాబాద్ పత్రికా ముఖంగా వెల్లడించిన తెలంగాణ సైబరాబాద్ క్రైమ్ పోలీసులు.




**ఆగస్టు 31 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** అసలు తామెవరో ఎవరికీ తెలియదన్న ధీమాతో ఫేక్ ఐడీలు క్రియేట్ చేసి ఇతరుల జీవితాలతో చెలగాటమాడుతున్నారు. పరిచయం ఉన్న వాళ్ల మీదే కక్ష సాధింపులకు దిగడం , ఆడవాళ్ల ఫొటోలు మార్ఫింగ్ చేయడం , విద్వేషాలు రెచ్చ గొడుతూ బూతులు తిట్టడం కొందరికి పెద్ద టైమ్ పాస్ అయి పోయింది. అయితే , నా అసలు పేరు పెట్టలేదు , నా ఫొటో లేదు..కాబట్టి నేను వేధించినా నన్ను ఎవరూ పట్టుకోలేరు అని గుడ్డిగా నమ్ముతున్న ఆక తాయిల ఆటలను తెలంగాణ సైబర్ పోలీసులు ఎక్కడికక్కడ కట్ చేస్తున్నారు. అజ్ఞాతం లో ఉన్నామనుకుని రెచ్చి పోయిన వాళ్లందరినీ ఇప్పుడు కాలర్ పట్టుకుని మరీ కటకటాల వెనక్కి నెడుతున్నారు.
టెక్నాలజీ సాయంతో రంగంలోకి దిగిన పోలీసులు..!
ఇటీవల హైదరాబాద్‌లో ఒక కాలేజీ విద్యార్థి తన క్లాస్‌మేట్ అయిన ఓ అమ్మాయి మీద కోపంతో ఫేక్ ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ క్రియేట్ చేశాడు. ఆమె ఫొటోలను అసభ్యంగా మార్ఫింగ్ చేసి అందులో పోస్ట్ చేయడంతో పాటు ఆమెకు బెదిరింపు మెసేజ్ లు పంపాడు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు తనను వేధిస్తున్నారని ఆ అమ్మాయి భయపడి సైబర్ పోలీసులను ఆశ్ర యించింది. టెక్నాలజీ సాయంతో రంగంలోకి దిగిన పోలీసులు..కేవలం కొన్ని గంటల్లోనే ఐపీ అడ్రస్ ద్వారా ఆ ఫేక్ అకౌంట్ ఎక్కడినుంచి ఆపరేట్ అవుతుందో ట్రేస్ చేసి , ఆ కుర్రాడిని ఇంట్లో నుంచి లాక్కొచ్చారు. అలాగే , సోషల్ మీడియా లో ఫేక్ పేర్లతో సెల బ్రిటీలు , మహిళా నాయకుల క్యారెక్టర్‌ను కించపరుస్తూ పోస్టులు పెట్టిన పలువురు ఆక తాయిలను సైతం తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో పోలీసులు వరుసగా అరెస్ట్ చేశారు.
మీరు ఏ వీపీఎన్ వాడినా ఇట్టే పట్టేసే టెక్నాలజీ.
ఒక ఫేక్ అకౌంట్ క్రియేట్ చేయగానే మీరు అజ్ఞాతం లోకి వెళ్లిపోయారని భ్రమ పడొద్దని పోలీసులు తేల్చి చెబుతున్నారు. మీరు వాడే వైఫై , మొబైల్ డేటా, ఫోన్ తాలూకు డివైజ్ ఐడీ అన్నీ పోలీసుల సర్వర్లలో రికార్డ్ అవుతాయి. మీరు ఏ వీపీఎన్ వాడినా ఇట్టే పట్టేసే టెక్నాలజీ ఇప్పుడు పోలీసుల వద్ద ఉంది. ఆన్ లైన్ వేధింపుల వల్ల పరువు పోయిందన్న బాధ ను తట్టుకోలేక ఎంతో మంది మహిళలుశ, అమాయకులు డిప్రెషన్‌లోకి వెళ్లిపోయి ప్రాణాలు తీసుకుంటున్న ఘటనలు పెరుగు తుండటంతో పోలీసులు దీనిపై ఉక్కుపాదం మోపు తున్నారు. ఒక్కసారి ఈ కేసుల్లో అరెస్ట్ అయితే మీ కెరీర్ నాశనం అవ్వడమే. ప్రభుత్వ ఉద్యోగాలకు పనికిరారు. కొత్తగా వచ్చిన భారతీయ న్యాయ సంహిత ఐటీ యాక్ట్ కింద బెయిల్ కూడా దొరకని కఠినమైన శిక్షలు పడటం ఖాయమని అధికారులు హెచ్చరిస్తున్నారు.
తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఎస్పీ సాయి ఐపిఎస్.
ఫేక్ అకౌంట్లతో మహిళ లను , ఇతరులను వేధిస్తే ఏమాత్రం వదిలిపెట్టే ప్రసక్తే లేదు. సోషల్ మీడియాలో పోస్ట్ చేసే ముందు..దాని వల్ల ఎదుటివారి జీవితం ఎంత దెబ్బతింటుందో ఒకటికి రెండుసార్లు ఆలోచించుకోండి. విద్వే షాలు రెచ్చగొట్టడం , అసభ్య కరమైన కామెంట్లు పెడితే చట్ట పరంగా మీ జీవితాలు నాశనం అవుతాయి. ఇక ఆన్‌లైన్‌లో ఎవరైనా ఇలాంటి ఫేక్ ఐడీల ద్వారా వేధింపులకు గురైతే మీరేమీ టెన్షన్ పడొద్దు. వాళ్లకు భయపడి ప్రాణాల మీదకు తెచ్చు కోవద్దు. మీరు ధైర్యంగా ముందుకు వచ్చి వెంటనే 1930 టోల్ ఫ్రీ నంబర్‌కు కాల్ చేయండి లేదా మీ దగ్గర్లోని పోలీసులను ఆశ్ర యించండి. ఆ ఫేక్ ఐడీల వెనుక ఉన్నదెవరో పట్టు కుని చట్టం ముందు నిలబెట్టి మీకు న్యాయం చేసే బాధ్యత మాది.

# నిలిచిపోయిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు ను నిర్మించి నిరు పేదలకు ఇవ్వాలి

- సిపిఐ మండల కార్యదర్శి ఏ విటల్ గౌడ్ డిమాండ్.
- కోటగిరి ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన సిపిఐ నాయకులు.




**కోటగిరి/ప్రజావాణి:-**నిలిచిపోయిన డబ్బులు బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే నిర్మాణం చేపట్టి నిరుపేదలకు కేటాయించాలని కోటగిరి మండల సిపిఐ పార్టీ కార్యదర్శి ఏ విఠల్ గౌడ్ డిమాండ్ చేశారు. కోటగిరి మండల కేంద్రంలో ప్రతి సోమవారం కొనసాగుతున్న ప్రజావాణి లో నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి పంపిణీ చేయాలని సంబంధిత అధికారులకు మండల సిపిఐ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ సిపిఐ మండల కార్యదర్శి విఠల్ గౌడ్ మాట్లాడుతూ. గత ప్రభుత్వంలో కోటగిరి మండల కేంద్రంలో పాలిటెక్ని కల్ కాలేజీ వద్ద 2023 లో 6.4 కోట్లతో 120 ఇల్లు నిర్మాణం చేపట్టారు. ప్రస్తుతము ఉన్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి వాటికి శంకుస్థాపన చేసి కాంట్రాక్టర్లకు అప్ప చెప్పడం జరిగిం దని. సదర్ కాంట్రాక్టర్ పనులు ప్రారంభించి నిధులు లేక మధ్యలోనే వదిలేసి వెళ్లిపోయారని తెలిపారు. దీంతో సొంతింటి కళలను నిరుపేదలకు కళలలుగా మిగిలిపోయా యని అన్నారు. లక్షల ప్రజా ధనంతో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను మధ్యలోనే వదిలేయడం వలన అవి శిథిలవస్థకు చేరుతుందన్నారు. పేద ప్రజల కిరాయి ఇళ్లల్లో నివసిస్తూ ఇబ్బందులకు గురి అవుతున్నారనీ వాపోయారు. సొంత స్థలాలు లేక పేద ప్రజలు ఎంతో మంది ఉన్నారని వారి కోసం అయినా ప్రభుత్వం వెంటనే స్పందించి ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి చొరవ తీసుకొని నిలిచిపోయిన నిర్మాణ పను లను వెంటనే పూర్తి చేసి గ్రామంలో ఉన్న నిరుపేదలకు డబు ల్ బెడ్ రూమ్ ఇల్లు పంపిణీ చేయాలని ఆయన ఈ సందర్భంగా సిపిఐ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు. లేని ఏడల దశ ల వారీగా ఉద్యమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో సిపిఐ పార్టీ మండల నాయకులు నల్ల గంగాధర్, రవి, సాయిలు, రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి సమయపాలన పాటించని అధికారులు

- ఇష్టారీతిన హాజరు
- అధికారుల తీరుపై ఫిర్యాదుదారుల మండిపాటు
- సమావేశ మందిరం వద్ద అపరిశుభ్రత.. దుర్వాసనతో ప్రజల అవస్థలు






**మంథని నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు 31 ప్రజావాణి:** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటికి పరిష్కారం చూపాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి మంథనిలో అధికారుల హాజరు అంతంత మాత్రంగానే ఉండటం విమర్శలకు తావిస్తోంది. సోమవారం మంథని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన 15 మంది అధికారులు పాల్గొన్నట్లు అధికారులు వెల్లడించారు.
ఈ సందర్భంగా ప్రజల నుంచి మొత్తం 12 దరఖాస్తులు అందాయి. ఇందులో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి 2, రెవెన్యూ శాఖకు 8, మున్సిపల్ శాఖకు 1, పంచాయతీరాజ్ శాఖకు 1 దరఖాస్తు వచ్చినట్లు అధికారులు తెలిపారు.
అయితే ప్రజలు తమ సమస్యలు చెప్పుకునేందుకు కార్యాలయానికి వచ్చినప్పటికీ కొంతమంది అధికారులు సమయపాలన పాటించకుండా ఇష్టారీతిన హాజరవుతున్నారనే ఆరోపణలు వినిపించాయి. దీంతో తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక ఫిర్యాదుదారులు అసహనం వ్యక్తం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన కార్యక్రమంలోనే అధికారుల నిర్లక్ష్యం కనిపించడం ఏమిటని పలువురు ప్రశ్నించారు.
దుర్వాసనతో ప్రజల అవస్థలు
మరోవైపు ప్రజావాణి నిర్వహించే సమావేశ మందిరం పరిసరాల్లో పరిశుభ్రత సరిగా లేకపోవడంతో దుర్వాసన వెదజల్లినట్లు ఫిర్యాదుదారులు తెలిపారు. దుర్వాసనను భరించలేక పలువురు ముక్కులు మూసుకుని అసహనం వ్యక్తం చేశారు. ప్రజలు, అధికారులు హాజరయ్యే ప్రదేశంలో కనీస పారిశుద్ధ్య చర్యలు చేపట్టకపోవడంపై విమర్శలు వెల్లువెత్తాయి.
అవగాహన కల్పించాలి
గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ప్రజావాణి కార్యక్రమం ఉద్దేశ్యం, నిర్వహణ సమయం, వివిధ శాఖలకు సంబంధించిన సమస్యలను ఎలా దరఖాస్తు చేసుకోవాలనే అంశాలపై అధికారులు, ప్రజాప్రతినిధులు విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది. అదే సమయంలో ప్రజావాణికి అధికారులు నిర్ణీత సమయానికి హాజరై ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.
ప్రజల సమస్యలకు వేదికగా నిలవాల్సిన ప్రజావాణి కార్యక్రమం కేవలం దరఖాస్తుల స్వీకరణకే పరిమితం కాకుండా, ప్రతి ఫిర్యాదుపై శాఖల వారీగా చర్యలు తీసుకుని పరిష్కారం చూపేలా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## వనమహోత్సవం,స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్



**ప్రజావాణి ఆగస్టు :31 కామారెడ్డి జిల్లా ప్రతినిధి** జిల్లా కేంద్రంలోని 13వ వార్డులో వనమహోత్సవం మరియు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ పాల్గొని మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఛైర్పర్సన్ పిలుపునిచ్చారు. అనంతరం లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా చర్యలు తీసుకుంటున్నామని చైర్‌పర్సన్ తెలిపారు. పచ్చదనం పెంపొందించడం, పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, అలాగే అర్హులైన ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో DE హన్మాంతరావు, కౌన్సిలర్స్ లలిత చిట్టిబాబు ,అంజాద్,వాజీద్,బబ్లు, జావీద్, సిద్దిక్, సత్యం, భాస్కర్ గౌడ్, మున్సిపల్ అధికారులు అక్తర్, వార్డు ఆఫీసర్ వినయ్ ,ప్రభుత్వ పాఠశాల ఠ కస్తూర్బాగాంధీ పాఠశాల విద్యార్థులు, ఆశావర్కర్స్, వార్డు ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం

- నేరడిగుంటలో మృతుని కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సాయం



**మన సమగ్ర ప్రజావాణి ఆగష్టు 31 (నేరడిగుంట ) సంగారెడ్డి జిల్లా ప్రతినిధి** నేరడిగుంట గ్రామానికి చెందిన బేగరి నర్సింలు నిన్న మృతి చెందారు. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ ఒగ్గు సాయికిరణ్ తల్లి ఒగ్గు వసంత మృతుని కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం తన వంతు సహాయంగా రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఒగ్గు వసంత మాట్లాడుతూ.. నర్సింలు మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుని కుటుంబానికి గ్రామం తరపున అండగా ఉంటామని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఈశ్వర్, వార్డు సభ్యుడు ఎర్రోళ్ల రవితో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## జోన్ కమిషనర్ రాధిక గుప్త ని కలిసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి





**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా 31 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** ఉప్పల్ నియోజకవర్గంలోని వివిధ అభివృద్ధి పనుల కోసం అవసరమైన నిధులను మంజూరు చేయాలని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి జోన్ కమిషనర్ రాధిక గుప్త ని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో పెండింగ్‌లో ఉన్న రోడ్లు,పారిశుద్ధ్యం, వీధి దీపాలు తదితర మౌలిక వసతుల అభివృద్ధి పనులకు తగిన నిధులు కేటాయించి, పనులను వేగవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు. ఉప్పల్ నియోజకవర్గ ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటూ, అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగవంతం చేయడానికి కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కోటగిరిలో సంకట విమోచన శ్రీ వినాయక ఆలయ 2వ వార్షికోత్సవ వేడుకలు.

- పూజారి దత్తాత్రి మహారాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు.



**కోటగిరి/ప్రజావాణి:-**కోటగిరి మండల కేంద్రంలోని వినాయక నగర్ కాలనీలో కొలువైన సంకట విమోచన శ్రీ వినాయక ఆలయ రెండవ వార్షికోత్సవ వేడుకలు సోమవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఆలయ పూజారి దత్తాత్రి మహారాజ్ ఆధ్వర్యంలో ఉదయం నుండి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి వారికి అభిషేకాలు,గణపతి హోమం వంటి విశేష పూజలు చేపట్టి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ వార్షి కోత్సవానికి వచ్చిన భక్తులు పెద్ద సంఖ్య లో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి దత్తాత్రి మహా రాజ్ మాట్లాడుతూ. సంకటాలను తొలగించే సంకట విమోచన వినాయకు డి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆలయ అభివృద్ధికి భక్తులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,వినాయక నగర్ కాలనీ వాసులు,భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ముదిరాజ్ యువత పచ్చదనం కోసం ముందడుగు



**ఆత్మకూరు: ప్రజావాణి ఆగష్టు 31:**నీరుకుల్లా పెద్ద చెరువు కట్టపై మొక్కలు నాటి సమాజానికి ఆదర్శం నీరుకుల్లా: పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపొందింపు లక్ష్యంగా ముదిరాజ్ యువత నీరుకుల్లా గ్రామంలోని పెద్ద చెరువు కట్టపై మొక్కలు నాటి సమాజానికి ఆదర్శంగా నిలిచారు. ప్రభుత్వం చేపడుతున్న పచ్చదనం--పరిశుభ్రత కార్యక్రమంలో భాగంగా యువత స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మొక్కల నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, యువత మరింత చొరవ తీసుకొని గ్రామాల్లో మొక్కలు నాటి వాటి సంరక్షణకు కృషి చేయాలని ఈ సందర్భంగా యువకులు పిలుపునిచ్చారు. చెట్లు పెరిగితే స్వచ్ఛమైన గాలి, ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు భవిష్యత్ తరాలకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. మొక్కలు నాటేందుకు యువత స్వచ్ఛందంగా ముందుకు రావడంపై నీరుకుల్లా గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో మానగాని శంకర్,మానగాని ప్రశాంత్, మానగాని నాగరాజు, పిట్టల రాజ్‌కుమార్,కావటి నాగరాజు,ఉడత శశికుమార్,పిట్టల రాంరాజ్, మానగాని మల్లికార్జున్, మానగాని జనార్ధన్, జిర్ర శ్రీకాంత్, ఉడుత మాధవ్, దుండి చిరంజీవి, పిట్టల సూరయ్య, అన్నవేన విజేందర్, తక్కళ్లపల్లి చిరంజీవి, దారబోయిన రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పింఛన్ల దరఖాస్తుల గడువు పెంచాలి

- వృద్ధాప్య, మహాలక్ష్మి పథకాల దరఖాస్తులు స్వీకరించాలి
- బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు పొరెల్లి మహేష్



**చిలుకూరు ఆగస్టు 31(ప్రజావాణి):** చిలుకూరు మండలంలో చేయూత పింఛన్ల దరఖాస్తుల గడువును వెంటనే పెంచాలని బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు పొరెల్లి మహేష్ డిమాండ్ చేశారు. ఇప్పటివరకు ప్రజల నుంచి అందిన దరఖాస్తులు కూడా సర్వర్ సమస్యల కారణంగా ఆన్‌లైన్‌లో నమోదు కాలేదని ఆయన పేర్కొన్నారు.పింఛన్ అనగానే గుర్తొచ్చే వృద్ధులకు సంబంధించిన వృద్ధాప్య పింఛన్ దరఖాస్తులను ప్రభుత్వం ఇప్పటివరకు స్వీకరించకపోవడం దారుణమని ఆయన అన్నారు. అరకొర దరఖాస్తులు మాత్రమే తీసుకుని కాలం గడపాలని ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు.చేయూత పింఛన్ దరఖాస్తుల గడువును పొడిగించడంతో పాటు వృద్ధాప్య పింఛన్, మహాలక్ష్మి పథకాల దరఖాస్తులను కూడా వెంటనే స్వీకరించాలని పొరెల్లి మహేష్ డిమాండ్ చేశారు. అదేవిధంగా దివ్యాంగులకు రూ.6,000, చేయూత పింఛన్ లబ్ధిదారులకు రూ.4,000 పింఛన్‌ను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని కోరారు.ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఎలాంటి సాంకేతిక సమస్యలు లేకుండా దరఖాస్తుల స్వీకరణకు తగిన ఏర్పాట్లు చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా, కౌన్సిల్ కార్యవర్గ సభ్యులు మోదుగు శ్రీనివాసరెడ్డి, కట్టెకోల వెంకటమ్మ, బత్తిని శ్రీనివాస్, కోడారు సుదర్శన్, మోదుగు కృష్ణారెడ్డి, రణబోతు వెంకటరెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షులు తిప్పిరిశెట్టి బసవయ్య, ప్రధాన కార్యదర్శులు రామినేని నరసింహ వర్మ, కొండా శీను, నాగచారి, ముక్క ఎల్లయ్య, బుడిగ వీరబాబు, మీసాల మట్టయ్య, బుడిగ సురేష్, అలాగే పలు గ్రామాల పార్టీ బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# భారతదేశంలోని భిన్నమైన డ్రేపింగ్ శైలులపై ప్రజలకు అవగాహన కల్పించిన విద్యార్థులు



**ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆగస్టు 31 (ప్రజావాణి న్యూస్):** నియోజకవర్గం లోని మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు గ్రామస్థులకు వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు ఇందులో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం కమ్యూనిటీ సైన్స్ కళాశాలలోని దుస్తులు మరియు వస్త్రాలు విభాగానికి చెందిన విద్యార్థులు గ్రామీణ అవగాహన పని అనుభవ కార్యక్రమం రావేపులో భాగంగా భారతదేశంలోని వివిధ ప్రాంతాల చీరల కట్టుబాటు శైలులపై ఫ్యాషన్ షో నిర్వహించారు ఈ కార్యక్రమంలో భారతదేశంలోని వివిధ రాష్ట్రాలు మరియు ప్రాంతాలకు చెందిన సంప్రదాయ చీరల కట్టుబాటు శైలులను విద్యార్థులు ప్ర దర్శించారు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ మహారాష్ట్ర గుజరాత్ బెంగాల్ కేరళ తమిళనాడు తదితర ప్రాంతాల్లో ప్రాచుర్యంలో ఉన్న భిన్నమైన చీరల కట్టుబాటు పద్ధతులను ప్రదర్శిస్తూ వాటి ప్రత్యేకతలు సాంస్కృతిక ప్రాధాన్యత మరియు ఉపయోగించే సందర్భాలను గ్రామస్థులకు వివరించా రుఅలాగే చీరను శరీర ఆకృతి వాతావరణ పరిస్థితులు పని స్వభావం మరియు సందర్భానికి అనుగుణంగా సరైన విధంగా కట్టుకోవడం వల్ల సౌకర్యం అందం మరియు చీరధరించే విధానం లో ప్రత్యేకత ఉంటుందని విద్యార్థులు వివరించారు సంప్రదాయ వస్త్రధారణను పరిరక్షించ డం తో పాటు ఆధునిక కాలంలో కూడా వివిధ డ్రేపింగ్ శైలులను అనుసరించవచ్చని తెలిపారు గ్రా మస్థులు ఫ్యాషన్ షోను ఆసక్తిగా వీక్షించి వివిధ ప్రాంతాల చీరల కట్టుబాటు పద్ధతుల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారుఈ కార్యక్రమం ద్వారా గ్రామస్థుల్లో భారతదేశంలో ని వస్త్ర వైవిధ్యం సంప్రదాయ చీరల కట్టుబాట్లు సాంస్కృతిక వారసత్వం మరియు సందర్భానుసార మైన వస్త్రధారణపై అవగాహన పెంపొందించారు కార్యక్రమం లో విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జైపూర్ ప్రజావాణికి రెండు అర్జీలు



**జైపూర్, ఆగస్టు 31, ప్రజావాణి:** మండల ప్రజా పరిషత్ (ఎంపీపీ) కార్యాలయంలో సోమవారం నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమానికి ప్రజల నుంచి రెండు వినతులు వచ్చాయి. వివిధ శాఖల మండల స్థాయి అధికారులు హాజరై బాధితుల నుంచి అర్జీలను స్వీకరించారు. వచ్చిన 2 వినతులూ రెవెన్యూ విభాగానికి చెందినవేనని, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీపతి బాపు రావు మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారానికై ప్రతి సోమవారం ప్రజావాణి నిర్వహిస్తున్నామని, మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల డిప్యూటీ తహసీల్దార్ జే.సంతోష్ కుమార్, మండల వ్యవసాయ అధికారి సైదా, వైద్యురాలు ముస్తఫా, ఎస్సై వి.రామలక్ష్మి, వెటర్నరీ వైద్యులు ఏ.వెంకటేష్, పంచాయతీరాజ్ ఏఈ రాజ్ కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రాజమలయ్య, ఐసీడీఎస్ సూపర్వైజర్ గాయత్రి, ఏపీఎం సంతోష్, అటవీశాఖ బీట్ ఆఫీసర్ వసంత లక్ష్మి తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# దుబ్బాక ప్రజలకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

- దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి





**ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం** దుబ్బాక నియోజకవర్గంలోని దుబ్బాక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ?38 లక్షల విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఆపదలో ఉన్న పేద,మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక భరోసా అందిస్తున్నామని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

# కేటీఆర్ పిలుపుతో కుత్బుల్లాపూర్‌లో ఉద్యమ కార్యాచరణకు శ్రీకారం





**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా 31 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** 1000 రోజుల కాంగ్రెస్ పాలన హామీలు శూన్యం, ప్రజల కష్టాలు అనంతం హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్‌పై సమరశంఖం పూరించాలి ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టేందుకు బీఆర్ఎస్ సమరశంఖం హామీలు ఇచ్చారు.మరిచిపోయారు ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్‌పై సమరభేరి 1000 రోజుల దగా పాలనపై ప్రజల్లోకి వెళ్లాలి ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు ఆరు గ్యారంటీలు ఎక్కడ హామీల అమలు ఏది ప్రజాపాలన కాదు దొంగల పాలన పార్లమెంట్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మా రెడ్డి.కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల పాలనలో ఇచ్చిన హామీలను విస్మరించి, ప్రజా సమస్యలను పట్టించుకోకుండా వైఫల్య పాలన సాగిస్తోందని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ఎండగట్టాలని బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ పిలుపు మేరకు, దుండిగల్ సర్కిల్ గండిమైసమ్మలోని బీఆర్ఎస్ జిల్లా కార్యాలయంలో ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఆధ్వర్యంలో కాంగ్రెస్ 1000 రోజుల పాలనపై కుత్బుల్లాపూర్ నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశానికి బీఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే శ్రీ కేపీ.వివేకానంద్, పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై చేపట్టాల్సిన నిరసన కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

**1000 రోజుల హామీలు మాత్రం గాలిలో**

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తవుతున్నా ప్రజలకు ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా పూర్తిస్థాయిలో అమలు కాలేదని విమర్శించారు. ఆరు గ్యారంటీల నుంచి రైతు భరోసా, రుణమాఫీ, ఉచిత విద్యుత్ వరకు. మహిళలు, విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగులు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందన్నారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంతో పాటు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు, ప్రజా సమస్యలు, ఎన్నికల హామీల అమలు పరిస్థితి, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల ముందుకు తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ ఇప్పటికే కార్యాచరణను ప్రకటించిందన్నారు.కేటీఆర్ పిలుపు మేరకు పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, అనుబంధ సంఘాల నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టాలని పిలుపునిచ్చారు.

**బీఆర్ఎస్ సమరశంఖారావం నిరసన కార్యాచరణ**

తెలంగాణ భవన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ఛార్జ్‌షీట్' విడుదల. నియోజకవర్గ కేంద్రాల్లో ఆరు గ్యారంటీల అమలు వైఫల్యంపై ధర్నాలు, ప్రజలకు 'బాకీ కార్డుల' పంపిణీ.రైతు భరోసా, రుణమాఫీ, ఉచిత విద్యుత్ తదితర సమస్యలపై రైతులతో సమావేశాలు. మహిళలకు నెలకు 2,500 ఆర్థిక సహాయం, కల్యాణ లక్ష్మి కింద తులం బంగారం హామీల అమలులో వైఫల్యంపై మహిళలతో నిరసనలు. సెప్టెంబర్ నిరుద్యోగులు, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్, జాబ్ క్యాలెండర్ తదితర అంశాలపై ధర్నాలు, ఆందోళనలు. ప్రజావాణి కేంద్రాల్లో వినతిపత్రాల సమర్పణ, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలకు మద్దతుగా ఆందోళన కార్యక్రమాలు.ప్రజా సమస్యలపై పోరాటమే లక్ష్యం కాంగ్రెస్ వైఫల్యాలపై సమరమే ధ్యేయం ఈ విస్తృత స్థాయి సమావేశంలో పార్టీ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు, అనుబంధ సంఘాల ప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 21 ఏళ్లు పూర్తి చేసుకున్న కోటగిరి మండల సమాఖ్య.

- సవరించిన బైలా ప్రకారం కోటగిరి మహిళా సమాఖ్య మహాజన సభ.
- మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలుగా ఎం.సుజాత మరోమారు ఏకగ్రీవంగా ఎన్నిక.
- కార్యదర్శిగా ఎం.భాగ్యశ్రీ,కోశాధికారిగా ఎం.గంగాలత ఎన్నిక.
- ఆర్టీసీ బస్సు కొనుగోలుతో కోటగిరి మహిళా సమాఖ్య ప్రగతి.
- 100 శాతం రికవరీ,సైబర్ అవగాహన,డిజిటల్ బుక్ కీపింగ్ లక్ష్యంగా కోటగిరి సమాఖ్య తీర్మానాలు.
- నిరుపేద మహిళలకు మహిళా సంఘాల్లోకి ఆహ్వానం.







**కోటగిరి/ప్రజావాణి:-** నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజక వర్గం ఉమ్మడి కోటగిరి మండల మహిళా సమాఖ్య 21 వ వార్షిక మహాజనసభ సోమవారం సవరించిన బైలా ప్రకారం పలు చర్చలు, తీర్మానాల మధ్య కొనసాగింది.ఈ వార్షిక మహాజన సభ ఏపీఎం జి.భాస్కర్ సమక్షంలో నూతనంగా ఎన్నుకోబడిన మండల మహిళా సమాఖ్య అధ్యక్షురా లు ఎం.సుజాత అధ్యక్షతన,కార్యదర్శి ఎం.భాగ్యశ్రీ,కోశాధికారి ఎం.గంగాలత, కార్యవర్గ సభ్యులతో మహాజన సభ సజావుగా కొనసాగింది.ఈ సభకు ఉమ్మడి మండలంలో ఉన్న అన్ని గ్రామ సంఘాల నుండి ఇద్దరు చొప్పున అధ్యక్ష,కార్యదర్శిలు హాజరయ్యారు.ఈ సందర్భంగా మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ఎం.సుజాత,ఏపీఎం జి.భాస్కర్ మాట్లాడుతూ.కోటగిరి మండల సమాఖ్యను ఏర్పాటు చేసి నేటికి 21 సం.లు పూర్తి చేసుకోవడం అభినందనీయమని అన్నారు.మండల సమాఖ్యకు సంబంధించిన ఆడిట్ రిపోర్టుకు ఆమోదం తెలపడం జరిగిందన్నారు.అలాగే 2026-27 సం.నికి సంబంధించి కార్యాచరణ ప్రణాళికను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు.అందులో భాగంగా రికవరీ పర్సంటేజ్ ను నూటికి నూరు శాతం సాధించాలని,అలాగే సంఘాలలో లేనటువంటి నిరుపేద మహిళలను సంఘంలో చేర్చుకునేలా లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామని తెలిపారు.గత వార్షిక సం.లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మండల సమాఖ్యలకు ఆర్టీసీ బస్సుల కొనుగోలు కొరకు రూ.30 లక్షలు ఇవ్వగా కోటగిరి మండల సమాఖ్య ద్వారా రూ.6 లక్షల కాంట్రిబ్యూషన్ తో కలిపి మొత్తం రూ.36 లక్షల తో ఆర్టీసీ బస్సును కొనుగోలు చేసి ఆర్టీసీకి అప్పగించడం జరిగిందని తెలిపారు.ఈ ఆర్టీసీ బస్సు ద్వారా మండల సమాఖ్యకు ప్రతి నెల అసలు,వడ్డీ రూపంలో రూ.69,840 వస్తున్నాయని.ఈ నిధులలో 50 శాతం ఫిక్స్ డిపాజిట్ రూపంలో ఉంచి మిగతా 50 శాతం మండల సమాఖ్య కార్యక్రమాల నిర్వహణకు ఖర్చులు చేస్తున్నామని తెలిపారు.కోటగిరి మండలంలో ఉన్న ప్రతి మహిళ సైబర్ నేరాల బారిన పడకుండా అవేర్నెస్ కార్యక్రమాలు చేపట్టాలని.అలాగే ప్రతి మహిళ తీసుకున్న అప్పులను సక్రమంగా చెల్లించే విధంగా డిజిటలైజేషన్,బుక్ కీపింగ్ నిర్వహణను పెంచాలనే లక్ష్యంతో ముందుకు వెళ్లాలని అన్ని గ్రామ సంఘాల అధ్యక్షురాళ్లు తీర్మానం చేశారని పేర్కొన్నారు. 2025-26 రిపోర్టు ఆధారంగా కోటగిరి మండల సమాఖ్య ఆదాయం,ఖర్చులు, శిక్షణ,నిర్వహణ ఖర్చులు అన్నీ పోను రూ.1,81,000 లాభం వచ్చినట్లు వారు తెలియజేశారు.ఈ సమావేశంలో కోటగిరి మండల సర్పంచుల ఫోరం కన్వీనర్ బర్ల మధుకర్,కోటగిరి మండల ఎంపీడీవో జి.విష్ణు,మండల మహిళా సమాఖ్య కార్యదర్శి భాగ్యశ్రీ,కార్యవర్గ సభ్యులు,సీసీలు సాయిబాబా,నాగ రాజు,రమేష్,నాగలక్ష్మి,సుజాత, అకౌంటెంట్ రాజు,ఆయా గ్రామ సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు,వివోఏలు,ఐకేపీ సిబ్బంది,మహిళలు పాల్గొన్నారు.

# అయ్యో... ఎమ్మెల్యే గారికి ఏమీ తెలియదంట..!

- ఇసుక ర్యాంపులు, ఉద్యోగాలు, బదిలీలకై వసూళ్ల గురించి తెలియదా..?
- మీ పక్కనే ఉంటూ వసూళ్లకు పాల్పడుతున్నా తెలియదనడం సమంజసమేనా..?
- భద్రాచలం ఎమ్మెల్యే వెంకట్రావ్‌ను బర్తరఫ్ చేయాలి.
- పీఏ కళ్యాణ్ వసూళ్ల వెనుక ఉన్న వారిని వెలికితీయాలి.
- ఎమ్మెల్యే, అతని పీఏ బ్యాంకు లావాదేవీలను బయటపెట్టాలి.
- అసలు నేరస్తులను అరెస్టు చేసి బాధితులకు న్యాయం చేయాలి.
- బంజారా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ జిల్లా చైర్మన్ బానోత్ వీరు నాయక్



**లక్ష్మీదేవిపల్లి/మన ప్రజావాణి (31 ఆగస్టు 26):** అమాయక ప్రజల నుంచి ఉద్యోగాలు, బదిలీల పేరుతో డబ్బులు వసూలు చేసిన భద్రాచలం నియోజకవర్గ శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు పీఏ కొర్ల కళ్యాణ్ కుమార్ వెనుక ఉన్న వారిని వెలికి తీయాలని, అసలు నేరస్తులను అరెస్టు చేసి బాధితులకు న్యాయం చేయాలని బంజారా సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చైర్మన్ బానోత్ వీరు నాయక్ డిమాండ్ చేశారు. ఇంత జరుగుతున్నా ఎమ్మెల్యేకి మాత్రం ఏమీ తెలియదనడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. సోమవారం రోజు లక్ష్మీదేవిపల్లిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాసన సభ్యుడి వద్ద పీఏగా పనిచేస్తూ, ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ వందలాది మంది వద్ద నుంచి కోట్ల రూపాయలు వసూలు చేసి మోసగించాడని, ఇది ఏమాత్రం సహించరానిదన్నారు. అమాయక నిరుద్యోగులు అతని మాటలు నమ్మి లక్షల రూపాయలు అప్పుగా తీసుకువచ్చి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే దగ్గర పనిచేసే పీఏ ఎమ్మెల్యేకు తెలియకుండానే కోట్ల రూపాయలు వసూళ్లకు పాల్పడ్డాడంటే నమ్మశక్యంగా లేదని, దీని వెనుక ఎమ్మెల్యే హస్తం కూడా ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయని అన్నారు. జెన్కో, ట్రాన్స్‌కో, ఐటీసీ వంటి పలు ప్రభుత్వ కంపెనీల్లో పర్మనెంట్ పోస్టుల పేరుతో నకిలీ అపాయింట్‌మెంట్ లెటర్లను సృష్టించి ఇవ్వడం వెనుక ఎవరెవరున్నారనే విషయాలపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంస్థల్లో పనిచేసే ఉద్యోగుల బదిలీలు స్థానిక ఎమ్మెల్యే రికమండేషన్ లేకుండా చేసే అవకాశం లేదని, కాబట్టి దీని వెనుక ఎమ్మెల్యే కూడా ఉన్నారని స్పష్టంగా తెలుస్తోందన్నారు. పీఏతోపాటు ఎమ్మెల్యే, ఆయన బంధువుల బ్యాంకు ఖాతాల లావాదేవీలను పరిశీలించాలని, అవసరమైతే సిట్టింగ్ జడ్జితో విచారణ జరపాలని కోరారు. ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రతినిధి ప్రజలకు మేలు చేయాల్సిందిపోయి పీఏను అడ్డుపెట్టుకుని వసూళ్లు చేశారని, అటువంటి ఎమ్మెల్యేను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. గతంలోనూ గోదావరి ఇసుక ర్యాంప్‌ల విషయంలో ఖమ్మం, నల్గొండ జిల్లాలకు చెందిన పలువురు కాంట్రాక్టర్లు ఎమ్మెల్యేను ఆశ్రయించగా, వారి అవసరాన్ని ఆసరా చేసుకుని వారి వద్ద నుంచి కోట్లల్లో వసూలు చేసినట్లుగా ఆరోపణలు సైతం ఉన్నాయన్నారు. ఎమ్మెల్యే వెంకట్రావు తనకు ఏమీ తెలియనట్లు అమాయకుడిలా వ్యవహరించడం సమంజసమేనా అని ప్రశ్నించారు. అమాయక ప్రజల ఉసురు పోసుకుని పదవిలో కొనసాగాలనుకుంటే భవిష్యత్తు లేకుండా పోతుందని దుయ్యబట్టారు. పీఏ కళ్యాణ్ కుమార్ పోలీసుల ఎదుట లొంగిపోయినట్లు వార్తలు వస్తున్నాయని, దీని వెనుక కూడా ఎమ్మెల్యే హస్తం ఉండవచ్చని, ఎక్కడ తన పేరు ప్రతిష్టలు దెబ్బతింటాయోనని ముందు జాగ్రత్త చర్యగా పీఏ కళ్యాణ్ కుమార్‌ను పోలీసుల ఎదుట లొంగిపోయేలా చేసినట్లు తెలుస్తోందన్నారు. పీఏతోపాటు రాజ్యాంగ పదవిలో ఉన్న ఎమ్మెల్యేను కూడా విచారించాలని కోరారు. తక్షణమే ఈ మొత్తం వసూళ్ల వ్యవహారంపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి బాధితులకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విలేకరుల సమావేశంలో జేఏసీ జిల్లా నాయకులు బానోత్ రమేష్, గుగులోత్ భద్రు, జాటోత్ భరత్, ధరావత్ మురళీకృష్ణ పాల్గొన్నారు.

# సింగరేణి ఎస్టీపీపీ జీఎం నరసింహారావు ఘన సన్మానం

**జైపూర్ ,ఆగస్టు 31, ప్రజావాణి:**సింగరేణి సంస్థలో 39 ఏళ్లపాటు వివిధ హోదాల్లో అంకితభావంతో సేవలు అందించిన సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ (ఎస్టీపీపీ) జనరల్ మేనేజర్ ఎం.నరసింహారావు సోమవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఎస్టీపీపీ పరిపాలనా భవనంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో అధికారులు, ఉద్యోగులు ఆయనను ఘనంగా సన్మానించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్టీపీపీ ఈడీ సిహెచ్. చిరంజీవి మాట్లాడుతూ..సంస్థ అభివృద్ధిలో నరసింహారావు అందించిన సేవలు మరవలేనివని కొనియాడారు. ఆయన శేష జీవితం ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. జూనియర్ ఎగ్జిక్యూటివ్ ట్రైనీగా ఉద్యోగంలో చేరి, స్వయంకృషి, పట్టుదలతో జీఎం స్థాయికి ఎదిగారని పలువురు అధికారులు గుర్తుచేసుకున్నారు. భూగర్భ, ఓపెన్ కాస్ట్ గనులు,



వర్క్‌షాప్‌లు, ఏరియా స్టోర్స్‌లో పనిచేసిన ప్రతీచోటా ఆయన ముద్ర వేశారని తెలిపారు. 2025లో రామగుండం-2 ఏరియా ఇంజనీర్‌గా విశిష్ట సేవలు అందించినందుకు గానూ సంస్థ ఆయనను 'ఉత్తమ అధికారి'గా గుర్తించిందని గుర్తుచేశారు. ఎస్టీపీపీలో మూడో యూనిట్ నిర్మాణ పనులను వేగవంతం చేయడంతో పాటు, సీఎస్సార్ (కార్పొరేట్ సామాజిక బాధ్యత) నిధులతో ప్లాంటు ప్రభావిత గ్రామాల్లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు. అనంతరం నరసింహారావును శాలువాలు, జ్ఞాపికలు, పూలమొక్కలతో సత్కరించారు. ఈ వేడుకలో జీఎం (ఈ అండ్ ఎం) సూర్యనారాయణ రాజు, ఏఐటీయూసీ అసిస్టెంట్ పిట్ సెక్రెటరీ పర్శయ్య, సీఎంఓఏఐ బ్రాంచ్ ప్రెసిడెంట్ డి.పంతులా, ఏజీఎంలు వి.వి.సుధాకర్ రెడ్డి, బి.శ్రీధర్, చీఫ్ కే.శివప్రసాద్, డీజీఎం రాము, పర్సనల్ విభాగాధిపతి ఎస్.వి.రాజేశ్వర్ రావు, అధికారుల సంఘం ప్రతినిధులు వెంకటయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ప్రజలకు ఉచిత కంటి, దంత వైద్య సేవలు విజయవంతం

- ఖమ్మం జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం







**ఖమ్మం బ్యూరో ప్రతినిధి మన ప్రజావాణి** జర్నలిస్టులు, మీడియా సిబ్బంది మరియు సామాన్య ప్రజల ఆరోగ్య పరిరక్షణకు ఖమ్మం జిల్లా ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. సోమవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు గట్టయ్య సెంటర్‌లోని మహారాష్ట్ర బ్యాంక్ పైన రెండో అంతస్తులో ఈ శిబిరం జరుగింది. శిబిరంలో జర్నలిస్టులకు,ప్రజలకు ఉచిత కంటి పరీక్షలు, ఉచిత దంత వైద్య పరీక్షలు, అవసరమైన వైద్య సలహాలు అందించినారు. ఈ వైద్య శిబిరంలో స్మార్ట్ మార్క్స్ విజన్ కంటి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి తారా డెంటల్ ఆసుపత్రి వైద్యులకు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రధానంగా కంటి విభాగంలో దృష్టి సమస్యలు, కంటి సంబంధిత ఇతర సమస్యలను వైద్యులు పరీక్షించి తగిన సూచనలు అందించినారు. అలాగే దంత విభాగంలో పళ్ల సమస్యలు, చిగుళ్ల సమస్యలు, దంతాల శుభ్రత, రూట్ కెనాల్ తదితర సమస్యలకు సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన సలహాలు సూచనలు చేశారు. మీడియా రంగంలో నిరంతరం విధులు నిర్వహించే జర్నలిస్టులు, ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందని ఈ నేపథ్యంలో ప్రెస్ క్లబ్ లో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నిర్వాహకులు తెలిపారు. బిజీ షెడ్యూల్ కారణంగా వైద్య పరీక్షలకు దూరంగా ఉండే మీడియా ప్రతినిధులకు ఈ ఉచిత వైద్య శిబిరం ఎంతగానో ఉపయోగకరంగా ఉంధని పలువురు పేర్కొన్నారు.

# మోసపూరిత హామీలపై సెప్టెంబర్ 1 నుంచి 8 వరకు రాష్ట్రవ్యాప్తంగా BRS నిరసనలు

- 3 వ తారిఖు నాడు చేపట్టే కార్యక్రమానికి BRS పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ,మాజీ - మంత్రి KTR హాజరు
- మాజీ మంత్రి, సూర్యాపేట -ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి

**ప్రజావాణి మిర్యాలగూడ నియోజకవర్గం ఆగస్టు 31**మిర్యాలగూడ: మిర్యాలగూడ పట్టణం రెడ్డి కాలనీలోని BRS పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు , కంచర్ల భూపాల్ రెడ్డి , తిప్పన విజయసింహా రెడ్డి గార్లతో కలిసి సోమవారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన 420 హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1వ తేదీ నుంచి 8వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా BRS పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు



తెలిపారు. 3 వ తారిఖు నాడు చేపట్టే రైతు సదస్సులలో భాగంగా ఆ కార్యక్రమానికి BRS పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ,మాజీ మంత్రి KTR గారు హాజరుఅవుతారని తెలిపారు..ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలపై ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే నిరసన కార్యక్రమాల్లో BRS పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకురావాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు,



కంచర్ల భూపాల్ రెడ్డి, తిప్పన విజయసింహా రెడ్డి గార్లతో పాటు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి,దుర్గంపూడి నారాయణ రెడ్డి,ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి,అన్నబీమోజు నాగార్జున చారి, ధనావత్ చిట్టిబాబు నాయక్,ధనావత్ బాలాజీ నాయక్,కుందూరు వీరకోటి రెడ్డి, కుర్ర సేవ్యా నాయక్, చౌగాని బిక్షం గౌడ్,అమరావతి సైదులు, పాశం నరసింహ రెడ్డి,కొత్త మరేడ్డి, అలాకాని రమణ,సందేషి అంజన్ రాజు, మాలవాత్ రవీందర్ నాయక్,వీణ.షోయబ్,ఎల్లుబెల్లి నాగరాజు, వెంకన్న యాదవ్,రాజబోయిన గోపి యాదవ్, వద్య శివ, BRS పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పౌర హక్కుల అవగాహన కార్యక్రమం

- సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలి మంచాల సిఐ మధు :

**ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆగస్టు 31 (ప్రజావాణి న్యూస్):** నియోజకవర్గం లోని మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో గ్రామపంచాయతీ కార్యా లయంలో మంచాల పోలీస్ స్టేషన్ సిఐ మధు ఆధ్వర్యంలో పౌరహక్కుల అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా గ్రామసర్పంచ్ మానిపాటి శోభకుమార్ ఉపసర్పంచ్ నూకం రాజు ముదిరాజ్ మంచాల ఆర్ ఐ అధికారి సుజాత ప్రజాసంఘాల నాయకుడు కంబాలపల్లి భాస్కర్ ప్రజాగళం దామర భూపాల్ లు మాట్లాడుతూ గ్రామాల్లో జరిగే వివిధ సంఘటనల గు రించి పోలీస్ స్టేషన్ సిఐ మధు దృష్టికి తీసుకువెళ్లారు. ఈసందర్భంగా సిఐ మధు మాట్లాడుతూ ప్రజలు మూఢనమ్మకాలను నమ్మవద్దు ఏదైనా వైద్యం వికటిస్తే మంచి వైద్యుని సంప్రదించి వైద్యం చేయించుకోవాలి అని అన్నారు. వాహనం నడిపే ప్రతిపౌరుడు హెల్మెట్ సీటు బెల్టు ధరించాలి అని అన్నారు. యువకులు మద్యపానానికి డ్రగ్స్ కు దూరంగా ఉండాలి యువకులు మంచి మార్గంలో నడవాలి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి సైబర్ నేరగాలపట్ల అజాగ్రత్తగా ఉండాలని గ్రామంలో గ్రామంలో ఎవరైనా డ్రగ్స్ విక్రయిస్తే తమ దృష్టికి తీసుకురావాలి అని తెలిపారు. కార్యక్రమంలో ఆరుట్ల గ్రామపంచాయతీ జిపిఓ సుహాసిని, అల్లంపల్లి శ్రీనివాస్ గుప్తా, ఆర్ల శ్రీకాంత్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు



# హుజూరాబాద్‌లో టీఆర్‌పీలోకి భారీగా చేరిక

- కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నుంచి 50 మందికి పైగా కార్యకర్తలు చేరిక
- కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన తీన్మార్ మల్లన్న.

**హుజూరాబాద్, ఆగస్టు 31 (ప్రజావాణి):**హుజూరాబాద్ నియోజకవర్గం లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ (టీఆర్‌పీ)లోకి వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలు భారీగా చేరారు. హుజూరాబాద్ మండలం రంగాపూర్, కాట్రపల్లి గ్రామాలకు చెందిన కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన 50 మందికి పైగా కార్యకర్తలు సోమవారం తీన్మార్ మల్లన్న సమక్షంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీలో చేరారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న నూతనంగా పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం పార్టీ బలోపేతం, మండల స్థాయిలో కార్యకలాపాల విస్తరణపై నాయకులు, కార్యకర్తలతో చర్చించారు. ఈ సందర్భంగా



కరీంనగర్ జిల్లా అధ్యక్షురాలు గంగిపెల్లి అరుణ, జిల్లా కార్యదర్శి దాట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో పార్టీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా హుజూరాబాద్ మండల పార్టీ అధ్యక్షుడిగా తిరగమల్ల నాగార్జునను, ప్రధాన కార్యదర్శిగా మాడుగుల రాజును నియమించారు. హుజూరాబాద్ మండల పార్టీ అధ్యక్షుడిగా తనకు బాధ్యతలు అప్పగించినందుకు తిరగమల్ల నాగార్జున తీన్మార్ మల్లన్నకు, పార్టీ జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు కష్టపడి పనిచేస్తానని చెప్పారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీని హుజూరాబాద్ మండలంలోని ప్రతి గ్రామానికి, ప్రతి గడపకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తానని తెలిపారు. పార్టీని రాష్ట్రంలో అధికారంలోకి తీసుకువచ్చే వరకు తీన్మార్ మల్లన్న అడుగుజాడల్లో నడుస్తూ కార్యకర్తలతో కలిసి పనిచేస్తానని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన కరీంనగర్ జిల్లా అధ్యక్షురాలు గంగిపెల్లి అరుణ, జిల్లా కార్యదర్శి దాట్ల శ్రీనివాస్, కొత్తపల్లి మండల అధ్యక్షురాలు ఒర్సు విమల, వేణుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. హుజూరాబాద్ మండలంలో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసి, ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తామని నాయకులు తెలిపారు. గ్రామస్థాయిలో పార్టీ కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజలకు చేరువయ్యేందుకు చర్యలు చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బొడ్డు సురేష్, బొడ్డు దేవదాసు, బొడ్డు శ్రీనివాస్, బొడ్డు సుమన్, బొడ్డు శ్రీను, మైస కుమారస్వామి, మైస శ్రీనివాస్, వేల్పుల శ్రీనివాస్, మైస సంపత్, మైస రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# దండేపల్లి ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా ఆవుల శ్రీనివాస్ ఎన్నిక



**దండేపల్లి, ఆగస్టు 31 (సక్రమ ప్రజావాణి):** దండేపల్లి మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని జిల్లా ఇన్‌చార్జిలింగంపల్లి శ్రీనివాస్ మాదిగ, నియోజకవర్గ ఇన్‌చార్జి చిప్పకుర్తి మల్లేష్, మండల సీనియర్ నాయకులు లింగంపల్లి బాపు, బచ్చల అంజన్న, బచ్చల సుభాష్, కొల్లూరి సతీష్‌ల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఆవుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా జిల్లపెల్లి వినయ్‌రాజ్, కార్యదర్శిగా శతరాజీ వినోద్, ఉపాధ్యక్షుడిగా చిన్నయ్య, అధికార ప్రతినిధిగా నాతరి రమేష్ ఎన్నికయ్యారు. మండల ఇన్‌చార్జిలుగా తగరపు సత్యం, మల్యాల శ్రీనివాస్, కొల్లూరి రవి, కొల్లూరి రమేష్‌లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన మండల అధ్యక్షుడు ఆవుల శ్రీనివాస్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ సమష్టిగా కృషి చేస్తానని తెలిపారు. తనపై నమ్మకంతో అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ హామీల వైఫల్యాలపై పోరుబాటకు సిద్ధం కావాలి

- బీఆర్ఎస్ శ్రేణులకు మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి దిశానిర్దేశం

**ప్రజావాణి జిల్లా ప్రతినిధి పెద్దపల్లి, ఆగస్టు 31:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ చేపట్టనున్న పోరుబాట కార్యక్రమాలను విజయవంతం చేయాలని పెద్దపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పెద్దపల్లి పట్టణంలోని ఆర్ఆర్ గార్డెన్‌లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో నిర్వహించిన ప్రత్యేక అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. సుమారు మూడు గంటల పాటు సాగిన సమావేశంలో సెప్టెంబర్ 2 నుంచి చేపట్టనున్న పోరుబాట కార్యక్రమాలపై పార్టీ శ్రేణులకు సమగ్ర దిశానిర్దేశం చేశారు.
కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీల్లో ఎన్ని అమలయ్యాయి, ఇంకా ఏ హామీలు పెండింగ్‌లో ఉన్నాయనే అంశాలను ప్రజలకు వివరించాలని సూచించారు. సెప్టెంబర్ 2న ఆరు గ్యారెంటీల అమలులో వైఫల్యంపై ధర్నా, సెప్టెంబర్ 3న



రైతు సమస్యలపై సదస్సులు, సెప్టెంబర్ 4న మహిళలు, వికలాంగులతో ప్రత్యేక కార్యక్రమాలు, సెప్టెంబర్ 5న విద్యార్థులు, యువత సమస్యలపై ర్యాలీలు నిర్వహించాలని తెలిపారు.
అదేవిధంగా గ్రామీణ, పట్టణ సమస్యలపై నిరసనలు, ప్రజావాణి కేంద్రాల్లో వినతిపత్రాల సమర్పణ, జిల్లా స్థాయి ప్రెస్‌మీట్లు నిర్వహించాలని సూచించారు. సెప్టెంబర్ 10న ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు చేపట్టనున్న పోరాటాలకు బీఆర్ఎస్ పూర్తి సంఘీభావం ప్రకటించాలని పిలుపునిచ్చారు. ప్రతి గ్రామం, మండలంలో ప్రజా సమస్యలను గుర్తించి, కాంగ్రెస్ ప్రభుత్వ



వైఫల్యాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని దాసరి మనోహర్ రెడ్డి సూచించారు. మండలం నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పోరుబాట కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మాజీ జెడ్ పి టి సి వంగల తిరుపతిరెడ్డి మాజీ ఎం పి పి నూనెటి సంపత్ కౌన్సిలర్ వెన్నం రవీందర్ మాజీ ఎం పి టి సి మార్కు లక్ష్మణ్ పట్టణ, మండల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కౌన్సిలర్లు, సర్పంచులు, యువజన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నంగునూరు మండలంలో ప్రజావాణికి 10 ఫిర్యాదులు



**నంగునూరు, ఆగస్టు 31 (ప్రజావాణి):**నంగునూరు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చి ఫిర్యాదులను సమర్పించారు. ఈ సందర్భంగా భూ సమస్యలు, గృహ నిర్మాణం, ప్రభుత్వ పథకాలు, ఇతర సమస్యలకు సంబంధించి ప్రజలు వినతిపత్రాలు అందజేశారు. ప్రజావాణిలో మొత్తం 10 ఫిర్యాదులు అందినట్లు ఎంపీడీవో సీహెచ్ శ్రీనివాస్, తహసీల్దార్ ప్రవీణ్‌రెడ్డి తెలిపారు. ఇందులో తహసీల్దార్ కార్యాలయానికి సంబంధించి 6, హౌసింగ్ శాఖకు 3, ఎంపీడీవో కార్యాలయానికి సంబంధించి 1 ఫిర్యాదు వచ్చినట్లు పేర్కొన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన ఫిర్యాదులను సంబంధిత శాఖల అధికారులకు పంపించి, సమస్యలను పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు తోనే అభివృద్ధి

- ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు.



**కమాన్ పూర్, మన సమగ్ర ప్రజావాణి ఆగస్టు 31.**రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతోనే నియోజకవర్గ మరియు కమాన్ పూర్ మండలం అభివృద్ధి చెందుతుందని ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు అన్నారు. సోమవారం ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన చేశారు. జూలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు నరిగె వెంకటమ్మ పర్వతాలు ఇందిరమ్మ ఇంటి ముగ్గు కార్యక్రమానికి కమాన్ పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ వైనాల రాజు హాజరు కావడం జరిగింది. ఈ సందర్భంగా నరిగ వెంకటమ్మ గత పది సంవత్సరాల కాలంగా డబుల్ బెడ్ రూమ్ కోసం ఎన్ని అర్జీలు పెట్టుకున్నప్పటికీ తమకు అవకాశం రాలేదని మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లడంతో ఏఎంసీ చైర్మన్ వైనాల రాజు అదే విధంగా ఇందిరమ్మ కమిటీ చైర్మెన్ భూస తిరుపతి బొజ్జ సతీష్,శ్యామల,బండి సౌమ్య,ఇరువురాల కుమార్, ల తోపాటు వార్డు మెంబర్ చొప్పరి సంతోష్, వేముల సత్యనారాయణ జూలపల్లి గ్రామ కార్యదర్శి సదానందం,హౌసింగ్ ఏఈ రేఖ,ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఎఎంసి చైర్మన్ వైనాల రాజు మాట్లాడుతూ.. పేదవారి సొంత ఇంటి కలలు నెరవేర్చాలని లక్ష్యంతో శ్రీధర్ బాబు ముందుచూపుతోటి జూలపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి ముగ్గు కార్యక్రమం చేపట్టడం జరిగిందని,తద్వారా అర్హులైన పేద వారందరికీ ఇండ్ల మంజూరి విడతల వారిగా చేస్తామని జూలపల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని చెప్పడం జరిగింది.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందచేత



ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం చేగుంట మండలంలోని చేగుంట మండలం లబ్ధిదారుల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గారితో కలిసి లబ్ధిదారులకు చెక్కులు అందజేసిన చేగుంట మండల బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు నారాయణరెడ్డి. ఈ కార్యక్రమంలో చేగుంట టౌన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎర్ర యాదగిరి,బాపురెడ్డి, చేగుంట మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన 150 బియ్యం సంచులు స్వాధీనం



ప్రజావాణి,నంగునూరు ఆగస్టు 31: నమ్మదగిన సమాచారం మేరకు రాజగోపాల్‌పేట పోలీసులు, సిద్దిపేట టాస్క్‌ఫోర్స్ సిబ్బంది సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో అక్రమంగా నిల్వ ఉంచిన బియ్యం సంచులను స్వాధీనం చేసుకున్నారు. సోమవారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో నంగునూరు మండలం రాంచంద్రాపూర్ మధిర గ్రామంలో పోలీసులు తనిఖీలు చేపట్టారు. గ్రామానికి చెందిన మోతె సాయి తరుణ్ (24) ఇంటి ఆవరణలోని రేకుల షెడ్‌లో, అలాగే ఇంటి ముందు అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 150 సంచుల బియ్యాన్ని పోలీసులు గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.స్వాధీనం చేసుకున్న బియ్యాన్ని తదుపరి చర్యల నిమిత్తం సివిల్ సప్లైస్ శాఖ అధికారులకు అప్పగించినట్లు రాజగోపాల్‌పేట పోలీస్ స్టేషన్ ఎస్ఐ వివేక్ తెలిపారు. బియ్యాన్ని అక్రమంగా నిల్వ ఉంచిన ఘటనపై సివిల్ సప్లైస్ అధికారులు నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు.అక్రమంగా బియ్యం నిల్వ చేయడం, తరలించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.

## చేపల వేటకు వెళ్లి వలస కూలీ మృతి



మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 31, ప్రజావాణి: చేపల వేటకు వెళ్లి చెరువులో మునిగి ఝార్ఖండ్ రాష్ట్రం ఫలామౌ జిల్లా చీలిభర్వాపి గ్రామానికి చెందిన చోటు భయ్యాన్ (26) వలస కూలి మృతి చెందిన సంఘటన మంథనిలో వెలుగులోకి వచ్చింది.స్థానికులు పోలీసుల వివరాలు ప్రకారం అడవి సోమనపల్లి వద్ద సిద్ధార్థ కన్స్ట్రక్షన్ నిర్మాణం చేపడుతుంది ఇందులో జార్ఖండ్ కు చెందిన కూలీలు పనిచేస్తున్నారు. సోమవారం ఉదయం అయిదుగురు కూలీలు కలిసి పక్కనే ఉన్న చెరువులో చేపల వేటకు వెళ్లారు. చేపలు పడుతున్న సమయంలో ఇద్దరు చెరువులో మునిగిపోయారు. అందులో ఒకరు బయటకు రాగా చోటు భయ్యాన్ (26) నీటిలో మునిగిపోయాడు వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని బయటకు తీశారు.

## సర్వే నంబర్ 564 భూమిని 565లో కలిపి చూపించారు

● ప్రజావాణిలో అర్జీ సమర్పించిన పి. నర్సయ్య



ప్రజావాణి,నంగునూరు, ఆగస్టు 31:తన భూమికి సంబంధించిన సర్వే విషయంలో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్ల అన్యాయం జరుగుతోందని ఆరోపిస్తూ పి. నర్సయ్య సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో అధికారులకు ఫిర్యాదు చేశారు. తనకు న్యాయం చేయాలని కోరుతూ లిఖితపూర్వకంగా అర్జీ సమర్పించారు.తన ఫిర్యాదులో పేర్కొన్న వివరాల ప్రకారం.. గట్ల మల్లాల గ్రామంలోని సర్వే నంబర్ 564లో తనకు సంబంధించిన భూమి ఉందని చెప్పారు. మండల సర్వేయర్ భూమిని సర్వే చేసి సర్వే నిర్ధారణ క్రమంలో తన భూమిలోని కొంత భాగాన్ని సర్వే నంబర్ 565లో కలిపి చూపించారని ఆయన ఆరోపించారు. దీంతో తన భూమిపై హక్కులకు ఇబ్బందులు ఏర్పడే పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. కొంతకాలంగా సర్వే రిపోర్టును ఇవ్వాలని అధికారులను కోరుతున్నప్పటికీ రిపోర్టు అందించలేదని నర్సయ్య పేర్కొన్నారు. సర్వే రికార్డులను పరిశీలించి వాస్తవ పరిస్థితులను నిర్ధారించాలని కోరారు. అవసరమైతే తిరిగి సర్వే నిర్వహించి తన భూమి హద్దులను స్పష్టంగా నిర్ధారించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మండల సర్వేయర్ నిర్వహించిన సర్వేకు సంబంధించిన రికార్డులు, నివేదికలను పరిశీలించి న్యాయబద్ధంగా సమస్యను పరిష్కరించాలని కోరారు. తనకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ప్రజల నుంచి అందే ఫిర్యాదులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా భూ వివాదాలకు సంబంధించిన అంశాల్లో రికార్డులను సమగ్రంగా పరిశీలించి పారదర్శకంగా నిర్ణయం తీసుకోవాలని నర్సయ్య కోరారు. ప్రజావాణిలో సమర్పించిన తన అర్జీపై అధికారులు త్వరితగతిన స్పందించి న్యాయం చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## నాచారం ఎచ్ ఎం టి నగర్ పెద్ద చెరువు దెబ్బతిన్న మానహోల్స్ ను మరమ్మత్తు చేపట్టాలి



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా 31 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి ) హెచ్‌ఎంటీ నగర్ పెద్ద చెరువు వద్ద దెబ్బతిన్న మ్యాన్‌హోల్స్‌కు తక్షణమే మరమ్మతులు చేపట్టాలి హెచ్‌ఎంటీ నగర్ పెద్ద చెరువు ఇందిరానగర్ వైపు చెరువు కట్ట పక్కన గతంలో నిర్మించిన ట్రంక్ లైన్‌కు సంబంధించిన మ్యాన్‌హోల్స్ మూతలు చెరువు సుందరీకరణ పనుల్లో భాగంగా భారీ వాహనాల రాకపోకల కారణంగా పలు ప్రాంతాల్లో దెబ్బతిన్నాయి. కొన్ని మ్యాన్‌హోల్స్ పూర్తిగా కూలిపోవడంతో ఇందిరానగర్ ప్రాంతంలోని డ్రైనేజీ నీరు రివర్స్ వచ్చే పరిస్థితి ఏర్పడుతోంది.ఈ సమస్యను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి భారత రాష్ట్ర సమితి నాయకులు సాయి జెన్ శేఖర్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తా దృష్టికి తీసుకెళ్లారు. దెబ్బతిన్న మ్యాన్‌హోల్స్‌ను తక్షణమే పరిశీలించి, వాటిలో పేరుకుపోయిన పూడికను తొలగించడంతో పాటు మ్యాన్‌హోల్ నిర్మాణాలను మరమ్మతు చేసి, ఇందిరానగర్‌లో డ్రైనేజీ రివర్స్ సమస్యను పరిష్కరించాలని కోరారు.సమస్యపై స్పందించిన జోనల్ కమిషనర్ రాధిక గుప్తా జలమండలి ఈడీ శ్రీమతి పంకజ గారితో వెంటనే మాట్లాడి, మ్యాన్‌హోల్స్‌లో పేరుకుపోయిన పూడికను తొలగించే పనులతో పాటు అవసరమైన మరమ్మతులు తక్షణమే చేపట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు

## ఇల్లంతకుంటలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నూతన మండల కమిటీలు ఏకగ్రీవం

- సెప్టెంబర్ 9 వరంగల్ జాతీయ మహాసభను విజయవంతం చేయాలి
- వర్గీకరణ ఉద్యమంలో ప్రతి మాదిగ బిడ్డ భాగస్వామి కావాలి





పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగాలి
ఎమ్మార్పీఎస్ కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంద రాజు మాదిగ

ఇల్లంతకుంట, ఆగస్టు 31 : మాదిగల హక్కుల సాధన కోసం పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చేపట్టిన ఉద్యమ స్ఫూర్తితో ప్రతి కార్యకర్త ముందుకు సాగాలని ఎంఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇంజం వెంకటస్వామి మాదిగ, కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంద రాజు మాదిగ పిలుపునిచ్చారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలోని సీతారాముల కల్యాణ మండపం హాలులో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నూతన మండల కమిటీల ఎన్నిక కోసం సమావేశం నిర్వహించారు.ఇల్లంతకుంట మండల ఇన్‌చార్జి మారేపల్లి శ్రీనివాస్ మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి ఎంఎస్‌పీ రాష్ట్ర అధ్యక్షుడు ఇంజం వెంకటస్వామి మాదిగ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంద రాజు మాదిగ, జాతీయ నాయకుడు రుద్రారపు రాంచంద్రం మాదిగ, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి దేవునూరి రవీందర్ మాదిగ, మాజీ ఎంఎస్‌పీ మండల అధ్యక్షుడు గుండ్ల గణపతి తదితరులు విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఇంజం వెంకటస్వామి మాదిగ, మంద రాజు మాదిగ మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఉద్యమ చరిత్రను వివరించారు. మాదిగల హక్కులు, సామాజిక న్యాయం, వర్గీకరణ సాధన కోసం మందకృష్ణ మాదిగ దశాబ్దాలుగా చేస్తున్న పోరాటం పీడిత వర్గాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమం ద్వారా అనేక హక్కులు, సంక్షేమ ఫలాలు సాధించేందుకు జరిగిన పోరాటాలను కార్యకర్తలకు వివరించారు.

డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, సావిత్రిబాయి పూలే, సంత్ రవిదాస్, పెరియార్, బాబు జగ్జీవన్‌రామ్ వంటి మహనీయులు చూపిన సామాజిక న్యాయ మార్గంలో ప్రతి ఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. పీడిత వర్గాల అభ్యున్నతి కోసం ప్రభుత్వాలు ప్రకటించే సంక్షేమ పథకాలు అర్హులైన వారికి పూర్తిస్థాయిలో అందేలా కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు.

సమాజంలో ఇంకా కొనసాగుతున్న అంటరానితనం, వివక్ష నిర్మూలనకు ప్రతి మాదిగ బిడ్డ ఒక శక్తిగా తయారై ఉద్యమంలో భాగస్వామి కావాలని అన్నారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ భవిష్యత్తులో చేపట్టబోయే పోరాటాల్లో ప్రతి కార్యకర్త అంకితభావంతో పాల్గొని ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

వర్గీకరణ పోరాట బాటలో తమ ప్రాణాలను అర్పించిన మాదిగ అమరవీరులను ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు స్మరించుకున్నారు. వారి త్యాగాలను గుర్తు చేసుకుంటూ కొద్దిసేపు మౌనం పాటించి ఘనంగా నివాళులర్పించారు.

అదేవిధంగా సెప్టెంబర్ 9న వరంగల్‌లో జరగనున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ జాతీయ మహాసభను విజయవంతం చేయాలని నాయకులు కోరారు. మండలంలోని అన్ని గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, యువత, మహిళలు మహాసభకు తరలివచ్చేలా నూతన కమిటీలు ప్రత్యేకంగా కృషి చేయాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన కమిటీ బాధ్యులు సంఘం నిర్దేశించిన దుస్తుల నియమావళిని తప్పనిసరిగా పాటిస్తూ క్రమశిక్షణతో పనిచేయాలని గుర్తుచేశారు.

నూతన మండల కమిటీలు ఏకగ్రీవంగా ఎన్నిక

సమావేశం అనంతరం ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ నూతన మండల కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీ

మండల అధ్యక్షుడు -- మారేపల్లి ప్రవీణ్ మాదిగ
అధికార ప్రతినిధి -- కన్నూరు కుమార్ మాదిగ
ప్రధాన కార్యదర్శి -- మేకల రాజు మాదిగ
ఉపాధ్యక్షులు -- మాడుగుల కుమార్ మాదిగ, చలికోమల రాజయ్య మాదిగ

ఎంఎస్‌పీ నూతన మండల కమిటీ

మండల అధ్యక్షుడు -- మారేపల్లి సదయ్య మాదిగ
అధికార ప్రతినిధి -- గుండ్ల కుమారస్వామి మాదిగ
ప్రధాన కార్యదర్శి -- కన్నూరు నరేష్ మాదిగ
ఉపాధ్యక్షులు -- మారేపల్లి నాగరాజు మాదిగ, బొడ్డు తిరుపతి మాదిగ

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు మోతే మహేందర్ మాదిగ, మారేపల్లి సంపత్ మాదిగ, సంపత్ డీలర్‌తో పాటు వివిధ గ్రామాల అధ్యక్షులు, అధికార ప్రతినిధులు, ప్రధాన కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నూతనంగా ఎన్నికైన మండల కమిటీ బాధ్యులకు నాయకులు అభినందనలు తెలియజేస్తూ, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆశయాలకు అనుగుణంగా గ్రామస్థాయి నుంచి ఉద్యమాన్ని మరింత బలోపేతం చేసి మాదిగల హక్కుల సాధన కోసం నిరంతరం పనిచేయాలని ఆకాంక్షించారు.

-- మారేపల్లి శ్రీనివాస్ మాదిగ

ఇల్లంతకుంట మండల ఇన్‌చార్జి, కరీంనగర్ జిల్లాకావాలంటే దీనికి మరింత ఆకర్షణీయమైన ప్రధాన శీర్షిక, రెండు ఉపశీర్షికలు మరియు "మన ప్రజావాణి" పత్రిక శైలిలో ప్రత్యేక రూపం కూడా తయారుచేస్తాను.

## పేరుకే నూతన పంచాయతీ తీరని మౌలిక వసతుల కొరత

- బాకర్ ఫారంలో పడకేసిన పాలన.ప్రజావాణిని ఆశ్రయించిన సర్పంచ్ శ్రీనివాస రావు.
- పారిశుధ్య కార్మికులు లేక పేరుకుపోతున్న చెత్తకుప్పలు. అధికారుల నిర్లక్ష్యంపై సర్పంచ్ ఆగ్రహం.
- మౌలిక వస్తువుల కల్పన,నియామకాల కోసం అధికారులకు సర్పంచ్ విన్నపం.



కోటగిరి/ప్రజావాణి:-నూతన పంచాయతీని ఏర్పాటు చేశా రు కానీ గ్రామ మౌలిక వసతుల కల్పన,నూతన నియామక ప్రక్రియలను మరిచారని పోతంగల్ మండలంలోని బాకర్ ఫారం సర్పంచ్ కనకమెడల శ్రీనివాసరావు ఆవేదన వ్యక్తం చేశారా. సోమవారం ఆయన పోతంగల్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ప్రజావాణిలో నూతనంగా ఏర్పడిన గ్రామంలో నెలకొన్న పలు అంశాలు సమస్యల పైన సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కనకమెడల శ్రీనివాసరావు మాట్లాడుతూ.గతంలో హెగ్డోలి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న బాకర్ ఫారం గ్రామాన్ని పరిపాలన సౌలభ్యం పేరిట నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసి సర్పంచ్ ఎన్నికలు నిర్వహించారని.ఈ ఎన్నికల అనంతరం గ్రామ అభివృద్ధిని అధికారులు మరిచారని ఆయన వాపోయారు.నూతన పంచాయతీకి ఇంతవరకు ఒక్క పారిశుధ్య కార్మికుడిని కూడా నియమించ లేదని,చెత్త సేకరణకు కనీసం చిన్న వాహనం కూడా లేదని, అయినా ప్రతిరోజూ చెత్త వేయొద్దంటూ అధికారులు ఆదేశా లు జారీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికులు లేకపోవడంతో గ్రామంలో పారిశుధ్య పనులు చేపట్టడం కష్టంగా మారి చెత్తకుప్పలు పేరుకుపోతున్నాయని.దీని ప్రభావం వీధిలైట్లు,తాగునీటి సరఫరాపైనా పడిందని.లైట్లు వెలగక, తాగునీటి మోటార్లు,కాల్వల నిర్వహణకు మనిషి లేక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపా రు.గ్రామానికి పూర్తిస్థాయి కార్యదర్శిని నియమించకుండా ఇంచార్జ్ కార్యదర్శుల తో కాలం గడుపుతున్నారని తెలిపా రు.ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ లేక కూలీలకు పనులు చూపించడం లేదని.15వ ఆర్థిక సంఘం నిధులు కూడా పూర్తిస్థాయిలో జమ కాలేదని సర్పంచ్ పేర్కొన్నారు.గ్రామా లను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలంటూ అధికారులు ప్రగల్భాలు పలుకుతున్నారే తప్ప.విభజన తర్వాత కనీస వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. కార్మికుల నియామకం కోసం పలుమార్లు మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేక దిక్కుతోచని పరిస్థితుల్లో ప్రజావాణిని ఆశ్రయించామని.ఇప్పటికైనా అధికారులు స్పందించి యుద్ధ ప్రాతిపదికన పంచాయతీ కార్మికులతో పాటు కార్యదర్శి,ఫీల్డ్ అసిస్టెంట్ లను నియ మించి గ్రామ సమస్యలు పరిష్కరించాలని ఆయన కోరారు.

## క్రీడలతో విద్యార్థుల్లో ఆరోగ్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం పెరుగుతుంది-ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

ప్రజావాణి దుబ్బాక నియోజకవర్గం70వ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో అక్బర్‌పేట్--భూంపల్లి,దుబ్బాక మండలాల స్థాయి క్రీడోత్సవాలు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు.భూంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మహాత్మా జ్యోతిబాపూలే విద్యాలయాల్లో 70వ పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో అక్బర్‌పేట్--భూంపల్లి, దుబ్బాక మండలాలకు సంబంధించిన మండల స్థాయి క్రీడోత్సవాలను దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మనకు ఎన్ని ఆస్తులు,సంపదలు ఉన్నా ఆరోగ్యం లేకపోతే అవన్నీ శూన్యమేనని అన్నారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడలకు కూడా సమాన ప్రాధాన్యత ఇవ్వాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సూచించారు.ప్రతిరోజూ కొంత సమయం వ్యాయామం చేయడంతో పాటు వివిధ క్రీడల్లో పాల్గొనడం ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక ఉల్లాసం,ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ పెరుగుతాయని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు.ప్రస్తుతం పిల్లల్లో సెల్‌ఫోన్ వినియోగం పెరిగిపోతున్న నేపథ్యంలో తల్లిదండ్రులు తమ పిల్లలను క్రీడలు, ఆటల వైపు ప్రోత్సహించాలని కోరారు.ఒకప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి ఒక్కరూ వ్యవసాయ పనులు,సైకిల్ తొక్కడం వంటి శారీరక శ్రమలో పాల్గొనేవారని, ప్రస్తుతం శారీరక శ్రమ తగ్గిపోవడంతో బీపీ, షుగర్ వంటి అనేక అనారోగ్య సమస్యలు పెరుగుతున్నాయని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు.చదువు ఎంత ముఖ్యమో పిల్లల ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు.పాఠశాలల్లో క్రీడలను మరింత ప్రోత్సహించడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు,జనరల్



నాలెడ్జ్, కంప్యూటర్ విద్యతో పాటు ప్రస్తుతం వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి ఆధునిక సాంకేతికతపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మంచి గ్రౌండ్లు, తరగతి గదులు,అర్హత కలిగిన ఉపాధ్యాయులు, పీఈటీలు అందుబాటులో ఉన్నారని తెలిపారు.తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలపై మరింత శ్రద్ధ చూపించి, తమ పిల్లలను క్రీడలు మరియు ఇతర కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని కోరారు.ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పాఠశాలలను మరింత అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. పాఠశాలల్లో ఉన్న చిన్నచిన్న సమస్యలను అందరూ కలిసి పరిష్కరించుకుంటే విద్యార్థులకు మరింత మెరుగైన విద్యా వాతావరణం కల్పించవచ్చని తెలిపారు.మండల స్థాయి క్రీడోత్సవాల్లో పాల్గొంటున్న విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో





పోటీపడి ప్రతిభను చాటుకోవాలని, భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి తమ పాఠశాలకు, తల్లిదండ్రులకు, ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఆకాంక్షించారు.

# కొండాపూర్ మండలంలో అక్రమాల 'వెంచరులు'!

- అనుమతులు లేకుండానే నిర్మాణాలు.. నిబంధనలకు విరుద్ధంగా లేఅవుట్లు
- ఫిర్యాదులు వెల్లువెత్తినా.. చర్యలు శూన్యమంటున్న ప్రజలు.
- అధికారుల నిర్లక్ష్యమా..? అండదండలా..? కలెక్టర్ జోక్యం చేసుకోవాలని డిమాండ్.





**కొండాపూర్, ఆగస్టు 31(ప్రజావాణి):** కొండాపూర్ మండలంలో అక్రమ నిర్మాణాలు, అనుమతులు లేని వెంచర్లు, నిబంధనలకు విరుద్ధంగా జరుగుతున్న నిర్మాణాలపై తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. మండలంలోని మల్కాపూర్, మల్లేపల్లి, మన్సాన్‌పల్లి, మునిదేవునిపల్లి తదితర గ్రామ పంచాయతీల పరిధిలో నిబంధనలు పాటించకుండా నిర్మాణాలు, వెంచర్లు కొనసాగుతున్నాయనే ఫిర్యాదులు అధికారుల దృష్టికి వెళ్లినప్పటికీ చర్యలు కనిపించడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు.

హైలైట్స్

అనుమతులు లేకుండానే నిర్మాణాలు?

పంచాయతీ అనుమతులు, ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా కొన్ని నిర్మాణాలు కొనసాగుతున్నాయనే ఆరోపణలు.

అనుమతికి మించి అదనపు అంతస్తులు!

అనుమతి పొందిన నిర్మాణాలకు మించి అదనపు నిర్మాణాలు చేపడుతున్నారనే ఫిర్యాదులు.

వెంచర్లకు నిబంధనలు వర్తించవా?

లేఅవుట్ అనుమతులు, రహదారులు, ఓపెన్ స్పేస్ తదితర నిబంధనలపై ప్రశ్నలు.

ఫిర్యాదులు ఎన్నో.. చర్యలు ఎన్నడో?

అధికారులకు, ప్రజావాణిలో ఫిర్యాదులు చేసినా సమస్య పరిష్కారం కాలేదని స్థానికుల ఆవేదన.

పంచాయతీ ఆదాయానికి గండి?

అనుమతులు, రుసుములు, పన్నుల విషయంలో ప్రభుత్వానికి రావాల్సిన ఆదాయంపై సందేహాలు.

రాజకీయ అండదండలున్నాయా?

అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్న నేపథ్యంలో స్థానికుల్లో పలు అనుమానాలు.

కలెక్టర్ జోక్యం తప్పనిసరి

ప్రత్యేక బృందంతో సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తేవాలని ప్రజల డిమాండ్.

నిబంధనలకు నీళ్లొదిలారా?

కొన్ని ప్రాంతాల్లో నిర్మాణాలకు అవసరమైన అనుమతులు తీసుకున్నప్పటికీ వాటికి మించి నిర్మాణాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఖాళీ స్థలాలకు ఇంటి నంబర్లు, నిర్మాణాలకు అనుమతులు, పంచాయతీ నిబంధనల అమలు వంటి అంశాలపై కూడా స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

వెంచర్లపై పర్యవేక్షణ ఏదీ?

ప్రైవేట్ వెంచర్ల విషయంలో సంబంధిత శాఖల అనుమతులు, లేఅవుట్ నిబంధనలు, రహదారులు, ఓపెన్ స్పేస్, డ్రైనేజీ వంటి అంశాలను పరిశీలించాల్సి ఉంటుంది. అయితే కొన్ని ప్రాంతాల్లో ఇవేవీ పట్టించుకోకుండా వెంచర్లు ఏర్పాటు చేస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఇలాంటి వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేసే సామాన్య ప్రజలు భవిష్యత్‌లో ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

వార్తలు వచ్చినా.. ఫిర్యాదులు చేసినా..

అక్రమ నిర్మాణాలపై గ్రామ పంచాయతీ స్థాయి నుంచి జిల్లా స్థాయి అధికారుల వరకు ఫిర్యాదులు చేసినట్లు పలువురు స్థానికులు చెబుతున్నారు. పత్రికల్లో వార్తలు ప్రచురితమైనా, ప్రజావాణిలో ఫిర్యాదులు చేసినా సంబంధిత నిర్మాణాలపై స్పష్టమైన చర్యలు కనిపించడం లేదని వారు ప్రశ్నిస్తున్నారు.

'ఎవరి అండ?' అనే చర్చ

అక్రమ నిర్మాణాలు నిరంతరం కొనసాగుతున్నాయనే ఆరోపణల నేపథ్యంలో అధికారుల పర్యవేక్షణ లోపమా? లేక రాజకీయ అండదండలున్నాయా? అనే చర్చ మండలంలో సాగుతోంది. అయితే ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధుల అధికారిక వివరణ రావాల్సి ఉంది.

సమగ్ర విచారణకు డిమాండ్.

కొండాపూర్ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో నిర్మాణాలు, వెంచర్లు, లేఅవుట్లపై ప్రత్యేక తనిఖీలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. అనుమతులు, రుసుములు, లేఅవుట్ నిబంధనలు, పంచాయతీ ఆదాయం తదితర అంశాలను రికార్డుల ఆధారంగా పరిశీలించాలని డిమాండ్ చేస్తున్నారు.

అక్రమ నిర్మాణాలు నిజమే అయితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలి. ఆరోపణలు నిరాధారమైతే వాస్తవాలను ప్రజలకు వెల్లడించాలి. సమగ్ర విచారణతోనే ఈ అనుమానాలకు తెరపడుతుందని స్థానికులు అంటున్నారు.

ఇప్పుడు ప్రశ్నలు ఇవే..

అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట ఎప్పుడు?

అనుమతులు లేని వెంచర్లపై చర్యలు ఎప్పుడు?

పంచాయతీ ఆదాయానికి నష్టం జరిగిందా?

ఫిర్యాదులపై అధికారులు ఏం చేశారు?

అక్రమాల వెనుక ఎవరి హస్తం ఉంది?

కలెక్టర్ విచారణకు ఆదేశిస్తారా?

జిల్లా యంత్రాంగం స్పందించే వరకు ఈ ప్రశ్నలు కొండాపూర్ ప్రజల్లో కొనసాగుతూనే ఉంటాయా..?

# రోడ్డు కోసం.. బీఆర్ఎస్ పాదయాత్ర..

- వెల్దుర్తి--పిల్లికొట్టాల డబుల్ రోడ్డుకు తక్షణమే నిధులు విడుదల చేయాలి..
- మంజూరైన నిధులను కాంగ్రెస్ ప్రభుత్వం రద్దు చేసింది..
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి,మెదక్ జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో కదిలిన బీఆర్ఎస్ శ్రేణులు.. డీఆర్వోకు వినతిపత్రం.




**పజావాణి దుబ్బాక నియోజకవర్గం** మెదక్ జిల్లా వెల్దుర్తి--పిల్లికొట్టాల మధ్య డబుల్ రోడ్డు నిర్మాణం చేపట్టి ప్రజల రవాణా కష్టాలు తీర్చాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో సోమవారం భారీ పాదయాత్ర నిర్వహించారు. నర్సాపూర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సునీతాలక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మాదేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ యాదవ రెడ్డి,బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శివంపేట మండలం పోతులగూడెం నుంచి కలాన్ శెట్టిపల్లి వరకు పాదయాత్ర చేపట్టారు. అనంతరం అక్కడి నుంచి కార్ల ర్యాలీగా మెదక్ జిల్లా కలెక్టరేట్‌కు చేరుకున్నారు. జిల్లా కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో డీఆర్వో అంబాదాసును కలిసి వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా నర్సాపూర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి సునీతాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. వెల్దుర్తి--పిల్లికొట్టాల రహదారి అధ్వానంగా మారడంతో నిత్యం రాకపోకలు సాగించే ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ మార్గంలోని గ్రామాల ప్రజలు విద్య, వైద్యం, వ్యవసాయం, వ్యాపారం తదితర అవసరాల కోసం ఈ రహదారిపైనే ఆధారపడుతున్నారని పేర్కొన్నారు. రహదారి పరిస్థితి అధ్వానంగా ఉండటంతో వర్షాకాలంలో ప్రజల ఇబ్బందులు మరింత పెరుగుతున్నాయని అన్నారు. డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తయితే పరిసర గ్రామాల ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుందని తెలిపారు. ప్రజల సమస్యను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి వెంటనే నిర్మాణ పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. అనంతరం మాజీ డిప్యూటీ స్పీకర్ యం. పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాల్లో బీటీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేశామని తెలిపారు. వెల్దుర్తి--పిల్లికొట్టాల రహదారి నిర్మాణానికి కూడా నిధులు కేటాయించి పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రభుత్వం మారిన అనంతరం పనులు నిలిచిపోయాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో మంజూరైన నిధులను రద్దు చేసిందని ఆరోపించారు. ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులను రాజకీయాలకు అతీతంగా కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. రహదారి నిర్మాణం నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు బీఆర్ఎస్ ప్రజల తరపున పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. వెల్దుర్తి--పిల్లికొట్టాల డబుల్ రోడ్డు నిర్మాణానికి తక్షణమే నిధులు విడుదల చేసి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. గతంలో మంజూరైన నిధులను పునరుద్ధరించి రహదారి నిర్మాణ పనులను వేగంగా చేపట్టాలని కోరారు. రహదారి నిర్మాణంతో విద్యార్థులు, రైతులు, ఉద్యోగులు, వ్యాపారులు సహా అన్ని వర్గాల ప్రజలకు ప్రయోజనం కలుగుతుందని పేర్కొన్నారు. అనంతరం కార్ల ర్యాలీగా మెదక్ జిల్లా కలెక్టరేట్‌కు చేరుకున్నారు. జిల్లా కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో డీఆర్వో అంబదాస్ రాజేశ్వర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. వెల్దుర్తి--పిల్లికొట్టాల రహదారి ప్రస్తుత పరిస్థితి, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను డీఆర్వో దృష్టికి తీసుకెళ్లారు. గతంలో మంజూరైన నిధులను పునరుద్ధరించి డబుల్ రోడ్డు నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకొని కలెక్టర్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని కోరారు. రహదారి నిర్మాణం పూర్తయ్యే వరకు ప్రజల తరఫున ఉద్యమాన్ని కొనసాగిస్తామని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. పోతులగూడెం నుంచి ప్రారంభమైన పాదయాత్రలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణాలు .... కూల్చేసిన అధికారులు

- కూల్చివేతకు వెళ్లిన రెవెన్యూ అధికారులపై దాడి..
- ప్రభుత్వ భూముల్లో నిర్మాణాలు చేస్తే సహించేది లేదన్న తహసీల్దార్




**మేడిపల్లి ఆగస్టు 31(మన ప్రజావాణి)** ప్రభుత్వ స్థలంలో అక్రమంగా చేపడుతున్న నిర్మాణాలపై రెవెన్యూ అధికారులు కొరడా ఝుళిపించారు. మేడిపల్లి మండలం బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని గౌతమ్‌నగర్‌లో సర్వే నంబర్లు 28 నుంచి 39 వరకు ఉన్న ప్రభుత్వ భూముల్లో చేపట్టిన నిర్మాణాలను రెవెన్యూ అధికారులు కూల్చివేశారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నారన్న సమాచారంతో రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అక్రమ నిర్మాణాలను తొలగించారు. ఈ సందర్భంగా కూల్చివేతలను అడ్డుకునేందుకు కొందరు ప్రయత్నించడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నట్లు తెలిసింది. కూల్చివేత చర్యలకు వెళ్లిన రెవెన్యూ అధికారిపై భౌతిక దాడి జరిగినట్లు సమాచారం.

ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు

ప్రభుత్వ భూముల్లో ఎలాంటి అక్రమ నిర్మాణాలు చేపట్టినా ఉపేక్షించేది లేదని మేడిపల్లి తహసీల్దార్ వెంకట నర్సింహ్మ రెడ్డి స్పష్టం చేశారు. ప్రభుత్వ స్థలాలను కాపాడటమే రెవెన్యూ శాఖ బాధ్యత అని,నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపడితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ భూములను ఆక్రమించి నిర్మాణాలు చేపట్టే వారిపై నిరంతరం నిఘా ఉంచుతామని తెలిపారు. రెవెన్యూ అధికారులపై దాడికి పాల్పడిన ఘటనపై కూడా అధికారులు తగిన చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజాపాలన కార్యక్రమం



**దండేపల్లి, ఆగస్టు 31 (సక్రమ ప్రజాపాలన):** దండేపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకుని, వినతులను స్వీకరించారు. కార్యక్రమానికి మండల అభివృద్ధి అధికారి జె.డి. ప్రసాద్, మండల రెవెన్యూ అధికారి రోహిత్ దేశ్‌పాండే, మండల పంచాయతీ అధికారి ప్రసాద్ హాజరయ్యారు. వివిధ శాఖల అధికారులు పాల్గొని ప్రజల సమస్యలను స్వీకరించారు. సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు. ప్రజాపాలన ద్వారా ప్రభుత్వ సేవలు ప్రజలకు మరింత చేరువయ్యేలా అధికారులు కృషి చేస్తున్నారు.

# విహారయాత్ర విషాదం.. కుబీర్ మండలానికి చెందిన ముగ్గురు మృతి!

- మహారాష్ట్రలో ఘోర రోడ్డు ప్రమాదం.. వాహనం బోల్తా పడి ముగ్గురు మృతి.. ఇద్దరి పరిస్థితి విషమం




**నిర్మల్ జిల్లా ప్రజావాణి బ్యూరో, కుబీర్, ఆగస్టు 31:-** నిర్మల్ జిల్లా కుబీర్ మండల పరిధిలోని పార్డీ--బి గ్రామానికి చెందిన కుటుంబ సభ్యులు మహారాష్ట్రలోని నాందేడ్ జిల్లా, ఇస్లాపూర్ తాలూకా సాసర్కుండు గ్రామంలో ఉన్న మహాదేవ్ మందిరాన్ని దర్శించుకుని తిరిగి వస్తుండగా ఘోర రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడినట్లు ప్రాథమిక సమాచారం. శ్రావణ మాసంలో భాగంగా కుటుంబ సభ్యులు మహారాష్ట్ర రాష్ట్రం నాందేడ్ జిల్లా ఇస్లాపూర్ తాలూకా పరిధిలోని సాసర్కుండు గ్రామంలోని మహాదేవ్ మందిరానికి దర్శనం కోసం వెళ్లినట్లు తెలుస్తోంది. దర్శనం అనంతరం తిరిగి స్వగ్రామానికి వస్తుండగా హుడీఘాట్ సమీపంలో వారు ప్రయాణిస్తున్న వాహనం అదుపుతప్పి బోల్తా పడినట్లు సమాచారం. ప్రమాదం తీవ్రంగా ఉండటంతో ముగ్గురు అక్కడికక్కడే మృతి చెందినట్లు, మరో ఇద్దరు తీవ్రంగా గాయపడినట్లు తెలుస్తోంది. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. ఘటనపై సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను సేకరిస్తున్నారు. మృతులు, క్షతగాత్రులు కుబీర్ మండలం పార్డీ--బి గ్రామానికి చెందిన వారిగా ప్రాథమికంగా సమాచారం అందుతోంది. అయితే మృతుల పూర్తి వివరాలు, గాయపడిన వారి వివరాలు, ప్రమాదానికి గల కారణాలపై అధికారిక సమాచారం ఇంకా వెలువడాల్సి ఉంది.

# పలు ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జారె




**దమ్మపేట, ప్రజావాణి న్యూస్ ఆగష్టు 31:** అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ దమ్మపేట, ములకలపల్లి మండలాల్లో నిర్వహించిన పలు ప్రైవేట్ కార్యక్రమాల్లో పాల్గొని శుభాకాంక్షలు ఆశీస్సులు అందించారు. దమ్మపేట మండలం అంకంపాలెం గ్రామంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పాస్టర్ కాకా రమేష్ సతీమణి మౌనిక శ్రీమంత వేడుకకు హాజరై ఆశీర్వదించారు. అనంతరం గిరిజన బాలికల ఆశ్రమ కళాశాలలో ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన కుక్కల పుల్లమ్మ (మణి) పదవీ విరమణ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. విద్యారంగానికి ఆమె అందించిన సేవలను అభినందించి పదవీ విరమణ అనంతరం ఆమె జీవితం సుఖసంతోషాలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ములకలపల్లి మండలం రామాంజనేయపురంలో దేవళ్ళ బాలరాజు--విజయమ్మ దంపతుల కుమారుడు చిన్నికృష్ణ, త్రివేణిల వివాహ వేడుకకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులు రెండు మండలాల ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# తమిళనాడు సీఎంని కలిసిన భువనగిరి ఎంపీ...

- టీజీ-టీఎన్ రాష్ట్రల మధ్య పరస్పర అంశాలపై చర్చించిన చామల కిరణ్ కుమార్ రెడ్డి.



**ఆగస్టు 31 యాదాద్రి భువనగిరి జిల్లా మన ప్రజావాణి జిల్లా ప్రతినిధి** చెన్నైలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఆన్ హౌసింగ్ అండ్ అర్బన్ అఫైర్స్ స్టడీ టూర్ లో పాల్గొన్న భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి. పట్టణాభివృద్ధికి సంబంధించిన కీలకమైన అంశాలపై చర్చించిన పార్లమెంట్ స్టాండింగ్ కమిటీ సభ్యులు. పార్ల మెంట్ స్టాండింగ్ కమిటీ సమావేశం ముగిసిన తర్వాత తమిళనాడు సీఎం విజయ్ తో మర్యాద పూర్వకంగా భేటీ అయిన ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి. తెలంగాణ , తమిళనాడు రాష్ట్రాల మధ్య పరస్పర సహకారం అంశాలపై సీఎం విజయ్ తో చర్చించిన భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ రెడ్డి.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రాధాన్యం

- జిల్లా రెవిన్యూ అధికారి మాలతీ




**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా 31 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** జిల్లా రెవెన్యూ అధికారి మాలతి. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాలతి మాట్లాడుతూ ప్రజావాణిలో సమర్పించిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖల అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, చట్టపరిధిలో త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల ఫిర్యాదుల పట్ల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ సముదాయం ×ణూజ సమావేశ మందిరంలో నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమానికి జిల్లా రెవెన్యూ అధికారి, జిల్లా న్యాయ అధికారి హాజరై, ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రజావాణికి వచ్చే ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులకు సత్వర పరిష్కారం కోసం పంపుతున్నట్లు తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజల నుంచి మొత్తం 86 దరఖాస్తులు అందాయన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 1వ తేదీన జిల్లాకు ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్

● మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల,ఆగస్టు 31, ప్రజావాణి:** ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 1వ తేదీన జిల్లాకు ఎలక్ట్రోరల్ రోల్ అబ్జర్వర్, రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి డా. యోగితా రానా రానున్నారని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో సెప్టెంబర్ 1వ తేదీ ఉదయం 10:30 గంటలకు ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఈ.ఆర్.ఓ.లు, ఎ.ఈ.ఆర్.ఓ./తహసిల్దార్లతో సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో స్వీకరించిన ఫిర్యాదులు, అభ్యంతరాలు, 1 నుండి 8 నమూనాలలో నియోజకవర్గం/ మండలాలకు చెందిన 9, 10, 11, 11ఎ ఫారములు, పూర్తి వివరాలతో సకాలంలో హాజరు కావాలని తెలిపారు.

# మండల కేంద్రంలోని ప్రజావాణికి రెండు అర్జీలు



**చెన్నారావుపేట ఆగస్టు 31 ప్రజా వాణి** మండల కేంద్రంలోని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి రెండు వినతులు వచ్చాయి. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సాగిన ఈ కార్యక్రమంలో అర్జీదారులు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. బాధితుల నుంచి స్వీకరించిన అర్జీల్లో ఒకటి విద్యుత్ సమస్యకు సంబంధించింది కాగా, మరొకటి రెవెన్యూ విభాగానికి చెందిందని అధికారులు తెలిపారు.?ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ..ప్రజల నుంచి వచ్చిన ప్రతీ దరఖాస్తును సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు.ప్రభుత్వ సంక్షేమ ఫలాలు, రక్షణ సేవలు ప్రజలకు సకాలంలో అందేలా ప్రతి శాఖాధికారీ సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు.?ఈ కార్యక్రమంలో ఎంపీడీవో తో పాటు పలు శాఖల మండల అధికారులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ భవనం లో రేపటి సెమినార్, ర్యాలీని విజయవంతం చేయాలి ఎస్ఎఫ్ఐ

● ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ పిలుపు



**హనుమకొండ ప్రజావాణి ఆగస్టు 31** పరకాల: హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో రేపు నిర్వహించనున్న సెమినార్, ర్యాలీ కార్యక్రమాలను విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎస్ఎఫ్ఐ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు బొచ్చు కళ్యాణ్ పిలుపునిచ్చారు.ఈ మేరకు సోమవారం పరకాల పట్టణ కేంద్రంలో ఎస్ఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ, ఢిల్లీలో నీట్ పేపర్ లీకేజీకి వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో విజయం సాధించిన సందర్భంగా ఎస్ఎఫ్ఐ జాతీయ సహాయ కార్యదర్శి ఐషి గోష్ హనుమకొండ జిల్లాకు వస్తున్నారని తెలిపారు.ఈ సందర్భంగా అంబేద్కర్ భవన్‌లో నిర్వహించే సెమినార్‌తో పాటు ర్యాలీలో విద్యార్థులు, ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. విద్యార్థుల సమస్యలపై జరుగుతున్న ఉద్యమాల్లో యువత చైతన్యవంతంగా పాల్గొనాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు, పట్టణ అధ్యక్షుడు బొజ్జ హేమంత్, విజయ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బీరప్పగడ్డ డివిజన్ పరిధిలోని ఇందిరానగర్ కాలనీలో రోడ్డు వేయాలి



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా 31 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** బీరప్ప గడ్డడివిజన్ ఇందిరా నగర్ కాలనీ బాబా కిరాణా షాప్ నుండి ప్రమోద్ ప్లాస్టిక్ షాప్ వరకు రోడ్ వేయాలని స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులూ పల్లె రమేష్ అభ్యర్థన మేరకు డివిజన్ ప్రెసిడెంట్ అకిటి ఆగం రెడ్డి కృషితో కనెక్టింగ్ రోడ్ నిర్మాణానికి ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి మందుముల పరమేశ్వర్ రెడ్డి సుమారు ఇటీవలే రూ. 26 లక్షలు మంజూరు చేయించారు.ప్రస్తుతం ఈ పనులు టెండర్ దశలో ఉన్నాయి. అతి త్వరలోనే పనులు ప్రారంభించి, కాలనీవాసుల రాకపోకల ఇబ్బందులను పూర్తిగా తొలగిస్తామని బీరప్పగడ్డ డివిజన్ ప్రెసిడెంట్ ఆకిటి ఆగంరెడ్డి తెలిపారు

# నాలుగు ఆవుదూడలు స్వాధీనం.. ముగ్గురి అరెస్ట్

- కిక్కిరిసిన వాహనంలో నాలుగు ఆవుదూడల తరలింపు
- వెంకట్రావుపేట్ ఎక్స్‌రోడ్ వద్ద పోలీసుల తనిఖీలు
- ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- ఆవుదూడలతోపాటు వాహనం స్వాధీనం



**సిర్పూర్(టి), ఆగస్టు 31,ప్రజావాణి ప్రతినిధి:** ఆవుదూడలను అక్రమంగా తరలిస్తున్న ముగ్గురు వ్యక్తులను సిర్పూర్(టి) పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సోమవారం ఉదయం వెంకట్రావుపేట్ ఎక్స్‌రోడ్ వద్ద అనుమానాస్పదంగా వెళ్తున్న మహీంద్రా జైలో వాహనం (AP37BM8844)ను పోలీసులు తనిఖీ చేయగా, అందులో నాలుగు ఆవుదూడలను కిక్కిరిసిన స్థితిలో తరలిస్తున్నట్లు గుర్తించారు. దూడలకు తగినంత నీరు, ఆహారం లేకుండా తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పోడ్స (మహారాష్ట్ర) ప్రాంతంలోని గ్రామాల నుంచి దూడలను కొనుగోలు చేసి, కాగజ్‌నగర్‌లో అధిక ధరకు విక్రయించేందుకు తీసుకెళ్తున్నట్లు విచారణలో వెల్లడైంది. ముగ్గురు నిందితులు మహమ్మద్ కైఫ్, అబ్దుల్ కరీం కుర్షి, కాజా యాకోబుద్దిన్‌లను పోలీసులు అదుపులోకి తీసుకుని, నాలుగు ఆవుదూడలను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ డి.సాగర్ తెలిపారు.

# ప్రజాసమస్యలు పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా

● ఆక్రమించిన స్థలాలు పేదలకు ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు సామెల్ డిమాండ్ :




**ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఆగస్టు 31 (ప్రజావాణి న్యూస్):** ఇబ్రహీంపట్నం ఎంపీడీవో కార్యాలయం ముందు ప్రజా సమస్యలు పరిష్కరించాలని సిపిఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి అనంతరం ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు ఈసందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు సామెల్ మాట్లాడుతూ ప్రజాసమస్యలు పరిష్కరించడంలో అధికారులు ప్రజాప్రతి నిధులు పూర్తిగా విఫలమయ్యారని అన్నారు 2007 సంవత్సరంలో ఆనాటి ప్రభుత్వం నాగన్పల్లి, దండుమైలారం, కొంగరకలాన్ గ్రామంలో ఇంటి పట్టాలు పొందిన వారికి ఇంటి స్థలం చూపించాలన్నారు రామోజీ ఫిలింసిటీ ఆక్రమించిన ఇళ్లస్థలాల భూములను వెంటనే పేదలకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దండు మైలారం తులేకలాన్ గ్రామాల్లో ఉన్న గ్రామ కంఠ భూమిని సర్వే చేసి ఇళ్ల స్థలాలకు కేటాయించాలన్నారు పోల్కంపల్లి సర్వే నెంబర్ 278 లోని రైతులకు రైతు భరోసా ఇవ్వాలని దండమైలారం హాఫీజ్ పురలో సాగు చేసుకుంటున్న రైతులకు పట్టా పాస్ బుక్కులు ఇవ్వాలని కప్పపహాడ్ గ్రామంలోని 98 ఎకరాల మిగులు భూమిని పేదలకు పంచాలని పరిశ్రమల కోసం భూసేకరణలో భూములు కోల్పోయిన ఎలిమినేడు రైతులకు పూర్తిస్థాయి నష్టపరిహారం ఇవ్వాలి నిషేధిత జాబితాలో ఉన్న ప్రభుత్వ భూములకు పట్టాపాస్ బుక్ లు ఇచ్చి రైతుభరోసా రైతుబీమా ఇవ్వాలన్నారు. రేషన్ షాపులో బియ్యంతోపాటు కందిపప్పు శనగపప్పు పెసర పప్పు మంచి నూనె కోడిగుడ్లు మిల్లెట్స్ చక్కెర చింతపండు పసుపు కారంపొడి ఉప్పు కొబ్బరినూనె వంటి 14రకాల నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు ఆసరా పెన్షన్లు వృద్ధులకు కూడా ఇవ్వాలన్నారు. ఇబ్రహీంపట్నం అంబేద్కర్ చౌరస్తా నుంచి అక్టోపాస్ వరకు రోడ్డు సమస్య పరిష్కరించాలి స్కూల్స్ హాస్టల్స్ లో కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు ప్రజాసమస్యలు పరిష్కరించడంలో దున్నపోతుపై వర్షం కురిసిన చందంగా ప్రజా ప్రతినిధులు అధికారులు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే ప్రజాసమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బుగ్గరాములు, జిల్లా కమిటీ సభ్యులు జంగయ్య, జగన్, మండలకమిటీ సభ్యులు తులసిగారి నరసింహ, వెంకటేష్, ప్రభుదాస్, ఆమనగంటి నరసింహ, ఆనంద్, గూడేటి జంగయ్య, లింగస్వామి,రమేష్, శాఖా కార్యదర్శులు పందియాదయ్య, కరుణాకర్ రెడ్డి, గూడేటి వెంకటేష్, విగ్నేష్, యాదగిరి, నాయకులు అశోక్, నిట్టు నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# చెంగిచెర్లలో ఘనంగా బసవేశ్వర ప్రాణ ప్రతిష్ట

● పాల్గొన్న ఏనుగు సుదర్శన్ రెడ్డి
● ప్రత్యేక పూజలు నిర్వహించిన బిజెపి నాయకులు





**మేడిపల్లి ఆగస్టు 31 (మన ప్రజావాణి)** బోడుప్పల్ సర్కిల్ చెంగిచెర్ల డివిజన్ పరిధిలో మహాత్మా శ్రీ గురు బసవేశ్వర విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జ్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ 12వ శతాబ్దపు మహనీయుడు, తత్వవేత్త,సంఘ సంస్కర్త అయినా మహాత్మా బసవేశ్వరుడు సమాజంలో సమానత్వం, మానవత్వం,సామాజిక న్యాయం కోసం విశేషంగా కృషి చేశారని అన్నారు. కర్ణాటకలోని బసవకల్యాణంలో బసవన్న స్థాపించిన అనుభవ మంటపం ప్రపంచంలోనే తొలి ఆధ్యాత్మిక ప్రజాస్వామ్య వేదికగా ప్రసిద్ధి చెందిందన్నారు.అనుభవ మంటపంలో యోగులు, సాధువులు,తత్వవేత్తలు, ఆధ్యాత్మికత,నైతిక విలువలు,సామాజిక సమానత్వం వంటి అంశాలపై చర్చించేవారని, కుల,మత,వర్గ భేదాలకు అతీతంగా స్త్రీ, పురుషులందరికీ సమానంగా అవకాశం కల్పించడం బసవేశ్వరుని గొప్పతనానికి నిదర్శనమన్నారు. బసవేశ్వరుని సమానత్వం,సామాజిక న్యాయం,మానవతా విలువలు నేటి సమాజానికి కూడా ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో చెంగిచెర్ల డివిజన్ బిజెపి అధ్యక్షుడు ఏర్పుల మహేష్,రాష్ట్ర నాయకులు రామ్ యాదవ్,బీజేపీ యువమోర్చా నాయకులు బండారి పవన్ రెడ్డి, హరీష్,గండిపల్లి రాజు, పీర్జాదిగూడ అధ్యక్షులు ప్రభాకర్,తుప్పత్ ఆనంద్, గొల్లపూడి శ్రీనివాస్,జమ్మ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సైన్స్ బోధనలో కొత్త వెలుగులు!

● పుస్తకాల పుటలు దాటి ప్రయోగాల వైపు..
● విద్యార్థులను యువ శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం: ఎంఈఓ పాపమ్మ





**చెన్నారావుపేట ఆగస్టు 31 ప్రజావాణి** తరగతి గది బోధన కేవలం పుస్తకాలకే పరిమితం కాకూడదని, సైన్స్‌ను ప్రయోగాలు, అనుభవాల రూపంలో బోధించినప్పుడే విద్యార్థులు యువ శాస్త్రవేత్తలుగా ఎదుగుతారని చెన్నారావుపేట మండల విద్యాశాఖ అధికారి మానుపాటి పాపమ్మ పేర్కొన్నారు. చెన్నారావుపేట జెడ్పీహెచ్ఎస్‌లో సోమవారం నిర్వహించిన 'ఫిజికల్ సైన్స్ స్కూల్ కాంప్లెక్స్' సమావేశంలో చెన్నారావుపేట, నెక్కొండ మండలాలకు చెందిన 20 మంది భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.?సాంకేతికత – స్వయం అభ్యసనం ఖాన్ అకాడమీ, డిజిటల్ వనరుల ద్వారా విద్యార్థుల్లో స్వయం అభ్యసనా నైపుణ్యాలను ఎలా పెంపొందించాలో ఆర్పీ పిన్నింటి బాలాజీ రావు వివరించారు. అలాగే హోలిస్టిక్ ప్రోగ్రెస్ కార్డుల నిర్వహణ, సైన్స్ ల్యాబ్, టీఎల్ఎమ్‌ల సమర్థవంతమైన వినియోగంపై అవగాహన కల్పించారు.పాఠశాలల్లో లర్నింగ్ ఇంప్రూవ్మెంట్ ప్రోగ్రాం(ఎల్ఐపి) అమలు తీరును ఆర్పీ జోగయ్య విశ్లేషిస్తూ, కృత్యాధార బోధనతో సైన్స్ పట్ల భయాన్ని పోగొట్టవచ్చని తెలిపారు.విద్యార్థులు సొంతంగా ఆలోచించి సమాధానాలు కనుగొనేలా ప్రశ్నించే విధానాలు, కాన్సెప్ట్ ఆధారిత బోధనపై సూరిపల్లి పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీనివాస్ ప్రాక్టికల్ ప్రదర్శన ఇచ్చారు.విద్యార్థుల్లో తార్కిక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించేందుకు ఈ శిక్షణ ఎంతో దోహదపడుతుందని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రెడ్డి సమన్వయకర్తగా వ్యవహరించారు.

# క్షుద్ర పూజల పేరుతో రూ.62 లక్షల మోసం

- అనారోగ్యం నయం చేస్తామంటూ మహిళను నమ్మించిన మాయగాళ్లు
- రూ.30.50 లక్షల నగదు, సెల్‌ఫోన్లు, పూజా సామాగ్రి స్వాధీనం.
- ఇద్దరు నిందితుల అరెస్ట్.. వివరాలు వెల్లడించిన ఎస్పీ మహేష్ బి. గితే





**సిరిసిల్ల, ప్రజావాణి** క్షుద్ర పూజలు, మంత్రాలు, చేతబడులు, గుప్తనిధుల పేరుతో అమాయకులను నమ్మించి భారీగా డబ్బులు వసూలు చేస్తున్న ఇద్దరు వ్యక్తులను సిరిసిల్ల పోలీసులు అరెస్ట్ చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఓ మహిళను టార్గెట్ చేసిన నిందితులు.. క్షుద్ర పూజలతో వ్యాధిని పూర్తిగా నయం చేస్తామని నమ్మించి సుమారు రూ.62 లక్షల వరకు నగదు, బ్యాంకు లావాదేవీల రూపంలో వసూలు చేసినట్లు జిల్లా ఎస్పీ మహేష్ గితే మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించారు.

పథకం ప్రకారం మోసం

పోలీసుల వివరాల ప్రకారం కరీంనగర్‌కు చెందిన తురుపాటి శ్యాం కుమార్ (57) హైదరాబాద్ తూముకుంటలో భద్రకాళి పూజా స్టోర్ నిర్వహిస్తున్నాడు. అతడికి వేములవాడ అర్బన్ మండలం అగ్రహారానికి చెందిన లిపత్తెం లక్ష్మీరాజం (60)లితో పరిచయం ఉంది. ఇద్దరూ కలిసి క్షుద్ర పూజలు, మంత్రాలు, చేతబడులు, దిష్టి తదితరాల పేరుతో ప్రజలను నమ్మించి భారీగా డబ్బులు వసూలు చేయాలని పథకం వేసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు.

అనారోగ్యాన్ని ఆసరాగా చేసుకుని..

హైదరాబాద్ ఉప్పల్‌కు చెందిన ఓ మహిళ అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న శ్యాం కుమార్.. క్షుద్ర పూజల ద్వారా దీర్ఘకాలిక వ్యాధులను నయం చేయవచ్చని ఆమెను నమ్మించినట్లు పోలీసులు తెలిపారు. అగ్రహారానికి చెందిన లక్ష్మీరాజం పెద్ద పూజారి అని, అతడు పూజల ద్వారా అనేక మందిని నయం చేశాడని చెప్పి ఆమెను అతడి వద్దకు తీసుకెళ్లాడు.సిరిసిల్ల పాత బస్టాండ్ వద్ద లక్ష్మీరాజాన్ని ఆమెకు పరిచయం చేయగా.. పూజలు, పూజా సామాగ్రి పేరుతో మొదట రూ.10 లక్షలు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అనంతరం యాదగిరిగుట్ట వద్ద రూ.21 లక్షలు, కాశీలో రూ.13 లక్షలు తీసుకున్నారని, మరోవైపు బ్యాంకు ఖాతాల్లోకి విడతల వారీగా సుమారు రూ.62 లక్షల వరకు డబ్బులు బదిలీ చేయించినట్లు కేసు దర్యాప్తులో వెల్లడైందన్నారు.

డబ్బులు అడిగితే బెదిరింపులు

తనకు అనారోగ్యం నయం కాకపోవడంతో బాధితురాలు డబ్బులు తిరిగి ఇవ్వాలని నిందితులను నిలదీసినట్లు పోలీసులు తెలిపారు. దీంతో క్షుద్ర పూజలు, చేతబడి చేసి ఆమెను, కుటుంబ సభ్యులను చంపేస్తామని బెదిరించినట్లు పేర్కొన్నారు. అంతేకాకుండా ఆమె పొలంలో గుప్తనిధులు ఉన్నాయని, వాటిని వెలికి తీసి ఇస్తామని చెప్పి మరింత కాలం నమ్మించినట్లు పోలీసులు తెలిపారు.ఈ నెల 23న డబ్బులు తిరిగి ఇస్తామని చెప్పి సిరిసిల్ల పాత బస్టాండ్‌కు రావాలని చెప్పినా నిందితులు అక్కడికి రాకపోవడంతో బాధితురాలు పోలీసులను ఆశ్రయించింది.

రూ.30.50 లక్షలు స్వాధీనం

బాధితురాలి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. అగ్రహారంలోని లక్ష్మీరాజం ఇంటి వద్ద ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.30,50,000 నగదు, రెండు సెల్‌ఫోన్లు, క్షుద్ర పూజలకు ఉపయోగించిన రెండు బెల్లంతో తయారు చేసిన బొమ్మలు, పసుపు, కుంకుమ తదితర పూజా సామాగ్రిని స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు.

పోలీసు బృందానికి ఎస్పీ అభినందనలు

కేసు ఛేదనలో కీలకంగా పనిచేసిన డీఎస్పీ నాగేంద్రచారి, సీఐ శ్రీనివాస్, ఎస్ఐ గణేష్‌తో పాటు పోలీసు సిబ్బందిని జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ప్రత్యేకంగా అభినందించారు.

మూఢనమ్మకాల బారిన పడొద్దు

అనారోగ్య సమస్యలకు క్షుద్ర పూజలు, చేతబడులు, మంత్రాలు పరిష్కారం కాదని ప్రజలు గుర్తించాలని ఎస్పీ సూచించారు. ఆరోగ్య సమస్యలు ఎదురైతే అర్హత కలిగిన వైద్యులను సంప్రదించి సరైన చికిత్స పొందాలని కోరారు. పూజలు, మంత్రాలు, గుప్తనిధులు లేదా ఇతర మూఢనమ్మకాల పేరుతో ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తే నమ్మకుండా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పీ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# శాసన మండలి కమిటీ సమావేశం లో పాల్గొన్న

- ఉప్పల్ ఎం ఎల్ ఏ బండారి లక్ష్మా రెడ్డి

**మేడ్చెల్ మల్కాజ్గిరి జిల్లా 31 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** శాసన పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నాడు జరిగిన శాసనమండలి లెజిస్లేచర్క మిటీల ప్రారంభ సమావేశం.హాజరైన శాసన పరిషత్ చైర్మన్ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ , డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ హాజరైన అంచనాల కమిటీ చైర్మన్ కోరం కనకయ్య సభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, పి రాకేశ్ రెడ్డి, యాదవ రెడ్డి. వన్యప్రాణులు మరియు పర్యావరణ కమిటీ చైర్మన్ హోదాలో పాల్గొన్న అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ , సభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి, అనీల్ జాదవ్. సౌకర్యాల కమిటీ చైర్మన్ హోదాలో పాల్గొన్న శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సభ్యులు మేడిపల్లి సత్యం, యల్ రమణ, ప్రకాష్ గౌడ్, నెల్లికంటి సత్యం,బండారి లక్ష్మారెడ్డి హాజరైన గ్రంథాలయ కమిటీ చైర్మన్ మట్టా రాగమయి సభ్యులు పల్లాయి హరీష్‌బాబు,జుల్ఫీకర్ అలీ,దేశపతి శ్రీనివాస్,సిహెచ్ అంజిరెడ్డి, బొగ్గారపు దయానంద్.హాజరైన శాసన పరిషత్ కార్యదర్శి డా. వి నరసింహా చార్యులు,శాసనసభ కార్యదర్శి రేండ్ల తిరుపతి. ముందు గా నూతన కమిటీ చైర్మన్లకు, సభ్యులకు పుష్ప గుచ్ఛాలతో స్వాగతంపలికి శుభాకాంక్షలు తెలిపిన చైర్మన్, స్పీకర్ సెక్రటరీలు.






# కోదాడలో బిఆర్ఎస్ బంద్ విజయవంతం

- స్వచ్ఛందంగా పాల్గొన్న వ్యాపార, విద్యా సంస్థలు
- మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నేతృత్వంలో నిరసన ర్యాలీ

**కోదాడ, ఆగస్టు 31(ప్రజావాణి ):** బాధితులపై పట్టణ సీఐ దాష్టీకానికి నిరసనగా మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నేతృత్వంలో భారత రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కోదాడ పట్టణ బంద్ సోమవారం విజయవంతం అయింది. మున్సిపల్ అధికారులు అక్రమంగా ముందస్తు సమాచారం లేకుండా తమ డబ్బా కొట్టును తొలగించినందుకు నిరసనగా యజమానురాలు గంధం కనకమ్మ, ఆమె కుమార్తెలు, తమ్ముడు మాదల ఉపేందర్ గడిచిన శనివారం ప్రధాన రహదారిపై నిరసన చేస్తున్న క్రమంలో పట్టణ సీఐ శివ శంకర్ నాయక్ విచక్షణ రహితంగా దాడి చేసిన విషయం తెలిసిందే. ఆయన తీరుకు నిరసనగా నిర్వహిస్తున్న బంద్‌కు పట్టణంలోని వర్తక వ్యాపార దుకాణదారులు, విద్య సంస్థలు మూసివేశారు. అశోక్ నగర్ లోని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ నివాసం నుండి వందలాదిమంది బీఆర్ఎస్ శ్రేణులు నల్లజెండాలు, గులాబీ జెండాలతో నిర్వహించిన బైక్ ర్యాలీ ప్రధాన రహదారి నుండి శ్రీరంగాపురం మీదుగా ఖమ్మం క్రాస్ రోడ్డు నుండి బస్టాండ్ మీదుగా, పోలీస్ స్టేషన్ దాటి, రంగా థియేటర్ చౌరస్తా చేరుకుంది.అక్కడినుండి హుజూర్‌నగర్ ప్రధాన రహదారి మీదుగా వెళ్లి తిరిగి హైదరాబాద్ ప్రధాన రహదారి గుండా తిరిగి ఖమ్మం క్రాస్ రోడ్డు వరకు చేరుకుంది. శాంతియుతంగా స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేయాలని కోరుతూ మాజీ ఎమ్మెల్యే బైక్ ర్యాలీపై అభివాదం చేశారు. కాగా సామాన్యులపై,బాధితులపై దాడి చేసిన పట్టణ సీఐని తొలగించాలంటూ బీఆర్ఎస్ శ్రేణుల నినాదాలతో ప్రధాన రహదారులపై దిక్కులు పిక్కటిల్లాయి. బంద్ విజయవంతం చేసిన వర్తక, వ్యాపార, వాణిజ్య విద్యాసంస్థల బాధ్యులకు, పట్టణ ప్రజలకు మాజీ ఎమ్మెల్యే బొల్లం ధన్యవాదాలు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల, పట్టణ నాయకులు బట్టు శివాజీ,జానకి,రామాచారి,శ్రీనివాస్,నాగయ్య, మైనార్టీ నాయకులు, టి.రమేష్, కోలా ఉపేందర్, రామయ్య, ప్రదీప్, నర్సిరెడ్డి, దేవబత్తిన సురేశ్, ఆంజనేయులు, మహేశ్ గౌడ్, భూపాల్ రెడ్డి, పొట్ట కిరణ్ కుమార్, శీలం సైదులు, నయీమ్, చీమ నరేశ్, ఉపేందర్ గౌడ్, భాగ్యమ్మ, కరీముల్లా,జానిమియా, మైనార్టీ నాయకులు షేక్ మీరా,పాషా,కాసాని మల్లయ్యగౌడ్, మధుసూదన్ రెడ్డి, దేవల నాయక్ బాబు, జానీ పాషా పాల్గొన్నారు.





# అర్ధరాత్రి అరాచకం.. మైనర్ బాలిక కిడ్నాప్!

- తల్లిదండ్రులపై కట్టెలు, బీర్ సీసాలతో దాడి..
- అడ్డొచ్చిన చెల్లిపైనా దౌర్జన్యం
- నిందితుల వేటలో రెండు ప్రత్యేక బృందాలు..
  త్వరలోనే అరెస్ట్: సీఐ రవీందర్

**పటాన్‌చెరు, ఆగస్టు 31 (ప్రజావాణి):** పటాన్చెరు నియోజకవర్గంలోని పోచారం గ్రామ శివారులోని సాయి దర్శన్ కాలనీలో అర్ధరాత్రి జరిగిన దారుణ ఘటన కలకలం రేపింది. మైనర్ (17)బాలిక కుటుంబంపై దాడికి పాల్పడి, బాలికను బలవంతంగా కిడ్నాప్ చేసిన ఘటనపై పటాన్‌చెరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.పోలీసుల వివరాల ప్రకారం.. రామేశ్వరం మండలంలోని వీకర్ సెక్షన్ కాలనీకి చెందిన మహ్మద్ అలీమ్ పాషా (24), తన స్నేహితులు ముద్దం రాజు, వడ్డే రాజేష్‌లతో కలిసి ఆదివారం (30/08/26) అర్ధరాత్రి సమయంలో సాయి దర్శన్ కాలనీలోని బాధిత కుటుంబం నివాసం ఉంటున్న గుడిసె వద్దకు చేరుకున్నట్లు తెలిసింది. అనంతరం ఇంట్లోకి బలవంతంగా ప్రవేశించిన వారు మైనర్ బాలిక తల్లిదండ్రులపై కట్టెలు, బీర్ సీసాలతో దాడి చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.




దాడిని అడ్డుకునేందుకు ప్రయత్నించిన బాలిక చిన్న చెల్లిని కూడా కొట్టినట్లు సమాచారం. అనంతరం 17 సంవత్సరాల మైనర్ బాలికను బలవంతంగా అక్కడి నుంచి తీసుకెళ్లినట్లు తెలిసింది. సమాచారం అందుకున్న వెంటనే స్పందించిన పటాన్‌చెరు పోలీసులు మైనర్ బాలిక ఆచూకీని గుర్తించి, ఆమెను రక్షించి భరోసా సెంటర్‌కు తరలించారు. విచారణలో ప్రధాన నిందితుడు మహ్మద్ అలీమ్ పాషా మోసపూరిత మాటలతో మైనర్ బాలికను నమ్మించి, పలుమార్లు బలవంతంగా శారీరకంగా వేధించినట్లు ప్రాథమికంగా తెలిసినట్లు సమాచారం.
ఘటనకు పాల్పడిన నిందితుల కోసం రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు పటాన్‌చెరు సీఐ రవీందర్ తెలిపారు. నిందితులను త్వరలోనే అదుపులోకి తీసుకుని చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. కేసుకు సంబంధించిన అన్ని కోణాల్లో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# దర్జాగా ప్రభుత్వ భూమి కబ్జా.. అధికారుల నిర్లక్ష్యం!

- రాజకీయ అండదండలతో ఆక్రమణలు.. ప్రజా ప్రతినిధుల భర్తలే కీలక పాత్రధారులు
- అక్రమ విద్యుత్ కనెక్షన్‌పై ఆరోపణలు
- రెవెన్యూ, విద్యుత్ అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల డిమాండ్

**మంథని నియోజకవర్గ ప్రతినిధి, ఆగస్టు 31, ప్రజావాణి:** ప్రభుత్వ భూముల పరిరక్షణలో అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆక్రమణలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏళ్లుగా ప్రభుత్వ భూములను కొందరు వ్యక్తులు ఆక్రమించి అనుభవిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అంతేకాకుండా ఆక్రమిత భూముల్లోకి విద్యుత్ లైన్లు, స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడంపై కూడా ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి.మంథని మండలం సిరిపురం గ్రామ శివారులోని చిల్లపల్లి ప్రాంతంలో, అలాగే రామగిరి మండలం ఉప్పర్ల కేసారం గ్రామ శివారులోని ప్రభుత్వ భూముల ఆక్రమణపై పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలుస్తోంది. ఫిర్యాదులో సిరిపురం శివారులోని పలు సర్వే నంబర్లలో ఉన్న భూములకు విద్యుత్ సౌకర్యం కల్పించే క్రమంలో ప్రభుత్వ భూముల్లోకి విద్యుత్ స్తంభాలు, లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేసినట్లు ఆరోపించారు. మంథని మండలం దుబ్బ పల్లె సర్పంచ్ భర్త రేవెల్లి నరేష్ రావు, రామగిరి మండలం చందనాపూర్ గ్రామ సర్పంచ్ భర్త కొండ రవీందర్ ప్రభుత్వ భూములు కబ్జా చేశారని ఫిర్యాదుదారులు కలెక్టర్ కు గత సంవత్సరం ఆగస్టు 2025లో ఇచ్చిన వినతిపత్రంలో పేర్కొన్నారు.
ఫిర్యాదుదారుల వివరాల ప్రకారం.. సిరిపురం శివారులోని చిల్లపల్లి ప్రాంతంలో సర్వే నంబర్ 124/ఆ/2లో 43 గుంటలు, సర్వే నంబర్ 161/2లో 17 గుంటలు, సర్వే నంబర్ 124/ఆ/1లో 25 గుంటల భూములకు విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ కోసం డీడీ తీసినట్లు పేర్కొన్నారు. అయితే విద్యుత్ సౌకర్యం కల్పించే సమయంలో రామగిరి మండలం ఉప్పర్ల కేసారం గ్రామ శివారులోని సర్వే నంబర్ 35లో ఉన్న ప్రభుత్వ భూమిలోకి విద్యుత్ లైన్‌ను మళ్లించినట్లు ఆరోపించారు.
అదేవిధంగా దుబ్బపల్లి గ్రామ శివారులోని సర్వే నంబర్ 173 ప్రభుత్వ భూమి వరకు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి, అక్కడి నుంచి ఉప్పర్ల కేసారం గ్రామంలోని ప్రభుత్వ భూమిలోకి విద్యుత్ సౌకర్యం కల్పించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. సర్వే నంబర్ 35లో సుమారు 10 ఎకరాల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైనట్లు ఆరోపణలు ఉన్నాయి.







**అధికారులపై కుమ్మక్కు ఆరోపణలు**

ప్రభుత్వ భూములను ఆక్రమించుకోవడంతో పాటు విద్యుత్ సౌకర్యాన్ని కూడా అక్రమంగా పొందేందుకు కొందరు వ్యక్తులు కిందిస్థాయి అధికారులతో కుమ్మక్కయ్యారనే ఆరోపణలు ఫిర్యాదులో ఉన్నాయి. రాజకీయ నాయకుల అండదండలతోనే ఆక్రమణలు కొనసాగుతున్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ వ్యవహారంపై అధికారులు పలుమార్లు దృష్టికి తీసుకెళ్లినా చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకోవాలి


తేదీ:28/03/2025
శ్రీయుత గౌరవనీయులైన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ గారికి సమస్కరించి వ్రాయునది.
అయ్యా!
విషయం:1) మంథని మండలంలోని సిరిపురం గ్రామ శివారు సర్వేనెంబర్ 173 రామగిరి మండలంలోని ఉప్పర్ల కేసారం గ్రామ శివారు సర్వేనెంబర్ల 35 మరియు [illegible] ప్రభుత్వ భూములను అక్రమంగా ఆక్రమించినా విషయం గురించి.
2) పై వాటికి విద్యుత్ అక్రమ కనెక్షన్ గురించి.
[illegible]

ప్రభుత్వ భూములపై సమగ్ర సర్వే నిర్వహించి, ఆక్రమణలు నిజమని తేలితే వెంటనే వాటిని తొలగించి భూములను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రభుత్వ భూముల్లో విద్యుత్ స్తంభాలు, లైన్లు, ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు అంశంపై కూడా విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ కనెక్షన్లు ఇచ్చినట్లు తేలితే సంబంధిత అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.
ప్రభుత్వ భూముల పరిరక్షణకు రెవెన్యూ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టి, ఆక్రమణలపై సమగ్ర విచారణ జరిపించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.

**ఎలాంటి ఆక్రమణలకు పాల్పడలేదు: కొండ శ్రీనివాస్**

తాను ఎలాంటి ప్రభుత్వ భూమిని ఆక్రమించలేదని తనకున్న భూమికి హక్కులు కలిగి ఉన్నానని కొండా శ్రీనివాస్ తెలిపారు.తాను విద్యుత్ శాఖకు రూ.5 లక్షలు చెల్లించానని తనకు తిరిగి ఐదు లక్షలు చెల్లించి విద్యుత్తు లైను తీసుకుపోతే తనకు ఎలాంటి అభ్యంతరం లేదని అన్నారు.

# తెలంగాణ సచివాలయ ముట్టడికి యత్నం..ఉద్రిక్తత




**రాజన్న సిరిసిల్ల, ప్రజావాణి** తెలంగాణ సచివాలయం వద్ద ఉద్రిక్తత చోటుచేసుకుంది. జాతీయ మాల మహానాడు పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మాలలు జీవో 99 రద్దు చేయాలని రోస్టర్ పాయింట్స్ తగ్గించాలనీ డిమాండ్ చేస్తూ ముస్తాబాద్ మండలం అవునూర్ గ్రామానికి చెందిన నాయకులు సచివాలయ ముట్టడికి యత్నించారు. ప్రభుత్వానికి రోస్టర్ పాయింట్స్ పెంచడం వలన తమకు జరుగుతున్న నష్టాలను తెలియజేయడానికి భారీగా హాజరైన నిరసనకారులు, మద్దతుదారులతో సెక్రెటరియేట్ చుట్టూ పరిస్థితి టెన్షన్ గా మారింది. నిరసనకారులను పోలీసులు అడ్డుకోవడంతో అక్కడ తీవ్ర ఉద్రిక్తత ఏర్పడింది. నీరసనకారుల్ని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ మండలానికి చెందిన నాయకులు జక్కుల యాదగిరి, నేరెళ్ల స్వామి, సొల్ల క్రాంతి, బత్తుల భాస్కర్, బండ రాజు, ప్యారం రమేష్, మంత్రి బాబు, రామస్వామి, నర్సయ్య, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దవంగర నూతన ఎంపీడీవో గా బాధ్యతలు తీసుకున్న ఎండి ఆరిఫ్ హుస్సేన్



**పెద్దవంగర ఆగస్టు 31 ప్రజావాణి** పెద్దవంగర మండల కేంద్రంలో సోమవారం ఎంపీడీవో వి.సురేష్ పదవి విరమణ కార్యక్రమం జరిగింది. అనంతరం పెద్దవంగర ఎంపీడీవో గా ఎండి ఆరిఫ్ హుస్సేన్ బాధ్యతలు తీసుకున్నారు .తొర్రూర్ మండల ఎంపీఓగా విధులు నిర్వహిస్తూ పెద్దవంగర ఎంపీడీవో గా అదనపు బాధ్యతలు స్వీకరించడం జరిగింది.ఎంపీడీవో బాధ్యతలు తీసుకున్న సందర్భంగా వారికి పుష్ప గుచ్ఛం అందించి శాలువాతో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ వాసిరెడ్డి, సీనియర్ అసిస్టెంట్ జానీ, జూనియర్ అసిస్టెంట్లు సోమన్న సురేందర్ రమేష్, ఈసీ సురేష్ టెక్నికల్ అసిస్టెంట్లు యాకన్న,సుమన్, అకౌంటెంట్ మహేందర్, కార్యదర్శులు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# బోడుప్పల్,పోచారం సర్కిలలో పెండింగ్ పనులు పూర్తి చేయండి

- జోనల్ కమిషనర్‌తో తోటకూర అజయ్,కొత్త కిషోర్ గౌడ్,కర్రె రాజేష్ బేటి



**మేడిపల్లి ఆగస్టు 31( మన ప్రజావాణి )**బోడుప్పల్,పోచారం సర్కిళ్ల పరిధిలోని ప్రజా సమస్యలు,అభివృద్ధి పనులపై మాజీ మేయర్ తోటకూర అజయ్ యాదవ్ జోనల్ కమిషనర్ రాధిక గుప్తా ఐఏఎస్ తో సమావేశమై చర్చించారు. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పరిష్కరించి,అభివృద్ధిని వేగవంతం చేయాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో మేడ్చల్ జిల్లా బి-బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, పోచారం డివిజన్ అధ్యక్షుడు కర్రె రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి ఏబీవీపీ


అఖిల భారతీయ విద్యార్థి పరిషత్
కరీంనగర్ విభాగ్
Date :- 31-08-2026
శ్రీయుత గౌరవనీయులైన MRO గారికి సమస్కరించి వ్రాయునది





**ప్రజావాణి ఆగస్టు 31** రాష్ట్రంలోని విద్యార్థులకు సంబంధించిన ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏపీవిపి హుజు రాబాద్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం ఎమ్మార్వో గారికి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా ఏబీవీపీ హుజురాబాద్ టౌన్ సెక్రెటరీ సాయి చరణ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు పేరుకుపోవడంతో పేద మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ నిధులను తక్షణమే విడుదల చేసి కళాశాలకు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు ఫీజు రీయింబర్స్మెంట్ ఆలస్యంగా కారణంగా విద్యార్థులు కళాశాలలో ఫీజు కోసం ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని చదువుపై ప్రభావం పడుతుందని తెలిపారు విద్యార్థులు విద్యకు ఎలాంటి ఆటంకం కలగకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ తరపున కోరారు ఈ కార్యక్రమంలో ఏబీవీపీ హుజురాబాద్ టౌన్ జాయింట్ సెక్రెటరీ రాకేష్ కుమార్ స్వామి కృష్ణ వైస్ ప్రెసిడెంట్ కౌశిక్ పాటు పలువురు ఏబీవీపీ కార్యకర్తలు పాల్గొన్నారు

# గ్రామ పంచాయతీ కార్మికుడికి అండగా పాలకవర్గం: క్వింటా బియ్యం,రూ.5 వేలు ఆర్థిక సాయం అందజేత



**చెన్నారావుపేట ఆగస్టు 31 ప్రజావాణి** చెన్నారావుపేట మండలంలోని జల్లి గ్రామ పంచాయతీ సిబ్బంది సౌరపు తిరుపతి తల్లి ఎల్లమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. మాజీ ఎంపీపీ జక్క అశోక్ ఆదేశాల మేరకు సోమవారం మృతుని కుటుంబానికి సర్పంచ్ యాట సుధాకర్ క్వింటా బియ్యం పంపిణీ చేశారు. అనంతరం ఉపసర్పంచ్ మెరుగు బాబుతో పాటు వార్డు మెంబర్లు కలిసి బాధితుడికి రూ. 5,000 వెలు ఆర్థిక సాయం అందించారు. కష్టకాలంలో కార్మికుడి కుటుంబానికి అండగా నిలిచిన పాలకవర్గాన్ని గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో చాగంటి రాజు, కొర్ర మోహన్, చీకటి నందు, వార్డు మెంబర్లు రఘుపతి, భిక్షపతి, అశ్విని, సువాలి, స్వప్న, లావణ్య, శిరీష తదితరులు పాల్గొన్నారు.

## రాముల గుట్ట శ్రీ రామాలయం ఆలయం ప్రాంగణంలో అన్నదానం



**నస్రుల్లాబాద్ ఆగస్టు 31 (ప్రజావాణి )** నస్రుల్లాబాద్ మండలం పరిధిలో నాచుపల్లి గ్రామ శివారులో రాముల గుట్ట శ్రీ రామాలయ ఆలయం ప్రాంగణంలో శ్రావణమాసం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ రామాలయ ఆలయం కమిటీ సభ్యులు మాట్లాడుతూ శ్రావణమాసం మూడవ సోమవారం అన్నదానం నిర్వహిస్తున్నామని అన్నారు ఆలయ అధ్యక్షుడు సంగం రాజు గ్రామ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్ని దానాల కన్నా అన్నదానం గొప్పదని తెలిపారు. ఈ సేవా కార్యక్రమం కొనసాగుతున్నట్టుగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయం కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## ఇనుగుర్తి ప్రజావాణికి నాలుగు దరఖాస్తులు



**ప్రజావాణి,ఇనుగుర్తి:**ప్రజా సమస్యలు వేగంగా పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వారం వారం మండల స్థాయిలో ప్రవేశపెట్టిన ప్రజావాణి కొనసాగుతోంది. మండల కేంద్రం ఇనుగుర్తి లోని రైతు వేదికలో నిర్వహించిన ప్రజావాణిలో స్థానిక ఎంపీడీవో బండారి పార్థసారధి పాల్గొని ప్రజలు తమ సమస్యలపై సమర్పించిన వినతులను స్వీకరించారు. అనంతరం ఎంపీడీవో మాట్లాడుతూ రెవెన్యూ సమస్యలపైనే నాలుగు దరఖాస్తులు అందినట్లు తెలిపారు.దరఖాస్తులను రిజిస్ట్రేషన్ రిజిస్ట్రేషన్ చేసినట్లు వివరించారు. కాగా ప్రజావాణికి 14 శాఖల అధికారులు హాజరైనట్లు చెప్పారు. గైర్హాజరైన శాఖల అధికారులు కేసముద్రంలోని మంత్రి కార్యక్రమానికి వెళ్లినట్లు పేర్కొన్నారు. ప్రజావాణిలో పలు శాఖలకు చెందిన అధికారులు ఒకే వేదికపై చేరినందున సమస్యలు పరిష్కరించడానికి మార్గం సుగమమవుతుందని మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు తమ సమస్యలను ప్రజావాణి దృష్టికి తీసుకువచ్చి సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కమలాపూర్ మండల్ ప్రజావాణికి 54 దరఖాస్తులు



**ప్రజావాణి ఆగస్టు 31** కమలాపూర్ మండల్ లోని ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మండల స్థాయి ప్రజావాణి కార్యక్రమానికి 54 దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో గుండె బాబు తెలిపారు గృహ నిర్మాణ శాఖకు 40 దరఖాస్తులు రాగా మండల పంచాయతీ అధికారికి 6 రెవెన్యూ శాఖకు 6 దరఖాస్తులు రాగ ఎంపీడీవో కు 1 రాగా విద్యుత్ శాఖకు 1చొప్పున మొత్తం 54 దరఖాస్తులు వచ్చాయి ఇందులో అత్యధికంగా ఇందిరమ్మ ఇల్లు డబుల్ బెడ్రూమ్ లకు సంబంధించి దరఖాస్తులు వచ్చినట్లు ఎంపీడీవో గుండె బాబు తెలిపారు

## ప్రజావాణి కథనానికి స్పందన

- ప్రధాన రహదారిపై గుంతల సమస్యపై అధికారుల స్పందన
- గుంతలను పూడ్చేందుకు తాత్కాలిక మరమ్మతుల పనులు
- సమస్య పరిష్కారంతో వాహనదారులు, స్థానికుల్లో హర్షం


ప్రజావాణి

MANA SAMAGRA PRAJAVANI TELUGU DAILY

ప్రధాన రహదారిపై గుంతలు.... పట్టించుకోని అధికారులు

epaper.prajavaani.net | 2026-07-06 | Page: 3

**సిర్పూర్ టీ, ఆగస్టు 31, ప్రజావాణి ప్రతినిధి సిర్పూర్(టి):** మండల కేంద్రం లోని ప్రధాన రహదారిపై గుంతలతో వాహనదారులు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులపై ప్రజావాణిలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. రహదారి పరిస్థితిని పరిశీలించి గుంతలను పూడ్చేందుకు చర్యలు చేపట్టారు. దీంతో వాహనదారులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సమస్యను వెలుగులోకి తీసుకువచ్చిన ప్రజావాణికి, స్పందించిన అధికారులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.ర్కు తరలించారు. విచారణలో ప్రధాన నిందితుడు మహ్మద్ అలీమ్ పాషా మోసపూరిత మాటలతో మైనర్ బాలికను నమ్మించి, పలుమార్లు బలవంతంగా శారీరకంగా వేధించినట్లు ప్రాథమికంగా తెలిసినట్లు సమాచారం.ఘటనకు పాల్పడిన నిందితుల కోసం రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి గాలింపు చర్యలు ముమ్మరం చేసినట్లు పటాన్‌చెరు సీఐ రవీందర్ తెలిపారు. నిందితులను త్వరలోనే అదుపులోకి తీసుకుని చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. కేసుకు సంబంధించిన అన్ని కోణాల్లో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

## జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా





**మేడ్చల్-మల్కాజిగిరిజిల్లా ఆగస్టు 31 గాడిపల్లి పరమేశ్వర్ జిల్లా ప్రతినిధి ( ప్రజావాణి )** నవ భారత సాక్షరతా కార్యక్రమం కింద ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో భాగమైన మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాలో చేపట్టిన వినూత్న కార్యక్రమాలు జాతీయ స్థాయిలో ప్రశంసలు అందుకున్నాయి.భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ మన జిల్లా కార్యక్రమాలను అభినందిస్తూ, వాటి వివరాలతో కూడిన వ్యాసాన్ని కోరింది. ఆ వ్యాసాన్ని మంత్రిత్వ శాఖకు పంపగా, ఈరోజు కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ తమ అధికారిక ఌ (ట్విట్టర్) ఖాతాలో మన జిల్లా కార్యక్రమాలను ప్రచురించింది. ఇది మన జిల్లాకు, రాష్ట్రానికి గర్వకారణం.కార్యక్రమ వివరాలు మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అడిషనల్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, మార్గదర్శకత్వం మరియు ఆదేశాల మేరకు ఈ విజయం సాధ్యమైంది. వారి సూచనలతో సైబరాబాద్ మున్సిపల్ కమిషనరేట్, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ మరియు GHMC పరిధిలోని అన్ని మున్సిపల్ సర్కిళ్లలో RP (రిసోర్స్ పర్సన్స్ లతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేశాము అక్షరాస్యత లేని వారిని గుర్తించి, ULLAS మరియు తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పై విస్తృత ఓరియంటేషన్ కార్యక్రమాలు నిర్వహించాముస్వచ్ఛంద ఉపాధ్యాయులు మరియు అభ్యాసకులను భారీ ఎత్తున నమోదు చేశాము.ఈ కృషి ఫలితంగా జిల్లాలో అక్షరాస్యత శాతం గణనీయంగా పెరిగింది.ఈ జాతీయ గుర్తింపు మా బృందానికి మరింత ఉత్సాహాన్ని, బాధ్యతను పెంచింది. రాష్ట్రంలోనే మేడ్చల్–మల్కాజిగిరి జిల్లాను 100% అక్షరాస్యత జిల్లాగా తీర్చిదిద్దడానికి మరింత అంకితభావంతో పనిచేస్తాము. కె. అనిత, డిప్యూటీ డైరెక్టర్, వయోజన విద్యా శాఖ, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా

## గిరిజన సమస్యలను సత్వర పరిష్కారం చూపాలి..

- ప్రతి విన్నపాన్ని నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి.
- భద్రాచలం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్





**భద్రాచలం/మన ప్రజావాణి (31 ఆగస్టు 26):** వివిధ గిరిజన గ్రామాల నుండి గిరిజన దర్బార్ లో వివిధ సమస్యల గురించి దరఖాస్తులు చేసుకున్న గిరిజనులకు సంబంధిత యూనిట్ అధికారులు సత్వరమే పరిష్కారం చూపాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి.రాహుల్ అన్నారు. సోమవారం రోజు ఐటిడిఏ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్ ఎస్డిసి ట్రైబల్ వెల్ఫేర్ ఆనందకుమార్ డిడి ట్రైబల్ వెల్ఫేర్ చందన ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్ తో కలిసి ఏజెన్సీ గిరిజన గ్రామాల నుండి వచ్చిన గిరిజనుల నుండి ఆయన అర్జీలు స్వీకరించారు. ఏజెన్సీ గిరిజన గ్రామాలలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన గిరిజనులు భూ సమస్యలు, గృహాలు, ఉపాధి, విద్యుత్, మౌలిక వసతులు తదితర అంశాలపై తమ సమస్యలను పిఓ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ గిరిజనుల సమస్యలను నేరుగా తెలుసుకుని పరిష్కరించేందుకు గిరిజన దర్బార్ కీలక వేదికగా నిలుస్తోందన్నారు. గిరిజనుల నుంచి స్వీకరించిన ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని యూనిట్ అధికారులకు ఆదేశించారు. దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం, నిర్లక్ష్యానికి తావివ్వకూడదని స్పష్టం చేశారు. తక్షణమే పరిష్కరించగల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఇతర సమస్యలను సంబంధిత శాఖలకు పంపించి వాటి పరిష్కార స్థితిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయంతో పనిచేసి గిరిజనులకు సత్వర సేవలు అందించాలని తెలిపారు.

గిరిజన దర్బార్ లో గిరిజనులు సమర్పించిన అర్జీలు పోడు భూముల సమస్యలు, వ్యక్తిగత సమస్యలు, గిరిజన గ్రామాలలో రోడ్డు సౌకర్యం కల్పించుట కొరకు, స్వయం ఉపాధి ద్వారా జీవనాధారం పెంపొందించుకోవడానికి ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, ఎల్టిఆర్ భూముల సమస్యలు పరిష్కరించుట కొరకు, ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో చేరడానికి శిక్షణలు అందించుట కొరకు, దీర్ఘకాలిక వ్యాధులకు వైద్యం చేయించుకోవడానికి ఆర్థిక సహాయం ఇప్పించుట కొరకు, పంట పొలాలకు నీరు అందించడానికి కరెంటు బోరు మంజూరి కొరకు, రైతుబంధు రుణాలు ఇప్పించుట కొరకు, ఇతర ఆర్థిక ప్రయోజనాల కొరకు, గిరిజనులు అర్జీలు సమర్పించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఏపీవో పవర్ వేణు, ఎల్టి ఆర్డిటి మనిధర్, పివిటిజి అధికారి గన్యా, ఏవో సున్నం రాంబాబు, జేడీఎం హరికృష్ణ, మేనేజర్ ఆదినారాయణ, మిషన్ భగీరథ ఏఈఈ వసుంధర, ఐసిడిఎస్ కోఆర్డినేటర్ మౌనిక, వివిధ విభాగాల సిబ్బంది నరేందర్, వెంకటేశ్వర్, విజయ్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

## రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

- నూతన అధ్యక్షుడిగా వడ్లకొండ నవీన్ కుమార్
- పోలీస్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన కార్యవర్గ సభ్యులు





**మన ప్రజావాణి మంచిర్యాల జిల్లా ప్రతినిధి:- ఆగస్టు 31**రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో పోలీస్ అధికారుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నికలు నిర్వహించారు. రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు ఎన్నికల నోడల్ అధికారి, అదనపు డీసీపీ కె శ్రీనివాస్,ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యులు అదనపు డీసీపీ శ్రీనివాస్, ఏసీపీ లు నాగేంద్ర గౌడ్,రమేష్,ఏఓ శ్రీనివాస్ పర్యవేక్షణలో,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ భీమేష్,ఎస్ఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ ఎన్నికల ప్రక్రియ, ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై నోడల్ అధికారి, ఎన్నికల నిర్వహణ అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ ఎన్నికల్లో వివిధ హోదాల్లో పనిచేస్తున్న 70 మంది పోలీస్ అధికారులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ కు చెందిన పోలీస్ కానిస్టేబుల్ వడ్లకొండ నవీన్, ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ రాంచందర్ పై 5 ఓట్ల ఆధిక్యంతో రామగుండం కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం నూతన అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం నూతన అధ్యక్షుడుగా శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ కు చెందిన వడ్లకొండ నవీన్ కుమార్, పోలీస్ కానిస్టేబుల్ 291, ఉపాధ్యక్షులుగా ఎన్ శ్రీనివాస్(ఇన్స్పెక్టర్, సైబర్ క్రైమ్ విభాగం) ఎం తిరుపతి (ఏఎస్ఐ, పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్), ప్రధాన కార్యదర్శిగా జె అంజనేయులు (సబ్ ఇన్స్పెక్టర్, సీసీబీ రామగుండం), సంయుక్త కార్యదర్శిగా కె ఓంకార్(కానిస్టేబుల్, రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్), సంస్థాగత కార్యదర్శిగా డి వినోద్ బాబు (కానిస్టేబుల్, ఎన్టీపీసీ పోలీస్ స్టేషన్), కోశాధికారిగా టి సుందర్ సింగ్ (కానిస్టేబుల్, ధర్మారం పోలీస్ స్టేషన్), కార్యనిర్వాహక సభ్యులుగా ఎండి రిజ్వాన్ షా ఖాన్ (హెడ్ కానిస్టేబుల్ 714, సీఎస్బీ రామగుండం), డి అనిల్ కుమార్ (కానిస్టేబుల్, బసంత్‌నగర్ పోలీస్ స్టేషన్), సిహెచ్ దేవరాజ్ (కానిస్టేబుల్, సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్), కార్యవర్గ సభ్యులుగా ఎం రాజిత, (మహిళా పోలీస్ కానిస్టేబుల్, పెద్దపల్లి టౌన్ పోలీస్ స్టేషన్), ఏ కపిల్ (ఏఆర్ పోలీస్ కానిస్టేబుల్, సీఏఆర్ రామగుండం), డి రాజం (ఏఆర్ఎస్ఐ, సీఏఆర్ బెల్లంపల్లి) లు ఎన్నికయ్యారు. ఎన్నికల్లో విజయం సాధించిన నూతన పోలీస్ అధికారుల సంఘం కార్యవర్గ సభ్యులు సోమవారం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ను సీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని, మొక్కలను అందజేశారు.ఓట్ల లెక్కింపు పూర్తయిన అనంతరం విజయం సాధించిన అభ్యర్థులకు పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారికంగా ఎన్నికల ధ్రువీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ, నూతనంగా ఎన్నికైన రామగుండం కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం కార్యవర్గ సభ్యులకు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.పోలీస్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలపై సంఘం ప్రతినిధులు తక్షణమే స్పందించాలని సూచించారు. సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి,వాటి పరిష్కారానికి చొరవ చూపాలన్నారు.పోలీస్ అధికారుల సంఘం సిబ్బందికి ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ,వారి సంక్షేమం కోసం కృషి చేయాలని సీపీ ఆకాంక్షించారు. సంఘం బాధ్యతాయుతంగా, సమన్వయంతో పనిచేస్తూ పోలీస్ సిబ్బందికి స్ఫూర్తిదాయకంగా నిలవాలని సూచించారు.

## ఘనంగా ఈర్ల రాజు ముదిరాజ్ జన్మదిన వేడుకలు

- పెద్ద ఎత్తున తరలివచ్చిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు





**అమీన్పూర్, ఆగస్టు 31(ప్రజావాణి):**అమీన్పూర్ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ జన్మదిన వేడుకలు సోమవారం అమీన్పూర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాలు, కాలనీల నాయకులు, యువత, అభిమానులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యుల సమక్షంలో ఈర్ల రాజు ముదిరాజ్ కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు. పలువురు నాయకులు ఆయనను శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. యువత, అభిమానులు సైతం పెద్ద సంఖ్యలో హాజరై తమ అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ, తన జన్మదినాన్ని పురస్కరించుకుని పెద్ద ఎత్తున తరలివచ్చి శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తలు, నాయకులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, కుటుంబ సభ్యులు చూపిన ప్రేమాభిమానాలు తనకు ఎంతో ఆనందంతో పాటు మరింత బాధ్యతను కలిగించాయని పేర్కొన్నారు."నా జన్మదిన సందర్భంగా నన్ను ఆశీర్వదించేందుకు, శుభాకాంక్షలు తెలిపేందుకు వచ్చిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. మీ అందరి ప్రేమాభిమానాలు, ఆశీస్సులే నాకు మరింత ప్రజాసేవ చేసేందుకు బలాన్ని, స్ఫూర్తిని ఇస్తాయి. ప్రజల కోసం, కార్యకర్తల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవ చేయడమే నా లక్ష్యం" అని ఆయన అన్నారు.అమీన్పూర్ మండలంలో బీజేపీని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని ఈర్ల రాజు ముదిరాజ్ తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజల సహకారంతో రాబోయే రోజుల్లో మరింత ఉత్సాహంగా ప్రజాసేవ కార్యక్రమాలను కొనసాగిస్తానని చెప్పారు.ఈ కార్యక్రమంలో అమీన్పూర్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు, వివిధ గ్రామాలు, కాలనీల నాయకులు, యువత, మిత్రులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులు తొలగించాలి.ప్రజావాణిలో చేతన్‌నగర్ గ్రామస్తుల ఫిర్యాదు.

- మద్యం మత్తులో ఆకృత్యాలు.గ్రామస్తులకు తీవ్ర ఇబ్బందులు.
- అర్ధరాత్రి వరకు మద్యం విక్రయాలు.చర్యలు తీసుకోవాలని వేడుకోలు.
- మహిళలు,చిన్నారులకు ఇబ్బందులు.బెల్ట్ షాపులపై చర్యలు కోరిన గ్రామస్తులు.



**కోటగిరి/ప్రజావాణి:-**పోతంగల్ మండలంలోని చేతన్‌నగర్ గ్రామంలో పగలు,రాత్రి తేడా లేకుండా కొనసాగుతున్న బెల్ట్ షాపులపై చర్యలు తీసుకుని వాటిని తొలగించాలని గ్రామ స్తులు డిమాండ్ చేస్తున్నారు.సోమవారం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో గ్రామస్తులు అధికారులకు ఈ విషయమై సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేశారు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. చేతన్‌నగర్‌లో కొనసాగుతున్న పలు బెల్ట్ షాపులకు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు వచ్చి మద్యం సేవిస్తున్నారని తెలిపారు.ఈ మద్యం మత్తులో అర్ధరాత్రి వరకు రోడ్లపై తిరుగుతూ స్థానికులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని ఆరోపించారు.గతంలో మద్యం సేవించి రాత్రివేళ రోడ్డు ప్రమాదాలకు గురై మృతి చెందిన ఘటనలు కూడా చోటుచేసుకున్నాయని పేర్కొన్నారు.చుట్టుపక్కల గ్రామాల్లో బెల్ట్ షాపులు లేకపోవడంతో ఆయా గ్రామాల వారు చేతన్‌నగర్‌కు వచ్చి మద్యం సేవిస్తున్నారని,అనంత రం మద్యం మత్తులో తమ కుటుంబ సభ్యులతో గొడవలకు దిగుతున్న ఘటనలు కూడా జరుగుతున్నాయని గ్రామస్తు లు తెలిపారు.మద్యం సేవించిన కొందరు రోడ్లపై ఖాళీ సీసా లను పగులగొట్టడం,విచ్చలవిడిగా అరుస్తూ హంగామా చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.దీంతో గ్రామంలోని మహిళలు,చిన్నారులు,ఇతర గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి చేతన్ నగర్‌లో కొనసాగుతున్న బెల్ట్ షాపులపై విచారణ జరిపి, వాటిని వెంటనే తొలగించాలని గ్రామస్తులు ప్రజావాణిలో అధికారులను కోరారు.

# కార్మిక హక్కుల కోసం ఏఐటీయూసీ నిరంతర పోరాటం

- సమ్మె నోటీసు తో దిగివచ్చిన సింగరేణి యాజమాన్యం
- ఒప్పందాలపై టీబీజీకేఎస్ నేతల ఆరోపణలు అర్థరహితం
- ఎస్సిడబ్ల్యూయు (ఏఐటియుసి) రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య



**మన ప్రజావాణి మందమర్రి:- ఆగస్టు 31**సింగరేణి కార్మికుల హక్కుల కోసం గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియుసి) ఇచ్చిన సమ్మె నోటీసు ప్రభావంతో దిగివచ్చిన సింగరేణి యాజమాన్యం 32 డిమాండ్లలో 23 కీలక డిమాండ్లకు అంగీకరించిందని, ఇది చరిత్ర తిరగరాసిన విజయమని, సింగరేణి కార్మికుల హక్కుల సాధనకు సమస్యల పరిష్కారానికి యూనియన్ ఎల్లప్పుడు పోరాడుతుందని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య తెలిపారు. సోమవారం పట్టణంలోని యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సింగరేణి కార్మికుల హక్కుల సంక్షేమం, ఉద్యోగ భద్రత కోసం ఏఐటీయూసీ చేస్తున్న నిరంతర పోరాటంలో మరో కీలక విజయం సాధించిందని తెలిపారు. కార్మిక సమస్యల పరిష్కారం కొరకు జూన్ 8న యూనియన్ ఇచ్చిన సమ్మె నోటీసు పై యజమాన్యంతో పలుమార్లు ఆర్ఎల్సి సమక్షంలో చర్చలు నిర్వహించగా, ఆగస్టు 27న హైదరాబాద్ లో జరిగిన కీలక చర్చల్లో సింగరేణి యాజమాన్యం ప్రధాన డిమాండ్లపై సానుకూలంగా స్పందించి, పలు కీలక ఒప్పందాలకు అంగీకరించిందని తెలిపారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లపై ఏఐటీయూసీ కొనసాగించిన ఒత్తిడి, పోరాటం ఫలితంగానే యజమాన్యం దిగివచ్చి, కార్మికులకు అనుకూలంగా నిర్ణయాలు తీసుకుందన్నారు. ఈ చర్చల్లో కుదిరిన కీలక ఒప్పందాలలో ముఖ్యంగా కోలిండియా మాదిరి పెర్క్స్ పై ఐటి ని యాజమాన్యమే భరించేందుకు అంగీకరించిందని తెలిపారు. సర్వీసులో సహజ మరణం పొందిన కార్మికుడి కుటుంబానికి 20 లక్షల రూపాయలు చెల్లించే చారిత్రాత్మక ఒప్పందం కుదిరిందన్నారు. కార్మికుల మెడికల్ సమస్యలు త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రతి నెల మెడికల్ బోర్డు నిర్వహించేందుకు యాజమాన్యం అంగీకరించిందన్నారు. 2025–26 ఆర్థిక సంవత్సరంలో సింగరేణికి వచ్చిన వాస్తవ లాభాలను దసరా లోపు ప్రకటించేందుకు అవసరమైన ప్రభుత్వ అనుమతులు తీసుకొనే చర్యలు చేపడుతామని యాజమాన్యం తెలిపిందన్నారు. బదిలీలలో 3 ఏళ్ల నిబంధనను తొలగించి, ఖాళీల ఆధారంగా ఒక సంవత్సరం నిబంధనతో బదిలీలు చేపట్టేందుకు యాజమాన్యం అంగీకరించిందని తెలిపారు. సీనియర్ మైనింగ్ స్టాఫ్ లుగా పనిచేస్తున్న అర్హులైన ఉద్యోగులకు సకాలంలో ఓవర్ మెన్ పదోన్నతులు కల్పించేందుకు యాజమాన్యం అంగీకరించిందన్నారు. మారుపేర్ల సమస్యపై ప్రభుత్వం సూచించిన మార్గదర్శకాలను పాటిస్తూ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందని,ఈ కమిటీలో యూనియన్ ప్రతినిధులకు సైతం భాగస్వామ్యం కల్పించనున్నట్లు యాజమాన్యం తెలిపిందన్నారు. సింగరేణి కార్మికులకు, వారి కుటుంబ సభ్యులకి మెరుగైన వైద్య సేవలు అందించేందుకు హైదరాబాద్ లో సింగరేణి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేసే అంశంపై యాజమాన్యం అంగీకారం తెలిపిందన్నారు. దాదాపు 22 సంవత్సరాలుగా మార్పులేని మెడికల్ అటెండెన్స్ నిబంధనలను సవరించేందుకు యాజమాన్యం అంగీకరించిందని తెలిపారు. సర్వీస్ నుంచి దిగిపోయిన కార్మికులకు ఓపి సేవలతో పాటు వారం రోజులు చికిత్స అందించే విధంగా చర్యలు తీసుకోవడానికి యాజమాన్యం అంగీకరించిందన్నారు. సింగరేణి పరిధిలోని విద్యాసంస్థల్లో పూర్తిస్థాయిలో సిబిఎస్ఈ సిలబస్ అమలు చేసే అంశంపై యాజమాన్యం సానుకూల స్పందించిందన్నారు. గనులలో కార్మికుల భద్రతకు సంబంధించి అవసరమైన సేఫ్టీ మెటీరియల్ ను సకాలంలో అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుంటామని యాజమాన్యం తెలిపిందన్నారు. మందమర్రి, క్యాతనపల్లి మున్సిపాలిటీల పరిధిలో పనిచేస్తున్న కార్మికులకు 9 శాతం హెచ్ఆర్ఏ చెల్లించేందుకు యాజమాన్యం అంగీకరించిందన్నారు. డిసిప్లినరి యాక్షన్ కింద సంవత్సరాల తరబడి పెండింగ్లో ఉన్న డిస్మిస్ కేసులను పరిష్కరించేందుకు ఈ సమావేశంలో యాజమాన్యం తన అంగీకారాన్ని తెలిపిందన్నారు. మెకానికల్, ఎలక్ట్రికల్, అండర్ గ్రౌండ్, మైనింగ్ స్టాఫ్ లో జనరల్ అసిస్టెంట్ గా ఉన్న ఉద్యోగుల సమస్యలను పరిశీలించి, అర్హతలకు అనుగుణంగా సర్ఫేస్ లో సూటబుల్ జాబు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని యాజమాన్యం తెలిపిందన్నారు. సింగరేణిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులందరికీ ఈఎస్ఐ వైద్య సదుపాయం అందేలా చర్యలు తీసుకుంటామని యాజమాన్యం అంగీకరించిందన్నారు. పెండింగ్లో ఉన్న డిపెండెంట్ ఉద్యోగాల కేసులను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామన్నారు. సింగరేణిలో పనిచేసిన ఉద్యోగులు సాంకేతిక విద్యను కొనసాగించేందుకు సాయంత్రం కళాశాలలో చదువుకోవడానికి అవసరమైన ఎన్ఓసి లు జారీ చేసేందుకు యాజమాన్యం అంగీకరించిందని తెలిపారు. సింగరేణిలో ఖాళీగా ఉన్న క్లరికల్, ఎలక్ట్రిషియన్, ఫిట్టర్, పారామెడికల్, ఎస్ అండ్ పిసి సెక్యూరిటీ గార్డులు, ఎలక్ట్రికల్, మెకానికల్ సూపర్వైజర్లు, తదితర పోస్టుల భర్తీకి చర్యలు తీసుకునేందుకు యజమాన్యం తన సమ్మతిని తెలియజేసిందన్నారు. ఈపీ ఫిట్టర్లు, క్లాంప్ ఫిట్టర్లు, సర్వేయర్లు తదితర కేడర్ స్కీమ్ లకు సంబంధించిన సమస్యలు పరిశీలించి, పరిష్కరిస్తామని యాజమాన్యం హామీ ఇచ్చిందన్నారు. మెడికల్ ఫిట్ అయినప్పటికీ పెండింగ్లో ఉన్న 149 డిపెండెంట్ లకు నెల రోజుల్లోపు ఆఫీస్ ఆర్డర్ లు జారీ చేసేందుకు యాజమాన్యం అంగీకరించిందన్నారు. కార్మికులకు సొంతింటి పథకం కింద 250 గజాల స్థలం కల్పించే అంశంపై ప్రభుత్వంతో చర్చించి, నిర్ణయం తీసుకుంటామని యాజమాన్యం తెలిపిందన్నారు. కార్మికుల హక్కుల కోసం ఏఐటీయూసీ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని, కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యం, హక్కుల సాధనే ధ్యేయంగా ఏఐటియుసి పనిచేస్తుందన్నారు. కొన్ని కార్మిక సంఘాలు పనికట్టుకుని యూనియన్ సమ్మె నోటీస్ పై చర్చలతో కాలయాపన చేస్తున్నారని ఆరోపించినప్పటికీ, నిన్న జరిగిన సమావేశంలో 32 డిమాండ్లకు గాను 23 డిమాండ్లను ఆర్ఎల్సి సమక్షంలో యాజమాన్యాన్ని ఒప్పించి, పరిష్కరించడం జరిగిందని తెలిపారు. పెర్క్స్ పై ఐటి తిరిగి చెల్లింపు సమస్యపై గత ప్రభుత్వ హయాంలో సర్కారు సంఘాలు విఫలమైనప్పటికీ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జటిలమైన ఈ సమస్యను పరిష్కరించడంలో ఏఐటీయూసీ పోరాటం ద్వారా కార్మికుల ఐక్యతతో సాధించుకోవడం జరిగిందన్నారు. సర్కారు సంఘాల కుటిల బుద్ధితో ఇంతకాలం కాలయాపన జరిగిందని, కార్మికుల పోరాటాలతో యాజమాన్యాలు, ప్రభుత్వాలు తలవంచక తప్పదని తెలిపారు. ఏఐటియుసి కుదుర్చుకున్న ఒప్పందాన్ని టీబీజీకేఎస్ సంఘం విద్రోహపూరిత ఒప్పందమని ఆరోపించడంపై తీవ్రంగా మండిపడ్డారు. గుర్తింపు సంఘంగా కొనసాగిన 12 సంవత్సరాలలో ఏ ఒక్క ఒప్పందం చేయకుండా, కోలిండియాలో అమలు చేస్తున్న పెర్క్స్ పై ఐటి మినహాయింపును సింగరేణిలో అమలు చేయకుండా కాలయాపన చేసిన సంఘం, సిగ్గులేకుండా నేడు ఏఐటీయూసీ ని విమర్శించడం తగదన్నారు. దమ్ముంటే విలేకరుల, మేధావుల సమక్షంలో ఒప్పందంపై చర్చకు రావాలని సవాలు విసిరారు. వారి హయాంలో ఏ ఒక్క నూతన బొగ్గు గని తీసుకురాకుండా, కార్మికుల డబ్బులు దండుకొని, కోర్టుల చుట్టూ తిరిగి సంఘంలో ఎన్నికలు పెట్టకొని రచ్చకెక్కిన నీచులని ఘాటుగా విమర్శించారు. టిబిజికేఎస్ నిర్వాహకం వల్లనే గత శాసనసభ ఎన్నికల్లో కోల్ బెల్ట్ వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు ఓడిపోవడం జరిగిందని, గత గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో చేతకాకనే తోక ముడిచారని ధ్వజమెత్తారు. స్వయానా కేసీఆర్ టిబిజికేఎస్ నేతలపై మొట్టికాయలు వేసిన వారికి సిగ్గు రావడం లేదని, ఇలాంటి నీచుల మాటలు కార్మిక వర్గం నమ్మవద్దని కోరారు. కుదిరిన 23 డిమాండ్లను కచ్చితంగా అమలు అవుతాయని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో యూనియన్ ఆధ్వర్యంలో నూతన బొగ్గు గనులు, శ్రావణ్ పల్లి, సత్తుపల్లి, ఇల్లందు,గోలేటి తదితర ఏరియాలోని బొగ్గు బ్లాక్లను తీసుకు రావడంజరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్రాంచ్ కార్యదర్శులు శైలేంద్ర సత్యనారాయణ, దాగం మల్లేష్, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, ఏరియా నాయకులు సోమిశెట్టి రాజేశం, కంది శ్రీనివాస్, పెద్దపెల్లి బానయ్య, ఎగేటి రాజేశ్వరరావు, పిట్ కార్యదర్శులు గాండ్ల సంపత్, సిహెచ్ని శర్మ, కలువల శ్రీనివాస్, పారిపెల్లి సంజీవ్, పిట్ నాయకులు పంగ చంద్రశేఖర్, ఊరకొండ శ్రీకాంత్, కోటయ్య లు పాల్గొన్నారు.

# కొత్త పెన్షన్ల దరఖాస్తుల గడువు సెప్టెంబర్ 15 వరకు పొడిగింపు




**ప్రజావాణి ఆగస్టు 31** కమలాపూర్ మండల్ తెలంగాణ రాష్ట్రంలో కొత్త పెన్షన్ల దరఖాస్తులు గడువు ప్రభుత్వం పొడిగించింది ముందుగా ప్రకటించిన పెన్షన్ ప్రకారం ఆగస్టు 31 చివరి తేదీగా ఉండగా సర్వర్ సమస్యలు సాంకేతిక కారణాలతో పాటు ఆదాయ ధ్రువీకరణ వంటి అవసరమైన పత్రాలు అందుబాటులోకి రావడంతో ఆలస్యం కావడంతో పలువురు అర్హులు దరఖాస్తు చేసుకోలేకపోయారు లబ్ధిదారుల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిగణలోనికి తీసుకున్న ప్రభుత్వ దరఖాస్తుల స్వీకరణ గడువును సెప్టెంబర్ 15 వరకు పొడిగించింది ఈ మేరకు మంత్రి సీతక్క వెల్లడించినట్లు సమాచారం కొత్త పెన్షన్లలో వితంతువులు ఒంటరి మహిళలు దివ్యాంగులు చేనేత కార్మికులు గీత కార్మికులు డయాలసిస్ ఫైలేరియా వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ప్రాధాన్యత అధికారులు తెలిపారు ఇప్పటికే ప్రజా పాలనా లేదా గ్రామ సభల ద్వారా దరఖాస్తు చేసుకున్న అర్హులు మళ్ళీ కొత్తగా దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు ఇంకా దరఖాస్తు చేసుకొని అర్హులు పొడిగించిన గడువులోగా అవసరమైన ధృవీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు

# అనంతగిరిపల్లి 10.వార్డ్ లో నూతన బోర్ వెల్ పనులు ప్రారంభం..



**ప్రజా వాణి, వికారాబాద్ జిల్లా,ఆగస్టు 31:**వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని 10. వార్డ్ అనంతగిరి పల్లి బలిజగూడెం లో తాగునీటి సమస్యను తీర్చేందుకు నూతన బోర్ వెల్ పనులను వికారాబాద్ మున్సిపల్ వైస్ చైర్మన్,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టీజెయంయు అధ్యక్షులు అర్థ సుధాకర్ రెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,బోర్ సాంక్షన్ చేసినందుకు తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి వికారాబాద్ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ కి అలాగే మునిసిపల్ చైర్పర్సన్ గడ్డం అనన్య కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. స్వయంగా దగ్గరుండి పనులు ప్రారంభించిన వైస్ చైర్మన్,బల్జ గూడెం ప్రజలకు త్వరలోనే శాశ్వత తాగునీటి సమస్యకు పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రెడ్యానాయక్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ నందు,పవన్,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

### హుజురాబాద్ పట్టణంలో విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ హుజురాబాద్ శాఖ ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు.



**హుజురాబాద్ (ప్రజావాణి)ఆగస్టు 31:**ఈ సందర్భంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ హుజురాబాద్ పట్టణ కార్యదర్శి సాయి చరణ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు పేరుకుపోవడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ నిధులను తక్షణమే విడుదల చేసి కళాశాలలకు బకాయిలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్మెంట్ నిధుల విడుదలలో జాప్యం కారణంగా విద్యార్థులు కళాశాలల్లో ఫీజుల కోసం ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని, దీంతో వారి చదువుపై ప్రభావం పడుతోందని అన్నారు. విద్యార్థుల విద్యకు ఎలాంటి ఆటంకం కలగకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ హుజురాబాద్ పట్టణ సంయుక్త కార్యదర్శులు రాకేష్, కుమారస్వామి, కృష్ణ, ఉపాధ్యక్షులు మణిప్రీతం, కౌశిక్‌తో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సింగరేణి అభివృద్ధిలో కార్మిక సంఘాల పాత్ర అత్యంత కీలకం

- ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ
- గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీతో 21వ స్ట్రక్చర్ సమావేశం



**మన ప్రజావాణి, మందమర్రి:- ఆగస్టు 31**సింగరేణి సంస్థ అభివృద్ధి లోనూ, ఉత్పత్తి ఉత్పాదకత సాధనలోనూ కార్మిక సంఘాల పాత్ర అత్యంత కీలకమైందని సింగరేణి ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ తెలిపారు. సింగరేణి కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా, వారి సమస్యల పరిష్కారానికి సోమవారం ఏరియా జీఎం కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ఏరియా జీఎం రాధాకృష్ణ అధ్యక్షతన సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి తో 21వ నిర్మాణాత్మక సమీక్ష సమావేశం (స్ట్రక్చర్ మీటింగ్) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూనియన్ ఏరియా బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, బెల్లంపల్లి బ్రాంచ్ కార్యదర్శి దాగం మల్లేష్, రామకృష్ణాపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎండి అక్బర్ ఆలీ, ఇతర ముఖ్య నాయకులు హాజరై, కార్మిక సమస్యలు యాజమాన్యం దృష్టికి తీసుకువెళ్లారు. ఈసందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, ఏరియా గనుల్లో సేఫ్టీ మెటీరియల్, డ్రిల్ రాడ్లు, బిట్లు, రూఫ్ బోల్ట్ల కొరత తీర్చకపోవడం వల్ల బొగ్గు ఉత్పత్తి, కార్మికుల భద్రత తీవ్రంగా దెబ్బతింటుందని తెలిపారు. కేకేఓసీపి లో కన్వేయర్ బెల్ట్ కు నష్టం వాటిల్లకుండా, అది సహజంగా పనిచేసేందుకు బెల్టుకు ఇరువైపుల పేరుకుపోయిన షెల్ కుప్పలను వెంటనే తొలగించాలన్నారు. ఏరియా స్టోర్స్ లో ఖాళీగా ఉన్న టెండాల్, టెండాల్ సూపర్వైజర్, ఎస్కార్ట్ డ్రైవర్, లోడింగ్, అన్లోడింగ్ జనరల్ అసిస్టెంట్ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని, కంప్యూటర్లు, ముఖ్యమైన రికార్డులు దెబ్బతినకుండా, దెబ్బతిన్న ఆస్బెస్టాస్ షీట్లను తీసివేసి, ఐరన్ రూఫింగ్ షీట్లను ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా డిస్పెన్సరీ లలో కార్మికులకు సూచించిన అన్ని రకాల మందులు పూర్తిస్థాయిలో అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏరియాలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులకు కొత్త యూనిఫామ్ క్లాత్, షూస్, క్వాలిటీ కిట్లను అందించాలని, నిర్ణీత ప్రాంతంలో మొబైల్ చెక్ పోస్ట్ లను ఏర్పాటు చేయడంతో పాటు పాత ఫర్నిచర్ స్థానంలో కొత్త కుర్చీలు, టేబుళ్లను ఏర్పాటు చేయాలన్నారు. చెక్ పోస్ట్ ల వద్ద పిచ్చి మొక్కలను తొలగించాలని సూచించారు. ఏరియా గనులు, విభాగాలలో ఖాళీగా ఉన్న ఆఫీస్ అటెండెంట్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. కార్మికుల భద్రత, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని యాజమాన్యం సమస్యలను త్వరితగతిన సానుకూల నిర్ణయం తీసుకోవాలని కోరారు. అనంతరం ఏరియా జీఎం ఎన్ రాధాకృష్ణ మాట్లాడుతూ, యూనియన్ నాయకులు ప్రస్తావించిన సమస్యలపై సానుకూలం గా స్పందించారు. అర్హత కలిగిన అన్ని పనులను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు ఉత్పత్తి లక్ష్యాల సాధనలో కార్మికులు, సంఘాలు అందించిన సహకారం అభినందనీయమని తెలిపారు. భవిష్యత్తులోనూ ఇదే విధానంతో ముందుకు సాగాలని కోరారు. సింగరేణి సంస్థ కేవలం ఉత్పత్తి లక్ష్యాలకే పరిమితం కాకుండా ఉద్యోగుల, కార్మికుల సంక్షేమానికి అగ్ర తాంబూలం ఇస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం జివిఎల్ ప్రసాద్, ఏరియా ఇంజనీర్ ఈ అండ్ ఎం బాలజీ భగవతి జ, కేకే గ్రూప్ ఏజెంట్ ఖాదిర్, శాంతిఖని గ్రూప్ ఏజెంట్ సంతోష్ కుమార్, కేకే ఓసి ప్రాజెక్ట్ అధికారి రాంబాబు, డిజిఎం పర్సనల్ సిహెచ్ అశోక్, డిజిఎం ఐఈడి కిరణ్ కుమార్, డిజిఎం సివిల్ షేక్ మదీనా భాష, డిజిఎం ఏరియా స్టోర్స్ రవీందర్, డిజిఎం సర్వే దేశాయ్, డివైసిఎంఓ ఏహెచ్ ఆర్కేపి మధు కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ నాగేశ్వరరావు, వర్క్ షాప్ డివైఎస్ఈ నరేష్, ఏరియా ఎస్ అండ్ పిసి ఎస్ఎస్ఓ వెంకటేశ్వర్ రెడ్డి, సిహెచ్పి ఎస్ఈ చంద్రమౌళి, ఆర్ఆర్టి ఇంచార్జ్ రామ్మోహన్, సీనియర్ పిఓ కార్తీక్, యూనియన్ ఏరియా ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్, జిఎం స్థాయి స్ట్రక్చర్ కమిటీ సభ్యుడు రాజేశం, సింగరేణి అధికారులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# మంత్రాల పేరుతో భయభ్రాంతులు.. పూజారిపై కేసు



**కౌటాల, ఆగస్టు 31, ప్రజావాణి ప్రతినిధి**కౌటాల: మంత్రాల పేరుతో భయభ్రాంతులకు గురిచేశారంటూ వీరదండి గ్రామానికి చెందిన జాడే నానాజీ (55) పోలీసులకు ఫిర్యాదు చేశారు. తనను భయపెట్టేలా పూజారి కోవే గణపతి వ్యవహరించారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో నానాజీ ఫిర్యాదు మేరకు పూజారి కోవే గణపతిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు కౌటాల ఎస్ఐ కె. సతీష్ తెలిపారు.

# ఊకె శిరీష మృతినీ నిరసిస్తూ అశ్వారాపేట నియోజకవర్గంలో భారీ ర్యాలీ:

- నిందితులు ఎంతటివారైనా ఉపేక్షించేది లేదు వారిని కఠినం గా శిక్షించాలి-ఎమ్మెల్యే జారే
- పాల్గొన్న పలు పార్టీల నాయకులు, ఆదివాసీ సంఘాలు,విద్యార్థి సంఘాలు, విద్యార్థులు.



**అశ్వారాపేట, ప్రజావాణి న్యూస్ ఆగష్టు 31:**హైదరాబాద్ లో దారుణ మృతికి గురైన ఊకె శిరీష మృతిని నిరసిస్తూ, ఆమె కుటుంబానికి తక్షణమే న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ అశ్వారాపేట నియోజకవర్గ వ్యాప్తంగా శాంతియుత కొవ్వొత్తుల నిరసన ర్యాలీ నిర్వహించారు. ఆదివాసీ సంఘాలు, విద్యార్థి నాయకుల పిలుపు మేరకు చేపట్టిన ఈ ర్యాలీకి ప్రజాసంఘాలు, స్థానికులు పెద్ద ఎత్తున మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ... శిరీష మృతికి కారణమైన నిందితులు ఎంతటి వారైనా, ఎంతటి ప్రభావశీలురైనా చట్టం ముందు ఉపేక్షించేది లేదని తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. కేసు విచారణను వేగవంతం చేసి, ఘటనకు బాధ్యులైన వారికి చట్టపరంగా కఠినమైన శిక్ష విధించాలన్నారు. బాధితురాలి కుటుంబానికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలిచి తగు న్యాయం చేయాలని కోరారు. న్యాయం జరిగే వరకు శాంతియుత పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే,వివిధ రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు, ఆదివాసీ సంఘాల నాయకులు, విద్యార్థులు మరియు మహిళలు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కొవ్వొత్తులతో నిరసన తెలిపారు.

# సెప్టెంబర్ 2 నుండి బీఆర్ఎస్ ఆందోళనకు సమాయత్తం



**ముదిగొండ ఆగస్టు 31 ప్రజావాణి ప్రతినిధి** బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన ఇచ్చిన హామీలు నెరవేర్చాలని సెప్టెంబర్ నుండి 8 వరకు ముదిగొండ మండలంలో వివిధ రూపాల్లో ఆందోళన నిర్వహించాలని బి ఆర్ ఎస్ ముదిగొండ మండల కమిటీ సమన్వయ కమిటీ సభ్యుల సమావేశం సోమవారం మధ్యాహ్నం ముదిగొండలో జరిగింది

1)సెప్టెంబర్ 2న నియోజకవర్గాల కేంద్రాల్లో ధర్నాకు పిలుపు అదేరోజు బాకీ కార్డుల ఇంటింటికి అందజేత

2 మూడో తారీఖున
రుణమాఫీ అమలు చేయాలని 22ఏ జాబితా నుండి నిషేధిత వ్యవసాయ భూములను తొలగించాలని
రైతు బీమా అమలు చేయాలని ముదిగొండ హై స్కూల్ నుండి బస్టాండ్ సెంటర్ మీదుగా రెవెన్యూ కార్యాలయం వరకు ర్యాలీ అనంతరం సదస్సు తాసిల్దార్ కి వినతిపత్రం అందజేత

3) వికలాంగుల వృద్ధాప్య పెన్షన్లు కళ్యాణ లక్ష్మి మహాలక్ష్మి స్కీం అమలు చేయాలని ముదిగొండ లో వంటావార్పు కార్యక్రమంమహిళలు తో ర్యాలీ నిర్వహించాలని
మహిళలను భారీగా తరలించాలని

4 ) ఐదో తారీఖు నాడు విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ అమలు చేయాలని జాబ్ క్యాలెండర్ యూత్ డిక్లరేషన్ పై

5 )ఏడో తారీఖు నా, మండలంలో వివిధ స్థానిక సమస్యలపై ప్రజావాణిలో భారీగా వినతి పత్రాలు అందజేయాలని

6 ఈ పథకాలన్నీ అమలు చేయడంలో విఫలమయ్యారని తక్షణమే అమలు చేయాలని అంబేద్కర్ గారి విగ్రహానికి వినతి పత్రాలు అందజేత కార్యక్రమం ఉంటుంది
కావున మండలంలోని పార్టీ కార్యకర్తలు నాయకులు మహిళలు భారీగా ఆయా తేదీల్లో తరలిరావాలని కమిటీ విజ్ఞప్తి చేసింది
ర్యాలీలో జెండాలు టవల్స్ అందజేసే బాధ్యులని
డీజే సౌండ్ సిస్టం చూసే బాధ్యతలను
వంటావార్పు సంబంధించిన బాధ్యులను
ఆర్థిక కమిటీని
సదస్సు సందర్భంగా టెంటు కుర్చీలు వేసే బాధ్యులను
ఈ సందర్భంగా కేటాయించారు
ఈ కార్యక్రమంలో అన్ని జయప్రదం చేయాలని సమావేశంలోని మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్ మాజీ మండల అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మారెడ్డి సీనియర్ నాయకులు బంకా మల్లయ్య తోట ధర్మారావు బత్తుల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు

## లింగమయ్య శివాలయం దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేసిన మాజీ సర్పంచ్ కాజా వెంకటేశ్వరరావు.





నస్రుల్లాబాద్ ఆగస్టు 31 (ప్రజావాణి) లింగమయ్య గ్రామం లో వెలసిన శివాలయం ఆలయంలో శ్రావణం మూడవ సోమవారం రోజున నాచుపల్లి మాజీ సర్పంచ్ కాజా వెంకటేశ్వరరావు. ప్రత్యేక పూజలు చేశారు. శివునికి మంత్రం పుష్పం పూజలను వేద మంత్రాలతో జరిపించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదం వితరణ చేశారు. అనంతరం ఆలయం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయం కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన కంటారెడ్డి తిరుపతిరెడ్డి



చిన్నశంకరంపేట,ఆగస్టు31,మన ప్రజావాణి: చిన్న శంకరంపేట మండల పరిధిలోని ధర్పల్లి గ్రామానికి చెందిన వడ్డెర కనకయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. ఇట్టి విషయం స్థానిక నాయకుల ద్వారా బిఆర్ఎస్ తెలుసుకున్న మెదక్ జిల్లా ఇంచార్జ్ రాష్ట్ర నాయకులు గంటారెడ్డి తిరుపతిరెడ్డి బాధిత కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మహిపాల్ రెడ్డి మాజీ ఎంపీటీసీ ఉప్పర శ్రీను బిఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్గో సేవలు పునఃప్రారంభం

- రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారు
- కార్గో కేంద్రాన్ని డిపో మేనేజర్ (డీఎం) రవీంద్రనాథ్ పీసీసీ (పి సి సి) ఏజెంట్ కార్గో నిర్వాహకులు గూటం ప్రశాంత్ ఆధ్వర్యంలో







జమ్మికుంట ఆగస్టు 31 (ప్రజావాణి) గత నెల రోజులుగా నిలిచిపోయిన ఆర్టీసీ కార్గో సేవలు నూతన టెండర్ ప్రక్రియ పూర్తవడంతో తిరిగి పునఃప్రారంభమయ్యాయి స్థానిక బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్గో కేంద్రాన్ని డిపో మేనేజర్ (డీఎం) రవీంద్రనాథ్ పీసీసీ (పి సి సి) ఏజెంట్ కార్గో నిర్వాహకులు గూటం ప్రశాంత్ ఆధ్వర్యంలో రిబ్బన్ కట్ చేసి లాంఛనంగా ప్రారంభించారుఈ సందర్భంగా డీఎం రవీంద్రనాథ్ మాట్లాడుతూ, పాత టెండర్ గడువు ముగియడంతో తాత్కాలికంగా ఆగిన కార్గో సేవలను, తాజా టెండర్ ప్రక్రియ పూర్తి చేసుకుని ప్రజలకు మరింత వేగవంతంగా అందించేందుకు పునరుద్ధరించినట్లు తెలిపారు వ్యాపారులు, సామాన్య ప్రజల సరుకులను అత్యంత భద్రంగా తక్కువ చార్జీలతో గమ్యస్థానాలకు చేరవేసేందుకు ఆర్టీసీ కార్గో ఎంతో నమ్మకమైనదనిపేర్కొన్నారుప్రైవేట్ ట్రావెల్స్, కొరియర్ సంస్థలతో పోలిస్తే ఆర్టీసీ కార్గో ఎంతో విశ్వసనీయమైనదని స్థానిక ప్రజలు వ్యాపారులు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారుఈ కార్యక్రమంలో హుజురాబాద్ డిపో సీఐ (కంట్రోలర్ ఇన్స్పెక్టర్) అంజలి కార్గో నిర్వాహకులు గూటం ప్రశాంత్ డిపో పర్యవేక్షక అధికారులుఆర్టీసీ డ్రైవర్లు కండక్టర్లు గ్యారేజ్ సిబ్బందితో పాటు కార్గో విభాగ సిబ్బంది పాల్గొన్నారు

## ఘనంగా బిఆర్ఎస్ యూత్ లీడర్ ఇమ్రాన్ ఖాన్ జన్మదిన వేడుకలు.



కోదాడ ఆగస్టు 31(ప్రజావాణి): బిఆర్ఎస్ పార్టీ కోదాడ యూత్ లీడర్ ఇమ్రాన్ ఖాన్ జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, యువజన కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అభిమానులు, పార్టీ శ్రేణులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.పార్టీ బలోపేతానికి యువతను ఏకం చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పలువురు నాయకులు ఆకాంక్షించారు. ఇమ్రాన్ ఖాన్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి ప్రజలకు సేవ చేయాలని వారు కోరారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు షేక్ మీరా,చలిగంటి వెంకట్,బిఆర్ఎస్వి నాయకులు వంశీ నాని,సత్యం,తరుణ్,దిపక్ ,బాలసాయి, లక్ష్మణ్ ,నవీన్ యూత్ కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొని ఇమ్రాన్ ఖాన్‌కు శుభాకాంక్షలు తెలిపారు

## మత్స్యపారిశ్రామికసంఘంఅధ్యక్ష, ఉపాధ్యక్ష,డైరెక్టర్లను ఏకగ్రీవంగా ఎన్నిక



జమ్మికుంట ఆగస్టు 31 (ప్రజావాణి) జమ్మికుంట మండలం జగ్గయ్యపల్లి గ్రామంలో మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్ష,ఉపాధ్యక్ష,డైరెక్టర్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ మేరకు జిల్లా నుండి వచ్చిన అధికారి నియామక పత్రాన్ని అందజేశారు.అధ్యక్షునిగా దుగ్గినాలరవీందర్,ఉపాధ్యక్షుడిగా నిమ్మల సంపత్,కోశాధికారిగా నిమ్మల రవీందర్,సభ్యులుగా దుగ్గినాల సంపత్,దుగ్గినాల కొమురయ్య,నిమ్మల సంపత్,గుడెపు రవి,నిమ్మల సంపత్,సంపత్ లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.నూతనంగా ఎన్నికైన వారు మాట్లాడుతూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని,మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు రమేష్,ముదిరాజ్ కుల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రీ - సర్వే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలి..

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్
- ఐడీఓసీలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో తాహసిల్దార్లు, సర్వేయర్లతో సమీక్షా సమావేశం





భద్రాద్రి జిల్లా బ్యూరో/మన ప్రజావాణి (31 ఆగస్టు 26): భద్రాద్రి జిల్లాలో భూ రీ - సర్వే ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. సోమవారం జిల్లాలోని ఐడీఓసీలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, డీఆర్ఓ పద్మావతి, సర్వే ల్యాండ్ రికార్డ్ ఏడి. శ్రీనివాస్ లతో కలిసి మండల తాహసిల్దార్లు, సర్వేయర్లతో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూములకు సంబంధించి పాత రికార్డుల పైనే ఇప్పటికీ ఆధారపడి ఉన్నామని తెలిపారు. ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టంను తీసుకువచ్చి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరిగిందని , భూ సమస్యల శాశ్వత పరిష్కారంలో భాగంగా రీ-సర్వే కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ సర్వే అండ్ బౌండరీ చట్టం ప్రకారం రీ - సర్వే నిర్వహించడం జరుగుతుందని, చట్టం గురించి అవగాహన కలిగి ఉండి, క్షేత్రస్థాయిలో అమలు చేయాలని తాహసిల్దార్లను ఆదేశించారు. ఎనిమిది నియంత్రణ దశలలో ఈ సర్వే జరుగుతుందని, చట్టబద్ధత, సంబంధిత అంశాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ప్రతి తాహసిల్దార్, సర్వేయర్ల నుంచి ఇప్పటివరకు సర్వే జరిగిన వివరాలను నివేదిక అడిగి తెలుసుకున్నారు. ఎన్ని దరఖాస్తులు వచ్చాయి వాటిని త్వరితగతిన చర్యలు చేపట్టాలని తహసీల్దార్ లను ఆదేశించారు. గ్రామసభల ద్వారా పట్టదారులకు సమాచారం అందించాలని, మొదట గ్రామసభ నిర్వహించి, సంబంధిత ప్రజలకు సమాచారం అందించి, గ్రామ సరిహద్దును నిర్ణయించాలని, గ్రామ కంఠం, ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, అటవీ సంబంధిత భూములను సాధారణ సర్వేయర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, జిపిఓల ఆధ్వర్యంలో గుర్తించాలని తెలిపారు. తదుపరి సర్వే బృందంతో పాటు రెవెన్యూ బృందాలు ఏర్పాటు చేసి సర్వే నిర్వహించడం, సర్వే సమయంలో ఖచ్చితంగా ఫీల్డ్ రిజిస్టర్ నిర్వహించాలని, తద్వారా క్లెయిమ్స్, అభ్యంతరాల పరిష్కరణ సులభతరం అవుతుందని తెలిపారు. ప్రతి బృందం లక్ష్యానికి అనుగుణంగా సర్వే పనులను పూర్తి చేయాలని, అవసరమైన కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. సర్వే, కో- రిలేషన్ స్టేట్‌మెంట్ తయారీతో పాటు నోటీసుల జారీ ప్రక్రియను ఏకకాలంలో చేపట్టాలని, రైతులకు నోటీసులు సకాలంలో అందజేయాలని, రీ - సర్వే ప్రక్రియపై రైతులలో విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు.

గ్రామాల హద్దుల నిర్ధారణకు సంబంధించిన సమాచారం సర్పంచులు, రైతులకు అందించాలని, రీ - సర్వే ప్రక్రియలో ప్రజల సహకారం తీసుకుని పారదర్శకంగా పనులను పూర్తి చేయాలని తెలిపారు. రీ - సర్వేకు సంబంధించి ఫారాలు అందుబాటులో ఉన్నాయని, నిబంధనల ప్రకారం సక్రమంగా పూర్తి చేసి రికార్డులను సిద్ధం చేయాలని సూచించారు. రీ-సర్వే పనులపై తహసిల్దార్లు ప్రత్యేక చొరవ చూపి క్షేత్రస్థాయిలో పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.

జిపిఓలు భూములకు సంబంధించిన రెవెన్యూ రికార్డులను సక్రమంగా సిద్ధం చేసి, రీ - సర్వేకు అవసరమైన సమాచారాన్ని అందుబాటులో ఉంచాలని తెలిపారు. భూముల రిజిస్ట్రేషన్ సమయంలో తహసిల్దార్ కార్యాలయాలలో సీలింగ్ డిక్లరేషన్‌ను పరిశీలించి, నిబంధనల ప్రకారం రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేపట్టాలని సూచించారు.

అదేవిధంగా భూభారతి దరఖాస్తులలో భూమి విస్తీర్ణానికి సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, రికార్డులతో సరిపోల్చిన అనంతరం తదుపరి చర్యలు చేపట్టాలని తహసీల్దార్ లకు సూచనలు చేశారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రజావాణీ దరఖాస్తుల వంద శాతం పరిష్కారం అయ్యేలా పనిచేయాలని ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆ దిశగా మండల ఎంపీడీవోలు సహకారంతో తాహసిల్దార్లు పనిచేయాలన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్నీ మండల తహసిల్దార్లు, సర్వేయర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోలతో సమీక్ష సమావేశం : జిల్లా కలెక్టర్ అంకిత్

భద్రాద్రి జిల్లాలోని 22 మండలాల ఎంపీడీవోలతో సోమవారం ఐడిఓసి లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ అంకిత్ ఇందిరమ్మ గృహాల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు, నిలిచిపోయిన నిర్మాణాలు, స్లాబ్ దశలోనే ఆగిన నిర్మాణాలపై ఎంపీడీవోల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేయాలని, ఎటువంటి సాంకేతిక సమస్యలు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ప్రతి లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, డీపీఓ అనూష, హౌసింగ్ పీడీ సవయ్ రామ్, వివిధ మండలాల ఎంపీడీవోలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# యువత హక్కులే... సమాజానికి బలమైన పునాది

- యువ న్యాయవాది మెతుకు హేమలత పటేల్





మెదక్ జిల్లా బ్యూరో మన ప్రజావాణి ఆగస్టు 31 యువతలో ఆత్మవిశ్వాసం, బాధ్యత, రాజ్యాంగ అవగాహన పెరగా

పీటీసీలో ఎన్‌సీసీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

కరీంనగర్: యువతలో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన పౌరస్పృహతో పాటు బాలల హక్కులు, రాజ్యాంగ హక్కులపై అవగాహన పెంపొందించడం ఎంతో అవసరమని యువ న్యాయవాది మెతుకు హేమలత పటేల్ అన్నారు. హేమలత ఫౌండేషన్ ఆధ్వర్యంలో 11వసారి కరీంనగర్‌లోని పీటీసీలో ఎన్‌సీసీ విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రేరణ, బాలల రక్షణ మరియు అభివృద్ధి, రాజ్యాంగ హక్కులు, అవగాహన, గౌరవం వంటి ముఖ్యమైన అంశాలపై విద్యార్థులతో హేమలత పటేల్ మాట్లాడారు.

యువతే దేశ భవిష్యత్తు

యువత బలపడితేనే సమాజం బలపడుతుందని, తమ హక్కులు, బాధ్యతలపై అవగాహన కలిగిన యువతే సమాజంలో సానుకూల మార్పుకు నాయకత్వం వహించగలరని ఆమె పేర్కొన్నారు. ప్రతి బాలుడికి తన హక్కులపై అవగాహన కల్పించడంతో పాటు రాజ్యాంగ విలువలను యువతకు చేరువ చేయాల్సిన అవసరం ఉందన్నారు. "పదవుల కోసం కాదు... ప్రచారం కోసం కాదు... యువత భవిష్యత్తు కోసం నా పోరాటం" అని హేమలత పటేల్ స్పష్టం చేశారు.

యువత కోసం నిరంతర ప్రయాణం

హక్కులు తెలిసిన, బాధ్యతను గుర్తించిన, క్రమశిక్షణతో ముందుకు సాగే యువతే బలమైన భారతదేశానికి పునాది అని ఆమె అన్నారు. యువత హక్కుల పరిరక్షణ, వారి భవిష్యత్తు కోసం తన ప్రయాణం నిరంతరం కొనసాగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ విద్యార్థులతో నేరుగా మాట్లాడే అవకాశం కల్పించిన ఎన్‌సీసీ అధికారులకు హేమలత పటేల్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ఆదివాసి నర్సు శిరీష హత్య కేసు దోషులను కఠినంగా శిక్షించాలి

- పిడిఎస్ యు విద్యార్థి సంఘం డిమాండ్
- ఫోన్ లైట్లతో వినూత్న నిరసన, శ్రద్ధాంజలి



మంచిర్యాల, ఆగస్టు 31, ప్రజావాణి: హైదరాబాద్‌లో దారుణహత్యకు గురైన ఆదివాసి నర్సు శిరీషపై అత్యాచారానికి పాల్పడి హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్ యు) మంచిర్యాల, కరీంనగర్ జిల్లా కమిటీలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులు సెల్‌ఫోన్ లైట్లు వెలిగించి బాధితురాలికి నివాళులర్పించారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం చాటిగూడెం గ్రామానికి చెందిన శిరీష, బతుకుతెరువు కోసం హైదరాబాద్ తుక్కుగూడాలోని ఒక ప్రైవేటు ఆస్పత్రిలో నర్సుగా పనిచేస్తోంది. కాగా, శుక్రవారం విశ్రాంతి గదిలో ఉన్న ఆమెపై 'సైనా ఉలా' అనే వ్యక్తి బలవంతంగా ప్రవేశించి అత్యాచారానికి ఒడిగట్టి హత్య చేయడాన్ని నాయకులు తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 80 ఏళ్లు గడుస్తున్నా మహిళలకు, పనిచేసే ప్రదేశాల్లో రక్షణ కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. నిర్భయ, ఆర్‌జీ కర్ సంఘటనల నుంచి నేటి హైదరాబాద్ ఘటన వరకు వరుస ఘటనలు మహిళలను, ఉద్యోగినులను భయాందోళనలకు గురిచేస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నిందితుడిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.శ్రీకాంత్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి రాణా ప్రతాప్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు రెడ్డి చరణ్, నాయకులు సికిందర్, కార్తీక్, రాకేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# మెలియాపుట్టి మండలాన్ని కరవు మండలం గా ప్రకటించకపోతే ఆందోళన చేస్తాము.

- ఆరుగాలం ఇంటిఇళ్ల పాది కష్టపడి వ్యవసాయ చేసిన రైతులు ఉసూరు మంటున్నారు..
- అప్పులు చేసి ఖరీఫ్ సీజన్ కోసము వ్యవసాయ చేస్తే ప్రకృతి పగబట్టింది.
- వ్యవసాయ చేసి నష్టాల్లో ఉన్నా తమను ఆదుకోవాలని రైతులు పైల జవహర్, కనితి కుమార్ స్వామి, పైల చిన్న రామారావు, హనుమంతు అచ్చే దొర, కణితి రాజారావు, లాడీ నవీన్ తదితరులు డిమాండ్ చేశారు.





పలాస ప్రజావాణి ప్రతినిధి శ్రీకాకుళం జిల్లాలోని మెలియాపుట్టి మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించకుంటే ఆందోళన తప్పదు. రైతులు స్పష్టం చేశారు.ఈ మేరకు రైతులు మాట్లాడుతూ మెలియాపుట్టి మండలము లో ఎల్ నినో ప్రభావంతో సకాలంలో వర్షాలు కురుయకపోవడం వలన మండలంలో వరి పంటలు పూర్తిగా ఎండి పోయాయని, మెలియాపుట్టి మండలాన్ని కరువు ప్రాంతంగా ప్రకటించాలని మండలానికి చెందిన రైతులు కోరుతున్నారు. సకాలంలో వరి నాటిన, ఎదలు వేసిన వర్షాలు లేకపోవడం వల్ల పంటలు తీవ్రంగా నష్టపోయారని రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. మండలం గొప్పిలి, గోకర్ణపురం, కోదుకోళిగాం, భరిణికోట, టకయి గాతలవలస,కరజాడ,సి. మర్రిపాడు పంచాయతీల్లో రైతుల పొలాల్లో వరి నాట్లు వేసిన పరిస్థితులు లేవని,వర్షాల ఆధారంగా పంటల పండడం వలన ఈ ఖరీఫ్ కాలంలో పంటలు పూర్తిగా పోయాయని ఆయా గ్రామాల రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అక్కడక్కడ వేసిన ఎదలు.. నాటిన వరి పంటలకు సకాలంలో ఎరువులు అందక పూర్తిగా పంట నాశనం అయిపోయిందని వారు వాపోతున్నారు. ఈ ప్రాంతాన్ని కరువు మండలం గా ప్రకటించాలని రైతులు పైల జవహర్, కణితి కుమారస్వామి, పైల.చిన్న రామారావు, హనుమంతు. అచ్చయ్య దొర, కణితి.రాజారావు లాడి. నవీన్ తదితరులు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రజావాణి సమాచారంపై మౌనం!

- ప్రజావాణి అనంతగిరి మండలం
- మీడియాకు ఫొటోలు, వివరాలు ఇవ్వని అధికారులు
- పంచాయతీ కార్యాలయాల్లో మధ్యాహ్నానికే తాళాలు..
- అనంతగిరిపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించాలి




**అనంతగిరి, ఆగస్టు 31:** ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం సమాచారాన్ని మీడియాకు అందించడంలో అనంతగిరి మండల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. సోమవారం మండల కేంద్రంలో ప్రజావాణి నిర్వహించినప్పటికీ.. కార్యక్రమానికి సంబంధించిన ఫొటోలు, వివరాలను పాత్రికేయులు కోరినా అధికారులు స్పందించకపోవడం చర్చనీయాంశంగా మారింది. ప్రజావాణికి ఎన్ని దరఖాస్తులు వచ్చాయి.. ప్రజలు ఏ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకొచ్చారు.. వాటి పరిష్కారానికి ఎలాంటి చర్యలు తీసుకున్నారనే సమాచారం ప్రజలకు తెలియాల్సి ఉంది. అయితే సమాచారం కోరినా అధికారులు పట్టించుకోకపోవడం పట్ల పాత్రికేయులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ కార్యక్రమాల సమాచారంలో పారదర్శకత పాటించాల్సిన అధికారులు ఇలా వ్యవహరించడం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

**మధ్యాహ్నానికే కార్యాలయాలు ఖాళీ?**

మరోవైపు మండలంలోని పలు గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సిబ్బంది మధ్యాహ్నం మూడు గంటలకే వెళ్లిపోతున్నారనే ఆరోపణలు వస్తున్నాయి. కార్యదర్శులు గ్రామాల్లో అందుబాటులో లేకపోవడంతో వివిధ పనుల కోసం కార్యాలయాలకు వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని స్థానికులు చెబుతున్నారు. ఈ విషయాన్ని మండల స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**కలెక్టర్ దృష్టి సారించాలి**

ప్రజావాణి సమాచారాన్ని మీడియాకు అందించకపోవడం, పంచాయతీ కార్యదర్శుల విధుల నిర్వహణపై వస్తున్న ఆరోపణలపై సూర్యాపేట జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించి సమగ్ర విచారణ చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. మండలంలోని అధికారుల పనితీరును సమీక్షించి, ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండేలా పర్యవేక్షణను మరింత పెంచాలని కోరుతున్నారు.

# ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల నూతన కమిటీ ఎన్నిక

- మండల అధ్యక్షులుగా కర్రె గణేష్ ఎన్నిక





**చిన్నశంకరంపేట,ఆగస్టు31, మన ప్రజావాణి:** చిన్నశంకరంపేట మండల ఎమ్మార్పీఎస్ నూతన మండల అధ్యక్షులుగా కర్రే గణేష్ మాదిగ ప్రధాన కార్యదర్శి డప్పు బాబు మాదిగ అధికార ప్రతినిధి కర్రే కుమార్ మాదిగ ఉపాధ్యక్షులు మన్నె ఉషయ్య కార్యదర్శి గైనికాడి దశరథం మహాజన సోషలిస్ట్ పార్టీ మండల అధ్యక్షులు ముత్తిగల జనార్ధన్ అధికార ప్రతినిధి పెద్దింటి రాములు మాదిగ విద్యార్థి ఫెడరేషన్ మండల అధ్యక్షులు జి శ్రీకాంత్ సోషల్ మీడియా మండల అధ్యక్షులు ఎస్ శంకర్ వికలాంగుల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు రెడ్డి గోపాల్ వీరిని నూతనంగా ఏకగ్రీవంగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి సీనియర్ నాయకులు హుస్సేన్న గళ్ళ మురళి మాదిగ ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా మెదక్ జిల్లా ఇన్చార్జ్ బుంజూరు విజయ్ మాదిగ బొజ్జ సైదులు మాదిగ మాజీ జిల్లా అధ్యక్షులు చెట్లపల్లి యాదగిరి మాదిగ మాజీ జిల్లా అధికార ప్రతినిధి ఎన్నెల్లి సుధాకర్ మాదిగ మాదిగ మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు పల్లెపాటి మాధవి ఢిల్లీ పుష్ప వికలాంగుల హక్కుల పోరాట జిల్లా అధ్యక్షులు మాజీ బాచుపల్లి పండు వికలాంగుల హక్కుల పోరాట సమితి మాజీ మహిళ అధ్యక్షురాలు సరూప ముదిరాజ్ ఆయా గ్రామాల ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు హాజరయ్యారు కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ఇంచార్జ్ విజయ్ మాట్లాడుతూ రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ సంఘాల గ్రామం మండల జిల్లా రాష్ట్ర జాతీయస్థాయి కమిటీలన్నీ ఎమ్మార్పీఎస్ అధినేత పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ రద్దు చేయడం జరిగింది. సీనియర్ నాయకత్వాన్ని మహాజన సోషలిస్టు పార్టీ చేర్చాలి విద్యార్థి యువతను ఎమ్మార్పీఎస్ లో కీలక పదవులు ఇవ్వాలని ఆదేశాల మేరకు ఈరోజు మండల సమావేశం నిర్వహించి ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.

# వెయ్యి రోజుల కాంగ్రెస్ అసమర్థ పాలనపై బీఆర్ఎస్ సమరభేరి

- సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు నియోజకవర్గవ్యాప్తంగా వారం రోజుల నిరసన కార్యక్రమాలు
- ప్రజలకు ఇచ్చిన 420 హామీల అమలు కోసం కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తాం
- హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి





**జమ్మికుంట ఆగస్టు 31 (ప్రజావాణి)** తెలంగాణ ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు 420 హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తయినా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత పాలన కొనసాగిస్తోందని ఆరోపించారుకాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలు, అమలు కాని హామీలు, ప్రజలపై మోపిన భారాలను ప్రతి ఇంటికి చేర్చేందుకు సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు హుజూరాబాద్ నియోజకవర్గవ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో "సమరభేరికార్యక్రమాలను నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటించారుసోమవారం హుజూరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు, విలేకరులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, వెయ్యి రోజులు పూర్తవుతున్నా ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదురైతు మహిళ యువత విద్యార్థి కార్మికుడు ఉద్యోగిఇలా ప్రతి వర్గాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది. ప్రజల తరఫున ప్రభుత్వాన్ని ప్రశ్నించేందుకు కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టేందుకు బీఆర్ఎస్ సమరభేరి కార్యక్రమాలను చేపడుతోంది అని స్పష్టం చేశారుసమరభేరి కార్యక్రమాల షెడ్యూల్ సెప్టెంబర్ 2 హుజూరాబాద్ఉదయం 10.00 గంటలకు హుజూరాబాద్ చౌరస్తాలో భారీ ధర్నా నిర్వహించడంతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించాల్సిన బాకీలను ప్రజలకు గుర్తు చేస్తూ 'బాకీల కార్డు' పంపిణీ, 420 అడుగుల భారీ ఫ్లెక్సీ ప్రదర్శన నిర్వహిస్తామనితెలిపారుసెప్టెంబర్ 3 వీణవంక ఉదయం 10.00 గంటలకువ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను నిరసిస్తూ వ్యవసాయంనీటిపారుదల విద్యుత్ యూరియా కొరత రైతు బీమా రైతు సంక్షేమ అంశాలపై భారీ నిరసన కార్యక్రమం నిర్వహిస్తామని చెప్పారుసెప్టెంబర్ 4 కమలాపూర్ఉదయం 10.00 గంటలకుమహిళలకు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన నెలకు రూ.2,500 ఆర్థిక సాయం, కేసీఆర్ కిట్, తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు తదితర హామీల అమలును డిమాండ్ చేస్తూ వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహిస్తామని వెల్లడించారుసెప్టెంబర్ 5 జమ్మికుంటఉదయం 10.00 గంటలకుఫీజురీయింబర్స్‌మెంట్ జాబ్ క్యాలెండర్, యూత్ డిక్లరేషన్ అమలుతో పాటు నిరుద్యోగ యువతకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం చేపడతామని తెలిపారుసెప్టెంబర్ 6 గ్రామపంచాయతీలు ఆటో కార్మికులఆందోళనలుహుజూరాబాద్ ఉదయం 10.00 గంటలకుజమ్మికుంట ఉదయం 11.00 గంటలకుఇల్లందకుంట మధ్యాహ్నం12.00గంటలకు గ్రామ పంచాయతీల ఆర్థిక దుస్థితి, పెండింగ్ బిల్లులు మౌలిక వసతుల కొరత గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై నిరసన కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు ఆటో కార్మికులతో భారీ ర్యాలీలు చేపట్టి వారికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తామని తెలిపారుసెప్టెంబర్ 7 ఐదుమండలాల్లోప్రజావాణినియోజకవర్గంలోని ఐదు మండలాల్లో ప్రజావాణి కార్యక్రమాలు నిర్వహించి ప్రజల సమస్యలు, ఫిర్యాదులతో కూడిన వేలాది వినతిపత్రాలను ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు వెల్లడించారుసెప్టెంబర్ 8 కరీంనగర్ జిల్లా కేంద్రం అంబేద్కర్ విగ్రహం వద్దకాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని నిరసిస్తూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద వినతిపత్రం సమర్పించి సమరభేరి కార్యక్రమాలను ముగిస్తామనితెలిపారు తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టనున్న ఈ వారం రోజుల పోరాట కార్యక్రమాల్లో హుజూరాబాద్ నియోజక వర్గంలోని రైతులు మహిళలు యువత విద్యార్థులుకార్మికులు ప్రజాప్రతినిధులు పార్టీ శ్రేణులు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పిలుపునిచ్చారు ప్రజల హక్కుల కోసం బీఆర్ఎస్ చేపట్టిన ఈ సమరభేరి ప్రజా ఉద్యమంగా మారాలని ఆయన ఆకాంక్షించారు

# మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్ళాలి

- గిడుగు జయంతి సభలో టి. డి. జనార్ధన్.



**అనంత పురం ఆగస్టు 31 ప్రజా వాణి** తెలుగు వాడుకభాషోద్యమ పితామహులు గిడుగు రామమూర్తి పంతులు, తెలుగుతేజం ఎన్టీఆర్ లాంటి మహనీయుల ఆశయాలను నేటితరం యువతకు తెలియజేయాల్సిన అవసరం ఉందని తెలుగుదేశం జాతీయ ఉపాధ్యక్షులు టి. డి. జనార్ధన్ పిలుపునిచ్చారు. గిడుగు ఫౌండేషన్, శంకరం ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రముఖ కవి కళారత్న డా.బిక్కి కృష్ణ అధ్యక్షతన హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో గిడుగు జయంతి ఉత్సవాలు అంగరంగవైభవంగా జరిగాయి. ఈ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్న టి. డి. జనార్ధన్ మాట్లాడుతూ ఎన్టీఆర్ గిడుగు తెలుగుభాషాసేవల స్ఫూర్తితో ఏకంగా తెలుగు పేరుతో తెలుగుదేశం పార్టీనే స్థాపించారని గుర్తుచేశారు. తెలుగుభాషాసంస్కృతులను విశ్వవ్యాప్తం చేయాలని తెలుగు విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయడంతో పాటు ట్యాంక్ బండ్ పై తెలుగు కవుల విగ్రహాలను ప్రతిష్ఠించారన్నారు.గిడుగు ఫౌండేషన్ ద్వారా బిక్కి కృష్ణ కాంతికృష్ణలు చేస్తున్న సేవలు అద్భుతమన్నారు.జయప్రభ ఫౌండేషన్ ద్వారా యవతకు తెలుగుభాషా సాహిత్యాలపై శిక్షణా శిబిరాలు, వ్యాసరచన పోటీలు నిర్వహించాలన్నారు.తెలుగు భాష పరిరక్షణకోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలని పిలుపు నిచ్చారు.ఈ సందర్భంగా కవయిత్రి మోహనశేఖర్ రాసిన"తెలుగు ఆణిముత్యం" మరో కవయిత్రి పార్లపల్లి నాగేశ్వరి రాసిన"వెన్నెల చినుకులు"పుస్తకాలను టి. డి. జనార్ధన్ ఆవిష్కరించారు. రెండు తెలుగు రాష్ట్రాల కవులు, కళాకారులు, సంఘసేవకులు వందమందికి గిడుగు జాతీయ పురస్కారాలను టి. డి. జనార్ధన్ చేతులమీదుగా అందజేశారు.సూఫీగురువుడా. ఉమర్ ఆలీషా, తెలుగు వన్ వ్యవస్థాపకులు కంఠంనేని రవిశంకర్, సినీనటి కృష్ణవేణి కూతురు నిర్మాత ఎన్. ఆర్. అనురాధా దేవికిలకు గిడుగు జాతీయ జీవన సాఫల్య పురస్కారాలు అందజేశారు.ఈ వేడుకల్లో విశ్రాంత ఇన్ కం టాక్స్ ఛీప్ కమీషనర్ యం. నరసింహప్ప, గిడుగు ఫౌండేషన్ అధ్యక్షురాలు కాంతికృష్ణ, శంకరం ఫౌండేషన్ అధ్యక్షులు యలవర్తి ధనలక్ష్మి, ఇన్ కం టాక్స్ కమీషనర్ జీవన్ లాల్,ప్రముఖకవులు డా. జెల్ది విద్యాధర్, డా. విజయలక్ష్మి పండిట్, భగీరథ, డా. రాధాకుసుమ, డా. కోగంటి ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.గిడుగు భాషాసేవపై జరిగిన జాతీయ కవిసమ్మేళనం ఆహుతులను విశేషంగా ఆకర్షించింది. కవులను టి. డి. జనార్ధన్... బిక్కి కృష్ణలు ఘనంగా సన్మానించారు.

# పలాస సర్కార్ పెద్ద ఆసుపత్రి లోని డాక్టర్లు విధుల్లో నిర్లక్ష్యం ...

- రికార్డుల్లో సంతకాలు పెట్టి
- మార్కోడో విధులు నిర్వహిస్తున్న సర్కారు డాక్టర్లు పై ఎమ్మెల్యే గౌతు శిరీష ఆగ్రహము
- ప్రమాదములో. గాయపడిన ఉపాధ్యాయులకు వైద్య సేవలు పై డాక్టర్లు నిర్లక్ష్యము చేయడం సరికాదు..
- రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నాగా లోకేష్ దృష్టికి సమస్య వెళ్ళింది.





**పలాస ప్రజావాణి ప్రతినిధి** పలాస ప్రభుత్వ ఆసుపత్రిపై ఎమ్మెల్యే శిరీష ఆకస్మిక తనిఖీ సోమవారం తనిఖీ చేశారు..ఉదయం వేళల్లో వైద్యులు అందుబాటులో లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రమాదంలో గాయపడిన ఉపాధ్యాయులకు సకాలంలో వైద్యం అందలేదని ఫిర్యాదు వచ్చింది.డాక్టర్లు ఆసుపత్రికి వచ్చి సంతకాలు పెట్టి ప్రైవేటు క్లినిక్‌లకు వెళ్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు.బాధ్యులైన వైద్యులు వివరణ ఇవ్వాలి: ఎమ్మెల్యే గౌతు శిరీష..సోమవారం సాయంత్రం జిల్లా వైద్యాధికారులతో కీలక సమావేశం..పలాస ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల అందుబాటు, రోగులకు అందుతున్న వైద్య సేవలపై వరుసగా ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష సోమవారం ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముఖ్యంగా రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఉపాధ్యాయులను ఆదివారం ఉదయం ఆసుపత్రికి తీసుకువచ్చిన సమయంలో వైద్యులు అందుబాటులో లేకపోవడంతో బాధితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారన్న విషయం తన దృష్టికి రావడంతో ఎమ్మెల్యే ఆసుపత్రి పనితీరుపై ఆరా తీశారు. కాశీబుగ్గ సమీపంలోని గరుడఖండి జంక్షన్ వద్ద ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయులు గాయపడిన విషయం తెలిసిందే. ఉపాధ్యాయుల సమావేశానికి వెళ్తున్న సమయంలో వారు ప్రయాణిస్తున్న వాహనం ప్రమాదానికి గురికావడంతో గాయపడిన వారిని ఉదయం సుమారు 6.30 గంటలకు పలాస ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే ఆ సమయంలో ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో లేకపోవడంతో గాయపడిన ఉపాధ్యాయులు వైద్య సేవల కోసం ఎదురుచూడాల్సి వచ్చిందని బాధితులు, స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. ఉదయం 6.30 గంటలకు ఆసుపత్రికి చేరుకున్నప్పటికీ సుమారు 8 గంటల వరకు వైద్యులు అందుబాటులో లేకపోవడంపై వారు ఆవేదన వ్యక్తం చేసినట్లు సమాచారం.ఉపాధ్యాయులు ప్రమాదానికి గురైన ఘటనపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కూడా ఆరా తీసి ప్రమాదానికి సంబంధించిన వివరాలను తెలుసుకున్న నేపథ్యం.

# ప్రకాశం జిల్లా వెలిగొండ జలసిరులు -అభివృద్ధికి రెక్కలు .బీజేపీ హర్షం






**మార్కాపురం జిల్లా గంటవాని పల్లె ఆగస్టు 31 ( ప్రజా వాణి న్యూస్ )** దోర్నాల వద్ద గల పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తయి నేటికీ 30 ఏళ్లు , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతులు మీదుగా నాడు1996లో శంకుస్థాపన చేసి, నేడు రెండేళ్లలోనే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పూర్తిస్థాయిలో ప్రాజెక్టు మొదటి దశ పూర్తి చేసి కృష్ణ నది నీటిని వెలిగొండ ప్రాజెక్టు కి తీసుకురావడంలో సఫలం కావడం ముఖ్యమంత్రి యొక్క కార్య దక్షత , పట్టుదల వల్ల మార్కాపూర్ నెల్లూరు కడప తాగునీటికి, సాగు కి సస్యశ్యామలం అవుతుందని, పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు కోసం వేలమంది రైతులు , ప్రజలు తమ భూములను ప్రభుత్వానికి ఇచ్చిన రైతన్నలకు పాదాభివందనాలని, ఈ ప్రాంతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో బిజెపి నాయకులు బండారు దత్తాత్రేయ , అనేకమంది బిజెపి నాయకులు కరువు సీమలోనీ ప్రజల తరపున పోరాడారని నాటి పోరాటాలు నేటితో మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నెరవేర్చడం అపర భగీరథుడుగా నారా చంద్రబాబునాయుడు చరిత్రలో నిలిచిపోయే విధంగా ఈ ప్రాజెక్టు పూర్తవడానికి కృషి చేశాడని, చరిత్రలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని, కేంద్ర ప్రభుత్వంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులను త్వరితీగతిగా పూర్తి చేయడానికి రాష్ట్రానికి గొప్పగా చేయూత ఇస్తుండటం, అధిక మొత్తంలో ప్రాజెక్టులు పూర్తికావడానికి నిధులు కేటాయించడం డబల్ ఇంజన్ సర్కార్ చాలా వేగంతో నిర్ణయాలు తీసుకుంటూ ప్రాజెక్టులు పూర్తి చేసిందని, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామనాయుడు యొక్క చిత్తశుద్ధి, పట్టుదల , అన్ని పనులు పర్యవేక్షించి త్వరితగతిగా పనులు పూర్తి చేయడం , కృష్ణమ్మ జలసిరులు అభివృద్ధికి సంకేతమని, ఇది కూటమి ప్రభుత్వ ఘనవిజయమని శ్రీశైలం మండల ఉపాధ్యక్షుడు సోమిశెట్టి మల్లికార్జున రావు హర్షం వ్యక్తం చేశారు.

# బీసీ నాయకులు కేశవాచార్యుని పరామర్శించిన బీసీ నేతలు



**పెనుగంచిప్రోలు ఆగస్టు 31మన ప్రజావాణి** పెనుగంచిప్రోలు గ్రామంలో ని ఈరోజు న తిరుపతమ్మ దేవస్థానం డైరెక్టర్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు కల్లూరు శ్రీవాణి ని భర్త బీసీ నాయకులు కల్లూరు కేశవాచారి ఇటీవల విజయవాడలో వారం రోజులు క్రితం మోకాళ్లు ఆపరేషన్ చేయించుకుని ఇంటికి వచ్చారని తెలుసుకుని కల్లూరి కేశవాచారిని పరామర్శించిన బీసీ నాయకులు తిరుపతమ్మ దేవస్థా నం డైరెక్టర్ కొలిపాక బ్రహ్మం మరియు రాష్ట్ర బీసీ మాజీ కార్పొరేషన్ డైరెక్టర్ చేని రాంబాబు నాయి బ్రాహ్మణ జేఏసీ నాయకులు ఏలూరు శ్రీనివాసరావు ఏలూరు చిన్న నాగబాబు. నాగార్జున తదితరులు బీసీ నాయకులు కల్లూరు కేశవాచార్య లను వారి స్వగృహమునకు వెళ్లి వారి కుటుంబ సభ్యులు లను వారి ని.పరామర్శించారు అనంతరం వారు మాట్లాడుతూ మీరు త్వరలోనే కోలుకొని ఆయురారోగ్యాలతో కోలుకుంటారని అన్నారు పరాశించడానికి వచ్చారు నేను వారం రోజుల క్రితం మోకాలు ఆపరేషన్ విజయవాడలో శ్రీకర హాస్పటల్ లో చేయించుకున్నాను

Printed, Published and Owned by RAYINIPATLA KUMARASWAMY, Printed at RAMANI WEB OFFSET PRINTERS, Auto Nagar, Bommakal, Karimnagar, Editor : RAYINIPATLA KUMARASWAMY, MANAPRAJAVAANI BROAD CASTING AND PUBLICATIONS, Ankireddypally, Thanggellapally, Rajanna Sircilla, TELANGANA-505405. RNI NO:TGTEL/25/A5443 Contact No : 9440032006. MAIL ID : Kumaraswamyrayinipatla@gmail.com